నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సూర్య www.suryaa.com 19 వ వసంతంలోకి ...

visit us @ https://www.suryaepaper.com

ఆదివారం | 1 మార్చి 2026 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 131

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం శుక్ల పక్షం, త్రయోదశి రా.7.04, పుష్యమి ఉ.8.39, వర్జ్యం రా.9.02 నుంచి 10.35 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.28 నుంచి 5.15 వరకు

## ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య
# భీకర యుద్ధం

- అమెరికన్ సేనల దాడుల్లో ఇరాన్ సేనలు విలవిల
- పలువురు ఉన్నత సైనికాధికారులు మృతి చెందినట్టు వార్తలు
- గల్ఫ్ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ హై అలర్ట్!
- గగనయానంపైనా ఆంక్షల విధింపు
- పశ్చిమ, మధ్య ఆసియాలలో అనేక విమాన ప్రయాణాలకు అంతరాయం

వివరాలు-6లో



పశ్చిమాసియాలో వేగంగా మారుతున్న భౌగోళిక రాజకీయ పరిణామాలపై భారతదేశం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న భీకర యుద్ధం మరియు గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న అస్థిరతపై భారత విదేశాంగ శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు అంతర్జాతీయ శాంతికి, భద్రతకు పెను ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని భారత్ హెచ్చరించింది.

## మా మాట వినకుంటే
# నాశనమే



- ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక
- ఇరాన్‌పై భారీ దాడులకు దిగిన ఇజ్రాయెల్
- మిత్రదేశానికి తోడుగా రంగంలోకి దిగిన అమెరికా

6 లో

## ఇజ్రాయెల్‌పై ఇరాన్
# ప్రతీకార దాడులు



- టెహ్రాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా కలిసి దాడులు
- బరిలోకి దిగిన హౌతీలు
- 30 క్షిపణులతో కౌంటర్ ఎటాక్!

6 లో







## వేట్లపాలెంలో
# విస్ఫోటనం

2 లో

## 18 మంది మృతి

- బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు
- పేలుడు ప్రభావానికి తునాతునకలైన శరీర భాగాలు
- 20 మందికి తీవ్రగాయాలు నలుగురి పరిస్థితి ప్రమాదకరం
- ఘటనా స్థలిని సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- బాధిత కుటుంబాలకు పరామర్శ - అండగా ఉంటామని భరోసా

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కాంగ్రెస్ దేశ ప్రతిష్ఠను
# దిగజార్చుతోంది

- ముస్లింలీగ్‌లా ద్వేషపూరిత రాజకీయాలు చేస్తోంది
- విదేశీ ప్రతినిధుల ముందు భారత్‌ను తక్కువ చేసారు
- చొక్కాలు విప్పి, చేసిన నిరసనకు పురిగొల్పిన నేతలు
- రాజస్థాన్ పర్యటనలో ప్రధాని మోడీ
- హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించిన ప్రధాని



విభజనకు కారణమైన ముస్లింలీగ్ మనస్తత్వాన్ని నేడు కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ విమర్శించారు. శనివారం రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో హెచ్‌పివి వ్యాక్సినేషన్ ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతూ, ఆయన కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. గతంలో ముస్లిం లీగ్ అనుసరించిన ద్వేషపూరిత రాజకీయాలు దేశ విభజనకు దారితీశాయి.

6 లో

# ఇది మీ ప్రభుత్వం

- మీ కష్టసుఖాల్లో తోడుంటాం
- మదీనా బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా
- 44 కుటుంబాల్లో ఒక్కొక్కరికీ రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేత
- కోకాపేటలోని శారదాపీఠం భూముల అంశంపైనా సీఎం ఆరా !!
- కాకినాడ పేలుడు ఘటనపైనా సీఎం దిగ్భ్రాంతి



2 లో

గతేడాది నవంబర్ 17న సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన 44 మంది హైదరాబాద్ వాసుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించింది. శనివారం నాడు రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా బాధితుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను పంపిణీ చేశారు. అలాగే, ప్రమాదంలో గాయపడిన ఒక సర్వైవర్‌కు రూ.3 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

## అంతా ఇంతే!




వామ్మో ! అక్కడ బాంబులు ఇక్కడ బాణసంచాలు బయట తిరగొద్దు !!

# బీసీలకు సమ న్యాయం ఏది?



7 లో

- మంత్రి వర్గంలో యాదవులకు - కుర్మలకు స్థానం లేదా?
- సామాజిక ఛాంపియన్ అని చెప్పుకునే సర్కార్ ఎందుకీ చిన్న చూపు
- ఇప్పటికైనా మంత్రి వర్గ విస్తరణలో స్థానం కల్పించాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య

## అభివృద్ధిలో
# భాగస్వామ్యంకండి

- నిర్మాణ రంగం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకం
- ప్రభుత్వంతో కలిసి పనిచేస్తే మెరుగైన ఫలితాలు
- బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సదస్సులో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి



3 లో

తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి వెన్నెముక రోడ్లు, వంతెనలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, గృహ నిర్మాణం తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధి అని, బిల్డర్స్, కాంట్రాక్టర్స్ ఈ అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా - 4వ నేషనల్ మేనేజింగ్ కమిటీ (యం.సి) , జనరల్ కౌన్సిల్ (జి.సి) - 2026 రెండు రోజుల సమావేశాలు శంషాబాద్ ఎయిర్ పోర్టు రోడ్డు లో గల పద్మజా పామ్ గ్రోవ్స్ కన్వెన్షన్ లో శనివారం ఆరంభమయ్యాయి. ఈ సమావేశల్లో భాగంగా బిల్డర్స్ డే వేడుకతో పాటు ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు.


## భూదాన్ భూములు వివాదంపై
# మంత్రి తుమ్మల కీలక ప్రకటన

- భూదాన్ భూములు వ్యవహారంలో..కార్యకర్తలు సంయమనం పాటించాలి
- అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా జిల్లా కలెక్టర్‌ను ఆదేశించాం
- అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ప్రభుత్వం అండగా ఉంటుంది



2 లో

భూదాన్ భూముల వ్యవహారంలో జరుగుతున్న ప్రచారం పట్ల ఆవేశానికి లోనుకాకుండా కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలని కోరుతున్నాను. ఈ విషయంలో దుష్ప్రచారం చేస్తున్న కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు, సోషల్ మీడియా వ్యక్తుల పై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు. పేదల పట్ల మన నిబద్ధత, మానవీయ కోణం రేపటి నాడు స్పష్టమయ్యాక వాళ్లు కూడా ప్రభుత్వ చర్యను సమర్థించాల్సిన పరిస్థితి వస్తుంది.




# ఇది మీ ప్రభుత్వం.. మీ కష్టసుఖాల్లో తోడుంటాం

● మదీనా బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా ● 44 కుటుంబాల్లో ఒక్కొక్కరికీ రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేత ● కోకాపేటలోని శారదాపీఠం భూముల అంశంపైనా సీఎం ఆరా !! ● కాకినాడ పేలుడు ఘటనపైనా సీఎం దిగ్భ్రాంతి





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గతేడాది నవంబర్ 17న సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన 44 మంది హైదరాబాద్ వాసుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించింది. శనివారం నాడు రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా బాధితుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను పంపిణీ చేశారు. అలాగే, ప్రమాదంలో గాయపడిన ఒక సర్వైవర్‌కు రూ.3 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. మీ కష్టాల్లో తోడుంటాం : ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సాధారణంగా దేశం వెలుపల జరిగే ప్రమాదాలకు రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారం అందించవు. కానీ ఈ ప్రమాదం ఎంతటి విషాదకరమైనదో గుర్తించి బాధితుల కుటుంబాల పరిస్థితిని చూసి రాష్ట్ర కేబినెట్ ప్రత్యేకంగా ఈ సాయం చేయడానికి నిర్ణయం తీసుకుందని సీఎం తెలిపారు. ఆపద సమయంలో ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందనే భరోసా కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశ్యమని ఇది మీ ప్రభుత్వం, మీ కష్టసుఖాల్లో తోడుంటుందని హామీ ఇచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే తాను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను మదీనాకు పంపినట్లు సీఎం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎంఓ ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, నాంపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ మజిద్ హుస్సేన్, హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా తదితరులు పాల్గొన్నారు.

**కోకాపేటలోని శారదాపీఠం భూముల అంశంపై సీఎం తేరా**

ముఖ్యంగా కోకాపేటలోని శారదాపీఠం భూముల అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ఈ మేరకు శనివారం నాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. 99 రోజుల కార్యచరణ ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భూములు పీఠానికే కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జలమండలికి చేసిన కేటాయింపులు రద్దు చేశారు. సరైన సమాచారం ఇవ్వలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసి వివరాలు ఇవ్వాలని పీఠం ప్రతినిధులకు సూచించారు. ఇదిలా ఉంటే.. తెలంగాణలో విశాఖ శ్రీశారదా పీఠానికి 2019లో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ పరిధిలో సుమారు రెండున్నర ఎకరాల భూమిని కేటాయించింది. విలువైన ప్రభుత్వ భూమిని కేవలం రూపాయికే కట్టబెట్టడంపై ఆ సమయంలో చర్చలు నడిచాయి. ఈ భూమి కేటాయింపు పీఠం యొక్క ఆధ్యాత్మికసాంస్కృతిక కార్యక్రమాల నిమిత్తం జరిగిందని.. ఇది వారి వినతి మేరకు జరిగిన నిర్ణయమని నివేదికలు చెబుతున్నాయి.

**కాకినాడ పేలుడు ఘటనపై దిగ్భ్రాంతి**

అనంతరం కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో చోటుచేసుకున్న పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. పేలుడు ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 21 మంది కార్మికులు చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. గాయపడిన కార్మికులు త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.

# భూదాన్ భూములు వివాదంపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన

● భూదాన్ భూములు వ్యవహారంలో..కార్యకర్తలు సంయమనం పాటించాలి ● అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా జిల్లా కలెక్టర్‌ను ఆదేశించాం ● అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి ప్రభుత్వం అండగా ఉంటుంది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భూదాన్ భూముల వ్యవహారంలో జరుగుతున్న ప్రచారం పట్ల ఆవేశానికి లోనుకాకుండా కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలని కోరుతున్నాను. ఈ విషయంలో దుష్ప్రచారం చేస్తున్న కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు, సోషల్ మీడియా వ్యక్తుల పై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు. పేదల పట్ల మన నిబద్ధత, మానవీయ కోణం రేపటి నాడు స్పష్టమయ్యాక వాళ్లు కూడా ప్రభుత్వ చర్యను సమర్ధించాల్సిన పరిస్థితి వస్తుంది. భూదాన్ భూముల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారధ్యం లో గూడు ఇచ్చే బాధ్యత నాది. పేదల సంఘం ముసుగులో విలువైన ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అన్యాక్రాంతం చేసి, పేదలను అడ్డు పెట్టుకుని సొమ్ము చేసుకుంటుంటే బాధ్యత గల ప్రభుత్వంగా చూస్తూ ఊరుకోదు. అక్రమార్కుల పై చర్యల విషయంలో ఎంత కఠినంగా ఉంటామో, పేదల విషయంలో అంతే మానవీయంగా ఉంటాం. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వంలో ఏ పేదవాడికి అన్యాయం జరగదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి, గృహ ప్రవేశాలు చేయించే బాధ్యత నేను తీసుకుంటాను. అక్రమార్కుల చేతిలో మోసపోయి, హక్కు లేని భూమిలో, కబ్జాదారుల్లాగా బతకాల్సిన ఖర్మ పేదలకు లేదు. గత ఆరేడేళ్లుగా భూదాన్ భూముల్లో కనీస సదుపాయాలు లేని దుర్భర పరిస్థితుల్లో పేదలు బతుకుతున్నారు. కరెంట్, డ్రైనేజీ, తాగేందుకు కనీసం మంచినీటి వసతి, సరైన రోడ్లు కూడా లేని దుస్థితి అక్కడ ఉంది. కొందరు కబ్జాదారుల చర్యలతో అన్యాక్రాంతమైనందువల్ల అక్కడ కనీస సదుపాయాలు కూడా కల్పించలేని పరిస్థితి ప్రభుత్వానికి ఉంది. ఈ ప్రభుత్వంలో పేదలు ఇంత దుర్భర బతుకులు బతకాల్సిన అవసరం లేదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి, సకల సౌకర్యాలతో, మీ ఇంటిపై మీకు సంపూర్ణ హక్కులతో, ఆత్మగౌరవంతో బతికేలా మీ తరపున నేను ఉన్నానని భరోసా ఇస్తున్నాను. దోపిడీదారులు, భూకబ్జాదారుల మాటలకు లోనై ఆందోళన చెందవద్దు అని పేదలకు పిలుపునిస్తున్నాను.

.... సోషల్ మీడియా వార్తలపై పోలీస్ పిర్యాదులు వద్దని కార్యకర్తలను కోరుతున్నాను. భూదాన్ భూముల అక్రమార్కులు పై ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుంది. పేదల సంఘం పేరుతో భూ దందాను ఉపేక్షించం.

**పేదల వెరిఫికేషన్ వేగంగా సాగుతోంది.**

నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో నేను పేదలకు చేసిన సేవ జిల్లా ప్రజానీకానికి తెలుసు. కమ్యూనిస్ట్ పార్టీలకు నా నిబద్ధత తెలుసు. పేదల సంఘం పేరుతో సాగుతున్న భూదందా పై కమ్యూనిస్ట్ పార్టీలు కూడా ఖండించారు.

వాస్తవాలు కప్పి పుచ్చి అక్రమార్కులకు వంత పాడిన వారి గూర్చి ప్రజలకు తెలుసు. కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సోషల్ మీడియా వార్తలపై పట్టించుకోవాల్సిన అవసరం లేదు. పేదల సంఘం చేతిలో మోస పోయిన పేదలకు మానవీయ కోణంలో ప్రభుత్వం అండగా ఉంటుంది. భూదాన్ భూముల అక్రమాల పై ప్రభుత్వం విచారణ సాగుతుంది. పేదల ముసుగులో ఓ సంఘం చేసిన దోపిడి పై వచ్చిన పిర్యాదులు ఆధారంగా విచారణ సాగుతుంది. విచారణ పూర్తయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సంయమనం పాటించాలి. యూట్యూబ్ జర్నలిస్ట్ లపై పోలీస్ పిర్యాదులు వద్దు. విచారణ పూర్తయ్యాక నిజాలు వెలుగులోకి వస్తాయని, వాస్తవాలు తెలిసి ఆ జర్నలిస్ట్ లు పశ్చాత్తాప పడతారు. దుష్ప్రచారం చేసే ప్రతిపక్ష నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ధ్యేయంగా, పేదల సంక్షేమమే ప్రాధాన్యంగా పని చేశాను. ఇకపై అంతే నిబద్ధతతో ప్రజలకు సేవ చేస్తాను. కలెక్టరేట్ పక్కనే ప్రభుత్వ స్థలంలో అమాయక పేదలకు నకిలీ పట్టాలు ఇచ్చి.. వారితో గుడిసెలు వేయించి పేదల సంఘం పేరుతో లక్షలు రూపాయలు వసూళ్లు చేసి చుట్టు పక్కల ప్రైవేట్ స్థలాల వారిపై దౌర్జన్యం చేస్తుంటే ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంది. దీనిని రాజకీయ దుమారంగా మార్చి పబ్బం గడుపుకోవాలని కొందరు చూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టే ప్రభుత్వానికి వెలుగుమట్ల బాధితులకు ఇళ్లు కట్టించి ఇవ్వడం భారమా!? వెలుగుమట్ల భూదాన్ భూములు ఆక్రమణలో పేదల సంఘం చేసిన మోసాలు బయటకు రాకుండా ప్రతిపక్ష పార్టీల సహకారంతో సోషల్ మీడియాలో ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేశారు. వాస్తవాలు కమ్యూనిస్ట్ పార్టీలకు తెలుసు కాబట్టే పేదల సంఘం దురాగతాలు వారు కూడా ఖండించారు. భూదాన్ భూములకు నకిలీ పట్టాలు ఇచ్చి పేదలతో గుడిసెలు వేయించి తీరా వారి అక్రమం బయటపడితే.. పేదల వద్ద లక్షలు రూపాయలు వసూళ్లు చేసిన ముఠాపై ప్రభుత్వం ఉదారంగా ఉండాలా ?చట్ట ప్రకారం చర్యలు తీసుకోకపోతే ఇదే అలుసుగా ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం అవ్వవా? అని ప్రజలే ఆలోచన చేయాలి. భూదాన్ భూములు వ్యవహారంలో అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశాను. పేదల గుర్తింపు వెరిఫికేషన్ ప్రక్రియ వేగంగా సాగుతుంది. ఇళ్ళు లేని పేదల గుర్తింపు పూర్తవగానే వారికి ఇళ్లు నిర్మాణం చేసేందుకు పది ఎకరాల ప్రభుత్వ స్థలం సిద్ధం చేయాలని కలెక్టర్ కు సూచించాను.

**ఖమ్మం లో పేదల కాలనీలకు పునాదులు మావే.**

నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి పాటుపడుతూ ఖమ్మం నగరంలో పలు కాలనీలు రామన్నపేట దానవాయి గూడెం ధశీసలాపురం రమణగుట్ట లో వేలాది పేదలకు ఇళ్ళు ఇళ్ల స్థలాలు ఇచ్చిన మాకు.. వెలుగుమట్ల భూదాన్ భూముల్లో గుడిసెలు వేసిన వారు ఎంత మాత్రం భారం కాదు .పేదల సంఘం ముఠాకు రెక్కల కష్టం దారబోసి మోస పోయిన పేదలకు మానవీయ కోణంలో వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు బాధ్యత గల ప్రజా ప్రతినిధిగా చెప్పడం నా నిబద్ధతకు నిదర్శనం. పేదల సంఘం పేరుతో ఓ సంఘం చేసిన అరాచకం పై కమ్యూనిస్ట్ పార్టీలు వాస్తవాలు మాట్లాడారు. బాధ్యత లేని ప్రతిపక్ష బీ.ఆర్.ఎస్ మాత్రం పేదలను మోసం చేసిన వారిని కాపాడేలా హంగామా చేయడం రాజకీయ దిగజారుడుతనం.



# వేట్లపాలెంలో విస్ఫోటనం

● బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు ● ఘటనా స్థలంలో 18 మంది మృతి ● పేలుడు ప్రభావానికి తునాతునకలైన శరీర భాగాలు ● 20 మందికి తీవ్రగాయాలు నలుగురి పరిస్థితి ప్రమాదకరం ● ఘటనా స్థలిని సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ● బాధిత కుటుంబాలకు పరామర్శ - అండగా ఉంటామని భరోసా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కాకినాడ జిల్లా వేట్ల పాలెం గ్రామంలో శనివారం మధ్యాహ్నం జరిగిన భారీ పేలుడులో 18 మంది చనిపోయారు. మరి కొందరి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. మరో 20 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదం స్థానిక సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ అనే బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగింది. ఈ పేలుడు శబ్దం దాదాపు 5 కిలోమీటర్ల వరకు వినిపించడంతో ప్రజలు భయభ్రాంతులయ్యారు. పేలుడు ప్రభావంతో సమీప ఇంటి విండోలు పగిలిపోయాయి. పాఠశాల భవనాల స్లాబ్స్ మీద పగుళ్లు ఏర్పడినట్లు ప్రజలు తెలిపారు. మరోవైపు, పేలుడు కారణంగా చనిపోయిన కొందరు బాధితుల శరీర భాగాలు దూర ప్రాంతాల్లో విసిరేసినట్టు పడిపోయాయి. మధ్యాహ్నం 2 గంటల సమయంలో జరిగిన ఈ పేలుడు కారణంగా సమీప ప్రాంతాలు ప్రజలు తీవ్ర ఆందోళనలకు గురయ్యారు. బాణా సంచాతయారీ కేంద్రంలో దాదాపు 40 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది రోజువారీ మహిళా కార్మికులే అధికంగా ఉన్నారు. పేలుడు వలన సంబంవించిన మంటలకు 18 మంది చనిపోవడమే కాకుండా దాదాపు అందరికీ శరీరం చాలా వరకు కాలిపోయింది. మంటల బాధలకు బాధితులు ఆర్తనాధాలతో ఆ ప్రాంతం మంతా తీవ్ర విచారంలో మునిగిపోయింది. ప్రాథమిక సమాచారం మేరకు 18 మంది చనిపోయినట్టు అధికారులు చెబుతున్నప్పటికీ , రాత్రి గంటల సమయానికి మరో నలుగురు చనిపోయారని స్థానికులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో గాయపడిన వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. 90 శాతానికి పైగా శరీరం కాలిపోయిన వారు కూడా ఉన్నారు. వీరందరినీ ఆస్పత్రికి తరలించారు. కాకినాడ తదితర ప్రాంతాల నుంచి వైద్యులు అధిక సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు.

**పోలీస్ మరియు సహాయక చర్యలు :** అగ్నిమాపక వాహనాలు, పోలీసులు, రెస్క్యూ టీంలు సంఘటన స్థలానికి వెనువెంటనే చేరుకున్నాయి. కొందరు సెర్చ్ కోసం డ్రోన్లను ఉపయోగించారు, మంటలను అదుపులోకి తీసుకోవడానికి చర్యలు తీసుకున్నారు. బాధితులను ఆసుపత్రికి తరలించడం, శరీరాలను గుర్తు పట్టే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, సహాయక చర్యల గురుంచి అధికారులని వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హోమ్ మంత్రి వంగలపూడి అనిత వెంటనే ఘటనాస్థలానికి వెళ్లి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఇతర



రాష్ట్ర ప్రముఖ నేతలు, ఇతర మంత్రులు కూడా బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అందించే సహాయాన్ని అమలు చేయాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.

**ప్రమాదానికి కారణం :** ప్రస్తుతం ఘటనకు స్పష్టమైన కారణం తెలియలేదు. అది ఒక చిన్న అగ్నిప్రమాదమై పెద్ద పేలుడు గా మారిందా, లేదా ఇతర కారణాలు ఉన్నాయా అనే విషయం ప్రాథమిక విచారణలో ఉన్నది. ప్రభుత్వం భద్రతా ప్రమాణాల ఉల్లంఘనలుంటే వాటి కోసం విచారణ చేయాలని తెలిపారు.


## FORM IV

**Statement about ownership and other particulars about Newspaper " NEETI DINAPATRIKA SURYA" to be published in the first issue every year after the last day of February**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Warangal Karimnagar, Nalgonda and Ananthapur |
| 2. Periodicity of its publication | : | Daily (M) |
| 3. Printer's Name | : | NUKARAPU PADMAJA |
| (a) Nationality | : | INDIAN |
| (b) Printed At | : | SPR Publications Pvt. Ltd., Surya Soudha, Plot No. 185, M.C.H No. 258/1/185, Siddi Vinayaka Nagar, Opp: High-tech City, Near Ayyappa Society, Madhapur, Hyderabad - 500081. |
| 4. Publisher's Name | : | NUKARAPU PADMAJA |
| (a) Nationality | : | INDIAN |
| (b) Address | : | SPR Publications Pvt. Ltd., Surya Soudha, Plot No. 185, M.C.H No. 258/1/185, Siddi Vinayaka Nagar, Opp: High-tech City, Near Ayyappa Society, Madhapur, Hyderabad - 500081 |
| 5. Editor's Name | : | NUKARAPU PADMAJA |
| (a) Nationality | : | INDIAN |
| (b) Address | : | SPR Publications Pvt. Ltd., Surya Soudha, Plot No. 185, M.C.H No. 258/1/185, Siddi Vinayaka Nagar, Opp: High-tech City, Near Ayyappa Society, Madhapur, Hyderabad - 500081. |
| 6. Names and Address of Individuals who own the News Papers and partners or Shareholders holding more than one percent of the total capital. | : | 1.NUKARAPU PADMAJA, PLOT NO.185, M.C.H.NO.258/1/185, SIDDIVINAYAKA NAGAR, Near YSR Statue, Ayyaappa Society, MADHAPUR, HYD-500081. SPR Publications Pvt. Ltd., 2. NUKARAPU GRISHMA PLOT NO.185, M.C.H.NO.258/1/185, SIDDIVINAYAKA NAGAR, Near YSR Statue, Ayyaappa Society, MADHAPUR, HYD-500081. SPR Publications Pvt. Ltd., |

I, NUKARAPU PADMAJA, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

sd/-
NUKARAPU PADMAJA
Publisher.

Date: 01-03-2026


# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకం

● వేగవంతంగా ఎలాంటి అవరోధాలు లేకుండా రైతుల నుండికొనాలి ● ఖరీఫ్ రబీ ధాన్యం కొనుగోలుపై ప్రాంతీయ సమీక్షా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్



తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ : రైతుల నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా ఎలాంటి అవరోధాలు లేకుండా జరగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. శనివారం ఉదయం స్థానిక తిరుపతి కలెక్టరేట్ లోని వి సి హాల్ నందు ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాలు, ఆహార వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కే.ఎం.ఎస్ 2025 ఖరీఫ్ రబీ ధాన్యం కొనుగోలు కార్యక్రమంపై పౌర సరఫరాల కమిషనర్ సోరబ్ గౌర్, పౌర సరఫరాల సంస్థ ఎం.డి. ఢిల్లీ రావు, సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు, తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల జాయింట్ కలెక్టర్ లు ఆర్.గోవిందరావు, ఎం.వెంకటేశ్వరులు, ఎ.రాజేంద్రన్ లతో కలసి ప్రాంతీయ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, రైతులు పండించిన ప్రతి గింజకు న్యాయమైన ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని, బాధ్యతారహితంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కే.ఎం.ఎస్ 2025 ఖరీఫ్‌రబీ ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి ) కింద చెల్లింపులు సమయానికి వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కొనుగోలు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తగిన మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, గన్నీ సంచులు, తాగునీటి సౌకర్యం, నీడ వసతి, రైతులకు కూర్చునే ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా టోకెన్ విధానం ద్వారా సమయపాలనతో సేవలు అందించాలని తెలిపారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా రైతుల నుండి సేకరణ జరగాలని మంత్రి స్పష్టం చేశారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ గ్రీవెన్స్ మెకానిజం ఏర్పాటు చేయాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. మిల్లర్లతో సమన్వయం బలోపేతం చేసి ధాన్యం నిల్వ, రవాణా మిల్లింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గిడ్డంగుల సామర్థ్యాన్ని సమీక్షించి అవసరమైన చోట తాత్కాలిక నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో ఖరీఫ్ రబీ సీజన్లలో అంచనా ఉత్పత్తి, కొనుగోలు లక్ష్యాలు, ఇప్పటివరకు సాధించిన ప్రగతి, మిగిలిన లక్ష్యాలపై సమీక్షించారు. ప్రతి జిల్లాలో రోజువారీగా ప్రగతి నివేదికలు సమర్పించాలని పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. పౌర సరఫరాల కమిషనర్ సోరబ్ గౌర్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల పనితీరును డిజిటల్ మానిటరింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. రైతుల వివరాలు, కొనుగోలు పరిమాణం, చెల్లింపుల స్థితి వంటి అంశాలను రియల్ టైమ్‌లో సమీక్షించే విధంగా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని ఎక్కడైనా సమస్యలు తలెత్తితే తక్షణ చర్యలు తీసుకునేలా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు.

# నాంపల్లి కోర్టుకి సీఎం రేవంత్‌రెడ్డి..?



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్‌లోని నాంపల్లి మనోరంజన్ ప్రజా ప్రతినిధుల కోర్టుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. గతంలో నమోదైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన, కోవిడ్ నిబంధనల ఉల్లంఘన కేసుల విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి ఎదుట ఆయన కోర్టులో హాజరై విచారణను ఎదుర్కొన్నారు.

**హుజూర్‌నగర్ ఉప ఎన్నికల కేసు..**

2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా, అప్పటి ఎంపీలైన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరపున భారీ ర్యాలీ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ర్యాలీలో సుమారు 40 కార్లు, డీజే సౌండ్ సిస్టమ్‌లతో ప్రచారం నిర్వహించారని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. వారు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఎన్నికల అధికారులు తెలిపారు.

**కోవిడ్ నిబంధనల ఉల్లంఘన తేరోపణలు..**

ఇక 2021లో కరోనా మహమ్మారి సమయంలో తెలంగాణ ప్రభుత్వం విధించిన కోవిడ్ నిబంధనలను పాటించకుండా ఓ పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్నారని కూడా రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. కోవిడ్ సమయంలో ప్రజా సమావేశాలపై పరిమితులు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**ఎన్నికల సంఘం ఫిర్యాదుతో కేసులు నమోదు..**

ఈ రెండు ఘటనలకు సంబంధించి ఎన్నికల సంఘం అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన, కోవిడ్ మార్గదర్శకాలు పాటించకపోవడం వంటి అంశాలపై కేసులు నమోదు చేశారు.

**కోర్టులో విచారణకు హాజరు..**

ఈ కేసుల విచారణలో భాగంగా నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. కోర్టు విచారణలో తదుపరి విచారణ తేదీని నిర్ణయించే అవకాశం ఉంది. కేసుల విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో రాజకీయంగా కూడా ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది.

**రాజకీయ ప్రాధాన్యం..**

ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి కోర్టుకు హాజరుకావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయంలో జరిగిన ప్రచారం, కోవిడ్ సమయంలో జరిగిన సమావేశాలకు సంబంధించి చట్టపరమైన ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

# హోంశాఖను ఓవైసీ బ్రదర్స్‌కు తాకట్టు పెట్టారు

● బీజేపీపై కక్ష సాధింపు
● సీఎం రేవంత్‌పై ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధ్వజం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిందని బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి భద్రత లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఓడించి రమణారెడ్డి గెలవడం కాంగ్రెస్ కేడర్ జీర్ణించుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేఎల్పీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయకుండా బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం కక్ష సాధింపు కాదా అని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. కామారెడ్డి, బాన్సువాడ, నాగర్‌కర్నూల్‌లో జరిగిన దాడికి సీఎం రేవంత్‌రెడ్డినే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుందని తెలిపారు. ఎమ్మెల్యే రమణారెడ్డిని పరామర్శించడానికే బీజేపీ నాయకులు వస్తుంటే.. హౌస్ అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. ఆరు గ్యారెంటీలకు కాంగ్రెస్ సర్కార్ ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని ప్రశ్నించారు.

ఓవైసీ బ్రదర్స్ చెప్పినట్లుగా డ్రామాలు..


ఇచ్చిన హామీలను అమలు చేయనప్పుడు అధికారంలో ఉండే అర్హత కాంగ్రెస్‌కు లేదని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. హోంశాఖను సీఎం రేవంత్‌రెడ్డి ఓవైసీ బ్రదర్స్‌కు తాకట్టు పెట్టారని ఆరోపించారు. బాన్సువాడలో ఓవైసీ బ్రదర్స్ చెప్పినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం డ్రామాలు ఆడిందని దుయ్యబట్టారు. హిందూ యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిని ఎందుకు రిమాండ్‌కు పంపలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. 13 మంది ఆర్ఎస్ఎస్ వాళ్లని అరెస్టు చేసి రిమాండ్‌కి పంపడం దారుణమని అన్నారు. రైతు బీమాను అమలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అసెంబ్లీలో రైతుల కోసం కొట్లాడతామని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

# మఠం పీఠాన్ని సందర్శించిన

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు శారదా పీఠంను శనివారం సందర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సంస్థపై ఖాళీ చేయించడం మరియు కూల్చివేత చర్యలు చేపట్టబోతుందన్న వార్తల నేపథ్యంలో ఆయన ఈ సందర్శన చేశారు. ఈ సందర్శనలో స్థానిక బీజేపీ కార్యకర్తలు కూడా పాల్గొని పీఠానికి ఐక్యతాభావాన్ని వ్యక్తం చేశారు. మీడియాతో మాట్లాడిన ఆయన ఇది సాధారణ సంస్థ కాదని, ఇది ఒక మఠం --- పవిత్రమైన పీఠమని అన్నారు. ఇక్కడ విద్యార్థులకు వేద విద్య బోధించబడుతుందని, పవిత్ర అధ్యయనాలు చురుకుగా కొనసాగుతున్నాయని, రోజువారీ అన్నదానం నిర్వహించబడుతోందని తెలిపారు. ఇది సమాజానికి భక్తి, సంప్రదాయం ద్వారా ఆధ్యాత్మిక సాంస్కృతికంగా సేవలందిస్తున్న పవిత్ర కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. ఇలాంటి గౌరవనీయమైన హిందూ ధార్మిక సంస్థ చుట్టూ కొన్ని చర్యల వల్ల అనవసర ఆందోళన నెలకొనడం అత్యంత దురదృష్టకరమని ఆయన తెలిపారు. ఉదయం నుంచే బీజేపీ కార్యకర్తలు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో కలిసి మఠం పీఠాన్ని సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా సమీక్షించి శాంతి నెలకొనేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఈ పవిత్ర ప్రదేశంలో ఎటువంటి అంతరాయం, విభేదాలు లేదా అనవసర ఉద్రిక్తతలు చోటుచేసుకోకూడదని స్పష్టం చేశామని అన్నారు. అందరూ తమ బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వర్తిస్తూ, ధార్మిక సంస్థల గౌరవం మరియు పవిత్రతను కాపాడేందుకు ఐక్యంగా నిలిచారని తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వం నుంచి వివరణ వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో ఎటువంటి జోక్యం ఉండదని స్పష్టంగా తెలిపినందుకు సంతృప్తి వ్యక్తం చేస్తూ ఆ నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. భారతదేశం హిందూ సంస్కృతికి పునాది వేసుకున్న దేశమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య మరియు లౌకిక వ్యవస్థలో ఉన్నప్పటికీ, ప్రజల భావోద్వేగాల పట్ల ప్రభుత్వాలు సున్నితంగా వ్యవహరించాలి, వారి గాఢ విశ్వాసాలను దెబ్బతీయగల చర్యలను నివారించాలన్నారు. ఈ వివేకపూర్వక నిర్ణయం తీసుకున్నందుకు ప్రభుత్వాన్ని ఆయన స్వాగతించారు. అదే సమయంలో పీఠాలు, మఠాలు, దేవాలయాలు వంటి మన సామూహిక విశ్వాసం మరియు సంప్రదాయాలపై నిలిచిన ధార్మిక సంస్థల వ్యవహారాల్లో అనవసర జోక్యం ఉండకూడదని పునరుద్ఘాటించారు. చివరగా, ధార్మిక సంస్థల గౌరవం, వారసత్వం శాంతిని కాపాడేందుకు బీజేపీ కార్యకర్తలు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని ఆయన తెలిపారు.




# ఇది మీ ప్రభుత్వం.. మీ కష్టసుఖాల్లో తోడుంటాం

● మదీనా బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా
● 44 కుటుంబాల్లో ఒక్కొక్కరికీ రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేత ● కోకాపేటలోని శారదాపీఠం భూముల అంశంపైనా సీఎం ఆరా !! ● కాకినాడ పేలుడు ఘటనపైనా సీఎం దిగ్భ్రాంతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గతేడాది నవంబర్ 17న సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన 44 మంది హైదరాబాద్ వాసుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించింది. శనివారం నాడు రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా బాధితుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను పంపిణీ చేశారు. అలాగే, ప్రమాదంలో గాయపడిన ఒక సర్వైవర్‌కు రూ.3 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. మీ కష్టాల్లో తోడుంటాం : ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సాధారణంగా దేశం వెలుపల జరిగే ప్రమాదాలకు రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారం అందించవు. కానీ ఈ ప్రమాదం ఎంతటి విషాదకరమైనదో గుర్తించి బాధితుల కుటుంబాల పరిస్థితిని చూసి రాష్ట్ర కేబినెట్ ప్రత్యేకంగా ఈ సాయం చేయడానికి నిర్ణయం తీసుకుందని సీఎం తెలిపారు. ఆపద సమయంలో ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందనే భరోసా కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశ్యమని ఇది మీ ప్రభుత్వం, మీ కష్టసుఖాల్లో తోడుంటుందని హామీ ఇచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే తాను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను మదీనాకు పంపినట్లు సీఎం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎంఓ ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, నాంపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ మజిద్ హుస్సేన్, హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా తదితరులు పాల్గొన్నారు.

**కోకాపేటలోని శారదాపీఠం భూముల అంశంపై సీఎం తీరా**

ముఖ్యంగా కోకాపేటలోని శారదాపీఠం భూముల అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ఈ మేరకు శనివారం నాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భూములు పీఠానికే కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జలమండలికి చేసిన కేటాయింపులు రద్దు చేశారు. సరైన సమాచారం ఇవ్వలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసి వివరాలు ఇవ్వాలని పీఠం ప్రతినిధులకు సూచించారు. ఇదిలా ఉంటే.. తెలంగాణలో విశాఖ శ్రీశారదా పీఠానికి 2019లో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ పరిధిలో సుమారు రెండున్నర ఎకరాల భూమిని కేటాయించింది. విలువైన ప్రభుత్వ భూమిని కేవలం రూపాయికే కట్టబెట్టడంపై ఆ సమయంలో చర్చలు నడిచాయి. ఈ భూమి కేటాయింపు పీఠం యొక్క ఆధ్యాత్మికసాంస్కృతిక కార్యక్రమాల నిమిత్తం జరిగిందని.. ఇది వారి వినతి మేరకు జరిగిన నిర్ణయమని నివేదికలు చెబుతున్నాయి.



**కాకినాడ పేలుడు ఘటనపై దిగ్భ్రాంతి**

అనంతరం కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో చోటుచేసుకున్న పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. పేలుడు ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 21 మంది కార్మికులు చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. గాయపడిన కార్మికులు త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.

## నాంపల్లి కోర్టుకి సీఎం రేవంత్‌రెడ్డి..?



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్‌లోని నాంపల్లి మనోరంజన్ ప్రజా ప్రతినిధుల కోర్టుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. గతంలో నమోదైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన, కోవిడ్ నిబంధనల ఉల్లంఘన కేసుల విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి ఎదుట ఆయన కోర్టులో హాజరై విచారణను ఎదుర్కొన్నారు.

**హుజూర్‌నగర్ ఉప ఎన్నికల కేసు..**

2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా, అప్పటి ఎంపీలైన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరఫున భారీ ర్యాలీ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ర్యాలీలో సుమారు 40 కార్లు, డీజే సౌండ్ సిస్టమ్‌లతో ప్రచారం నిర్వహించారని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. వారు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఎన్నికల అధికారులు తెలిపారు.

**కోవిడ్ నిబంధనల ఉల్లంఘన తీరోపణలు..**

ఇక 2021లో కరోనా మహమ్మారి సమయంలో తెలంగాణ ప్రభుత్వం విధించిన కోవిడ్ నిబంధనలను పాటించకుండా ఓ పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్నారని కూడా రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. కోవిడ్ సమయంలో ప్రజా సమావేశాలపై పరిమితులు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**ఎన్నికల సంఘం ఫిర్యాదుతో కేసులు నమోదు..**

ఈ రెండు ఘటనలకు సంబంధించి ఎన్నికల సంఘం అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన, కోవిడ్ మార్గదర్శకాలు పాటించకపోవడం వంటి అంశాలపై కేసులు నమోదు చేశారు.

**కోర్టులో విచారణకు హాజరు..**

ఈ కేసుల విచారణలో భాగంగా నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. కోర్టు విచారణలో తదుపరి విచారణ తేదీని నిర్ణయించే అవకాశం ఉంది. కేసుల విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో రాజకీయంగా కూడా ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది.

**రాజకీయ ప్రాధాన్యం..**

ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి కోర్టుకు హాజరుకావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయంలో జరిగిన ప్రచారం, కోవిడ్ సమయంలో జరిగిన సమావేశాలకు సంబంధించి చట్టపరమైన ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

# భూదాన్ భూములు వివాదంపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన

● భూదాన్ భూములు వ్యవహారంలో..కార్యకర్తలు సంయమనం పాటించాలి ● అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా జిల్లా కలెక్టర్‌ను ఆదేశించాం ● అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి ప్రభుత్వం అండగా ఉంటుంది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భూదాన్ భూముల వ్యవహారంలో జరుగుతున్న ప్రచారం పట్ల ఆవేశానికి లోనుకాకుండా కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలని కోరుతున్నాను. ఈ విషయంలో దుష్ప్రచారం చేస్తున్న కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు, సోషల్ మీడియా వ్యక్తుల పై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు. పేదల పట్ల మన నిబద్ధత, మానవీయ కోణం రేపటి నాడు స్పష్టమయ్యాక వాళ్లు కూడా ప్రభుత్వ చర్యను సమర్ధించాల్సిన పరిస్థితి వస్తుంది. భూదాన్ భూముల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారధ్యం లో గూడు ఇచ్చే బాధ్యత నాది. పేదల సంఘం ముసుగులో విలువైన ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అన్యాక్రాంతం చేసి, పేదలను అడ్డు పెట్టుకుని సొమ్ము చేసుకుంటుంటే బాధ్యత గల ప్రభుత్వంగా చూస్తూ ఊరుకోదు. అక్రమార్కుల పై చర్యల విషయంలో ఎంత కఠినంగా ఉంటామో, పేదల విషయంలో అంతే మానవీయంగా ఉంటాం. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వంలో ఏ పేదవాడికి అన్యాయం జరగదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి, గృహ ప్రవేశాలు చేయించే బాధ్యత నేను తీసుకుంటాను. అక్రమార్కుల చేతిలో మోసపోయి, హక్కు లేని భూమిలో, కబ్జాదారుల్లాగా బతకాల్సిన ఖర్మ పేదలకు లేదు. గత ఆరేడేళ్లుగా భూదాన్ భూముల్లో కనీస సదుపాయాలు లేని దుర్భర పరిస్థితుల్లో పేదలు బతుకుతున్నారు. కరెంట్, డ్రైనేజీ, తాగేందుకు కనీసం మంచినీటి వసతి, సరైన రోడ్లు కూడా లేని దుస్థితి అక్కడ ఉంది. కొందరు కబ్జాదారుల చర్యలతో అన్యాక్రాంతమైనందువల్ల అక్కడ కనీస సదుపాయాలు కూడా కల్పించలేని పరిస్థితి ప్రభుత్వానికి ఉంది. ఈ ప్రభుత్వంలో పేదలు ఇంత దుర్భర బతుకులు బతకాల్సిన అవసరం లేదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి, సకల సౌకర్యాలతో, మీ ఇంటిపై మీకు సంపూర్ణ హక్కులతో, ఆత్మగౌరవంతో బతికేలా మీ తరఫున నేను ఉన్నానని భరోసా ఇస్తున్నాను. దోపిడీదారులు, భూకబ్జాదారుల మాటలకు లోనై ఆందోళన చెందవద్దు అని పేదలకు పిలుపునిస్తున్నాను.

.... సోషల్ మీడియా వార్తలపై పోలీస్ పిర్యాదులు వద్దని కార్యకర్తలను కోరుతున్నాను. భూదాన్ భూముల అక్రమార్కులు పై ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుంది. పేదల సంఘం పేరుతో భూ దందాను ఉపేక్షించం.

**పేదల వెరిఫికేషన్ వేగంగా సాగుతోంది.**

నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో నేను పేదలకు చేసిన సేవ జిల్లా ప్రజానీకానికి తెలుసు. కమ్యూనిస్ట్ పార్టీలకు నా నిబద్ధత తెలుసు. పేదల సంఘం పేరుతో సాగుతున్న భూదందా పై కమ్యూనిస్ట్ పార్టీలు కూడా ఖండించారు. వాస్తవాలు కప్పి పుచ్చి అక్రమార్కులకు వంత పాడిన వారి గూర్చి ప్రజలకు తెలుసు. కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సోషల్ మీడియా వార్తలపై పట్టించుకోవాల్సిన అవసరం లేదు. పేదల సంఘం చేతిలో మోస పోయిన పేదలకు మానవీయ కోణంలో ప్రభుత్వం అండగా ఉంటుంది. భూదాన్ భూముల అక్రమాల పై ప్రభుత్వం విచారణ సాగుతుంది. పేదల ముసుగులో ఓ సంఘం చేసిన దోపిడి పై వచ్చిన పిర్యాదులు ఆధారంగా విచారణ సాగుతుంది. విచారణ పూర్తయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సంయమనం పాటించాలి. యూట్యూబ్ జర్నలిస్ట్ లపై పోలీస్ పిర్యాదులు వద్దు. విచారణ పూర్తయ్యాక నిజాలు వెలుగులోకి వస్తాయని, వాస్తవాలు తెలిసి ఆ జర్నలిస్ట్ లు పశ్చాత్తాప పడతారు. దుష్ప్రచారం చేసే ప్రతిపక్ష నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ధ్యేయంగా, పేదల సంక్షేమమే ప్రాధాన్యంగా పని చేశాను. ఇకపై అంతే నిబద్ధతతో ప్రజలకు సేవ చేస్తాను. కలెక్టరేట్ పక్కనే ప్రభుత్వ స్థలంలో అమాయక పేదలకు నకిలీ పట్టాలు ఇచ్చి.. వారితో గుడిసెలు వేయించి పేదల సంఘం పేరుతో లక్షలు రూపాయలు వసూళ్లు చేసి చుట్టు పక్కల ప్రైవేట్ స్థలాల వారిపై దౌర్జన్యం చేస్తుంటే ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంది. దీనిని రాజకీయ దుమారంగా మార్చి పబ్బం గడుపుకోవాలని కొందరు చూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టే ప్రభుత్వానికి వెలుగుమట్ల బాధితులకు ఇళ్లు కట్టించి ఇవ్వడం భారమా!? వెలుగుమట్ల భూదాన్ భూముల ఆక్రమణలో పేదల సంఘం చేసిన మోసాలు బయటకు రాకుండా ప్రతిపక్ష పార్టీల సహకారంతో సోషల్ మీడియాలో ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేశారు. వాస్తవాలు కమ్యూనిస్ట్ పార్టీలకు తెలుసు కాబట్టే పేదల సంఘం దురాగతాలు వారు కూడా ఖండించారు. భూదాన్ భూములకు నకిలీ పట్టాలు ఇచ్చి పేదలతో గుడిసెలు వేయించి తీరా వారి అక్రమం బయటపడితే.. పేదల వద్ద లక్షలు రూపాయలు వసూళ్లు చేసిన ముఠాపై ప్రభుత్వం ఉదారంగా ఉండాలా ?చట్ట ప్రకారం చర్యలు తీసుకోకపోతే ఇదే అలుసుగా ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం అవ్వవా? అని ప్రజలే ఆలోచన చేయాలి. భూదాన్ భూముల వ్యవహారంలో అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశాను. పేదల గుర్తింపు వెరిఫికేషన్ ప్రక్రియ వేగంగా సాగుతుంది. ఇళ్ళు లేని పేదల గుర్తింపు పూర్తవగానే వారికి ఇళ్లు నిర్మాణం చేసేందుకు పది ఎకరాల ప్రభుత్వ స్థలం సిద్ధం చేయాలని కలెక్టర్ కు సూచించాను.

**ఖమ్మం లో పేదల కాలనీలకు పునాదులు మావే.**

నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి పాటుపడుతూ ఖమ్మం నగరంలో పలు కాలనీలు రామన్నపేట దానవాయి గూడెం ధంసలాపురం రమణగుట్ట లో వేలాది పేదలకు ఇళ్ళు ఇళ్ల స్థలాలు ఇచ్చిన మాకు.. వెలుగుమట్ల భూదాన్ భూముల్లో గుడిసెలు వేసిన వారు ఎంత మాత్రం భారం కాదు .పేదల సంఘం ముఠాకు రెక్కల కష్టం దారబోసి మోస పోయిన పేదలకు మానవీయ కోణంలో వెంటనే ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు బాధ్యత గల ప్రజా ప్రతినిధిగా చెప్పడం నా నిబద్ధతకు నిదర్శనం. పేదల సంఘం పేరుతో ఓ సంఘం చేసిన అరాచకం పై కమ్యూనిస్ట్ పార్టీలు వాస్తవాలు మాట్లాడారు. బాధ్యత లేని ప్రతిపక్ష బీ.ఆర్.ఎస్ మాత్రం పేదలను మోసం చేసిన వారిని కాపాడేలా హంగామా చేయడం రాజకీయ దిగజారుడుతనం.

## హోంశాఖను ఓవైసీ బ్రదర్స్‌కు తాకట్టు పెట్టారు

● బీజేపీపై కక్ష సాధింపు
● సీఎం రేవంత్‌పై ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధ్వజం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిందని బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి భద్రత లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఓడించి రమణారెడ్డి గెలవడం కాంగ్రెస్ కేడర్ జీర్ణించుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేఎల్పీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయకుండా బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం కక్ష సాధింపు కాదా అని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. కామారెడ్డి, బాన్సువాడ, నాగర్‌కర్నూల్‌లో జరిగిన దాడికి సీఎం రేవంత్‌రెడ్డినే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుందని తెలిపారు. ఎమ్మెల్యే రమణారెడ్డిని పరామర్శించడానికే బీజేపీ నాయకులు వస్తుంటే.. హౌస్ అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. ఆరు గ్యారెంటీలకు కాంగ్రెస్ సర్కార్ ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని ప్రశ్నించారు.

ఓవైసీ బ్రదర్స్ చెప్పినట్లుగా డ్రామాలు..

ఇచ్చిన హామీలను అమలు చేయనప్పుడు అధికారంలో ఉండే అర్హత కాంగ్రెస్‌కు లేదని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. హోంశాఖను సీఎం రేవంత్‌రెడ్డి ఓవైసీ బ్రదర్స్‌కు తాకట్టు పెట్టారని ఆరోపించారు. బాన్సువాడలో ఓవైసీ బ్రదర్స్ చెప్పినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం డ్రామాలు ఆడిందని దుయ్యబట్టారు. హిందూ యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిని ఎందుకు రిమాండ్‌కు పంపలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. 13 మంది ఆర్ఎస్ఎస్ వాళ్లని అరెస్టు చేసి రిమాండ్‌కి పంపడం దారుణమని అన్నారు. రైతు బీమాను అమలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అసెంబ్లీలో రైతుల కోసం కొట్లాడతామని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

# వేట్లపాలెంలో విస్ఫోటనం

● బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు ● ఘటనా స్థలంలో 18 మంది మృతి ● పేలుడు ప్రభావానికి తునాతునకలైన శరీర భాగాలు ● 20 మందికి తీవ్రగాయాలు నలుగురి పరిస్థితి ప్రమాదకరం ● ఘటనా స్థలిని సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ● బాధిత కుటుంబాలకు పరామర్శ - అండగా ఉంటామని భరోసా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కాకినాడ జిల్లా వేట్ల పాలెం గ్రామంలో శనివారం మధ్యాహ్నం జరిగిన భారీ పేలుడులో 18 మంది చనిపోయారు. మరి కొందరి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. మరో 20 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదం స్థానిక సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ అనే బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగింది. ఈ పేలుడు శబ్దం దాదాపు 5 కిలోమీటర్ల వరకు వినిపించడంతో ప్రజలు భయభ్రాంతులయ్యారు. పేలుడు ప్రభావంతో సమీప ఇంటి విండోలు పగిలిపోయాయి. పాతశాల భవనాల స్లాబ్స్ మీద పగుళ్లు ఏర్పడినట్లు ప్రజలు తెలిపారు. మరోవైపు, పేలుడు కారణంగా చనిపోయిన కొందరు బాధితుల శరీర భాగాలు దూర ప్రాంతాల్లో విసిరేసినట్టు పడిపోయాయి. మధ్యాహ్నం 2 గంటల సమయంలో జరిగిన ఈ పేలుడు కారణంగా సమీప ప్రాంతాలు ప్రజలు తీవ్ర ఆందోళనలకు గురయ్యారు. బాణా సంచాతయారీ కేంద్రంలో దాదాపు 40 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది రోజువారీ మహిళా కార్మికులే అధికంగా ఉన్నారు. పేలుడు వలన సంబంవించిన మంటలకు 18 మంది చనిపోవడమే కాకుండా దాదాపు అందరికీ శరీరం చాలా వరకు కాలిపోయింది. మంటల బాధలకు బాధితులు ఆర్తనాధాలతో ఆ ప్రాంతం మంతా తీవ్ర విచారంలో మునిగిపోయింది. ప్రాథమిక సమాచారం మేరకు 18 మంది చనిపోయినట్టు అధికారులు చెబుతున్నప్పటికీ , రాత్రి గంటల సమయానికి మరో నలుగురు చనిపోయారని స్థానికులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో గాయపడిన వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. 90 శాతానికి పైగా శరీరం కాలిపోయిన వారు కూడా ఉన్నారు. వీరందరినీ ఆస్పత్రికి తరలించారు. కాకినాడ తదితర ప్రాంతాల నుంచి వైద్యులు అధిక సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు.


**పోలీస్ మరియు సహాయక చర్యలు :** అగ్నిమాపక వాహనాలు, పోలీసులు, రెస్క్యూ టీంలు సంఘటన స్థలానికి వెనువెంటనే చేరుకున్నాయి. కొందరు సెర్చ్ కోసం డ్రోన్లను ఉపయోగించారు, మంటలను అదుపులోకి తీసుకోవడానికి చర్యలు తీసుకున్నారు. బాధితులను ఆసుపత్రికి తరలించడం, శరీరాలను గుర్తు పట్టే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, సహాయక చర్యల గురుంచి అధికారులని వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హోమ్ మంత్రి వంగలపూడి అనిత వెంటనే ఘటనాస్థలానికి వెళ్లి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఇతర



రాష్ట్ర ప్రముఖ నేతలు, ఇతర మంత్రులు కూడా బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అందించే సహాయాన్ని అమలు చేయాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.

**ప్రమాదానికి కారణం :** ప్రస్తుతం ఘటనకు స్పష్టమైన కారణం తెలియలేదు. అది ఒక చిన్న అగ్నిప్రమాదమై పెద్ద పేలుడు గా మారిందా, లేదా ఇతర కారణాలు ఉన్నాయా అనే విషయం ప్రాథమిక విచారణలో ఉన్నది. ప్రభుత్వం భద్రతా ప్రమాణాల ఉల్లంఘనలుంటే వాటి కోసం విచారణ చేయాలని తెలిపారు.

## మఠం పీఠాన్ని సందర్శించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు శారదా పీఠంను శనివారం సందర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సంస్థపై ఖాళీ చేయించడం మరియు కూల్చివేత చర్యలు చేపట్టబోతుందన్న వార్తల నేపథ్యంలో ఆయన ఈ సందర్శన చేశారు. ఈ సందర్శనలో స్థానిక బీజేపీ కార్యకర్తలు కూడా పాల్గొని పీఠానికి ఐక్యతాభావాన్ని వ్యక్తం చేశారు. మీడియాతో మాట్లాడిన ఆయన ఇది సాధారణ సంస్థ కాదని, ఇది ఒక మఠం --- పవిత్రమైన పీఠమని అన్నారు. ఇక్కడ విద్యార్థులకు వేద విద్య బోధించబడుతుందని, పవిత్ర అధ్యయనాలు చురుకుగా కొనసాగుతున్నాయని, రోజువారీ అన్నదానం నిర్వహించబడుతోందని తెలిపారు. ఇది సమాజానికి భక్తి, సంప్రదాయం ద్వారా ఆధ్యాత్మిక సాంస్కృతికంగా సేవలందిస్తున్న పవిత్ర కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. ఇలాంటి గౌరవనీయమైన హిందూ ధార్మిక సంస్థ చుట్టూ కొన్ని చర్యల వల్ల అనవసర ఆందోళన నెలకొనడం అత్యంత దురదృష్టకరమని ఆయన తెలిపారు. ఉదయం నుంచే బీజేపీ కార్యకర్తలు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో కలిసి మఠం పీఠాన్ని సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా సమీక్షించి శాంతి నెలకొనేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఈ పవిత్ర ప్రదేశంలో ఎటువంటి అంతరాయం, విభేదాలు లేదా అనవసర ఉద్రిక్తతలు చోటుచేసుకోకూడదని స్పష్టం చేశామని అన్నారు. అందరూ తమ బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వర్తిస్తూ, ధార్మిక సంస్థల గౌరవం మరియు పవిత్రతను కాపాడేందుకు ఐక్యంగా నిలిచారని తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వం నుంచి వివరణ వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో ఎటువంటి జోక్యం ఉండదని స్పష్టంగా తెలిపినందుకు సంతృప్తి వ్యక్తం చేస్తూ ఆ నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. భారతదేశం హిందూ సంస్కృతికి పునాది వేసుకున్న దేశమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య మరియు లౌకిక వ్యవస్థలో ఉన్నప్పటికీ, ప్రజల భావోద్వేగాల పట్ల ప్రభుత్వాలు సున్నితంగా వ్యవహరించాలి, వారి గాఢ విశ్వాసాలను దెబ్బతీయగల చర్యలను నివారించాలన్నారు. ఈ వివేకపూర్వక నిర్ణయం తీసుకున్నందుకు ప్రభుత్వాన్ని ఆయన స్వాగతించారు. అదే సమయంలో పీఠాలు, మఠాలు, దేవాలయాలు వంటి మన సామూహిక విశ్వాసం మరియు సంప్రదాయాలపై నిలిచిన ధార్మిక సంస్థల వ్యవహారాల్లో అనవసర జోక్యం ఉండకూడదని పునరుద్ఘాటించారు. చివరగా, ధార్మిక సంస్థల గౌరవం, వారసత్వం శాంతిని కాపాడేందుకు బీజేపీ కార్యకర్తలు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని ఆయన తెలిపారు.


FORM IV

**Statement about ownership and other particulars about Newspaper "NEETI DINAPATRIKA SURYA" to be published in the first issue every year after the last day of February**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Warangal Karimnagar, Nalgonda and Ananthapur |
| 2. Periodicity of its publication | : | Daily (M) |
| 3. Printer's Name | : | NUKARAPU PADMAJA |
| (a) Nationality | : | INDIAN |
| (b) Printed At | : | SPR Publications Pvt. Ltd., D.NO. 6-4-27, DCMS GODOWN, BACKSIDE WATER TANK, AMBEDKAR NAGAR, KARIMNAGAR - 505 001, |
| 4. Publisher's Name | : | NUKARAPU PADMAJA |
| (a) Nationality | : | INDIAN |
| (b) Address | : | SPR Publications Pvt. Ltd., Surya Soudha, Plot No. 185, M.C.H No. 258/1/185, Siddi Vinayaka Nagar, Opp: High-tech City, Near Ayyappa Society, Madhapur, Hyderabad - 500081 |
| 5. Editor's Name | : | NUKARAPU PADMAJA |
| (a) Nationality | : | INDIAN |
| (b) Address | : | SPR Publications Pvt. Ltd., Surya Soudha, Plot No. 185, M.C.H No. 258/1/185, Siddi Vinayaka Nagar, Opp: High-tech City, Near Ayyappa Society, Madhapur, Hyderabad - 500081. |
| 6. Names and Address of Individuals who own the News Papers and partners or Shareholders holding more than one percent of the total capital. | : | 1.NUKARAPU PADMAJA, PLOT NO.185, M.C.H.NO.258/1/185, SIDDIVINAYAKA NAGAR, Near YSR Statue, Ayyappa Society, MADHAPUR, HYD-500081. SPR Publications Pvt. Ltd., 2. NUKARAPU GRISHMA PLOT NO.185, M.C.H.NO.258/1/185, SIDDIVINAYAKA NAGAR, Near YSR Statue, Ayyappa Society, MADHAPUR, HYD-500081. SPR Publications Pvt. Ltd., |

I, NUKARAPU PADMAJA, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date: 01-03-2026

sd/-
NUKARAPU PADMAJA
Publisher.


# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకం


● వేగవంతంగా ఎలాంటి అవరోధాలు లేకుండా రైతుల నుండికొనాలి ● ఖరీఫ్ రబీ ధాన్యం కొనుగోలుపై ప్రాంతీయ సమీక్షా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్



తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ : రైతుల నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా ఎలాంటి అవరోధాలు లేకుండా జరగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. శనివారం ఉదయం స్థానిక తిరుపతి కలెక్టరేట్ లోని వి సి హాల్ నందు ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాలు, ఆహార వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కే.ఎం.ఎస్ 2025 ఖరీఫ్ రబీ ధాన్యం కొనుగోలు కార్యక్రమంపై పౌర సరఫరాల కమిషనర్ సోరబ్ గౌర్, పౌర సరఫరాల సంస్థ ఎం.డి. డిల్లీ రావు, సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు, తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల జాయింట్ కలెక్టర్ లు ఆర్.గోవిందరావు, ఎం.వెంకటేశ్వరులు, ఎ.రాజేంద్రన్ లతో కలసి ప్రాంతీయ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, రైతులు పండించిన ప్రతి గింజకు న్యాయమైన ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని, బాధ్యతారహితంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కే.ఎం.ఎస్ 2025 ఖరీఫ్‌రబీ ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి ) కింద చెల్లింపులు సమయానికి వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కొనుగోలు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తగిన మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, గన్నీ సంచులు, తాగునీటి సౌకర్యం, నీడ వసతి, రైతులకు కూర్చునే ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా టోకెన్ విధానం ద్వారా సమయపాలనతో సేవలు అందించాలని తెలిపారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా రైతుల నుండి సేకరణ జరగాలని మంత్రి స్పష్టం చేశారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ గ్రీవెన్స్ మెకానిజం ఏర్పాటు చేయాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. మిల్లర్లతో సమన్వయం బలోపేతం చేసి ధాన్యం నిల్వ, రవాణా మిల్లింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గిడ్డంగుల సామర్థ్యాన్ని సమీక్షించి అవసరమైన చోట తాత్కాలిక నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో ఖరీఫ్ రబీ సీజన్లలో అంచనా ఉత్పత్తి, కొనుగోలు లక్ష్యాలు, ఇప్పటివరకు సాధించిన ప్రగతి, మిగిలిన లక్ష్యాలపై సమీక్షించారు. ప్రతి జిల్లాలో రోజువారీగా ప్రగతి నివేదికలు సమర్పించాలని పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. పౌర సరఫరాల కమిషనర్ సోరబ్ గౌర్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల పనితీరును డిజిటల్ మానిటరింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. రైతుల వివరాలు, కొనుగోలు పరిమాణం, చెల్లింపుల స్థితి వంటి అంశాలను రియల్ టైమ్‌లో సమీక్షించే విధంగా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని ఎక్కడైనా సమస్యలు తలెత్తితే తక్షణ చర్యలు తీసుకునేలా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు.




# ఇది మీ ప్రభుత్వం.. మీ కష్టసుఖాల్లో తోడుంటాం

● మదీనా బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా

● 44 కుటుంబాల్లో ఒక్కొక్కరికీ రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేత ● కోకాపేటలోని శారదాపీఠం భూముల అంశంపైనా సీఎం ఆరా !! ● కాకినాడ పేలుడు ఘటనపైనా సీఎం దిగ్భ్రాంతి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గతేడాది నవంబర్ 17న సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన 44 మంది హైదరాబాద్ వాసుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించింది. శనివారం నాడు రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా బాధితుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను పంపిణీ చేశారు. అలాగే, ప్రమాదంలో గాయపడిన ఒక సర్వైవర్‌కు రూ.3 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. మీ కష్టాల్లో తోడుంటాం : ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సాధారణంగా దేశం వెలుపల జరిగే ప్రమాదాలకు రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారం అందించవు. కానీ ఈ ప్రమాదం ఎంతటి విషాదకరమైనదో గుర్తించి బాధితుల కుటుంబాల పరిస్థితిని చూసి రాష్ట్ర కేబినెట్ ప్రత్యేకంగా ఈ సాయం చేయడానికి నిర్ణయం తీసుకుందని సీఎం తెలిపారు. ఆపద సమయంలో ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందనే భరోసా కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశ్యమని ఇది మీ ప్రభుత్వం, మీ కష్టసుఖాల్లో తోడుంటుందని హామీ ఇచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే తాను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను మదీనాకు పంపినట్లు సీఎం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎంఓ ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, నాంపల్లి



ఎమ్మెల్యే మహమ్మద్ మజిద్ హుస్సేన్, హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా తదితరులు పాల్గొన్నారు.

**కోకాపేటలోని శారదాపీఠం భూముల అంశంపై సీఎం తీరో**

ముఖ్యంగా కోకాపేటలోని శారదాపీఠం భూముల అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ఈ మేరకు శనివారం నాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. 99



రోజుల కార్యచరణ ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భూములు పీఠానికే కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జలమండలికి చేసిన కేటాయింపులు రద్దు చేశారు. సరైన సమాచారం ఇవ్వలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసి వివరాలు ఇవ్వాలని పీఠం ప్రతినిధులకు సూచించారు. ఇదిలా ఉంటే.. తెలంగాణలో విశాఖ శ్రీశారదా పీఠానికి 2019లో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ పరిధిలో సుమారు రెండున్నర ఎకరాల భూమిని కేటాయించింది. విలువైన ప్రభుత్వ భూమిని కేవలం రూపాయికే కట్టబెట్టడంపై ఆ సమయంలో చర్చలు నడిచాయి. ఈ భూమి కేటాయింపు పీఠం యొక్క ఆధ్యాత్మికసాంస్కృతిక కార్యక్రమాల నిమిత్తం జరిగిందని.. ఇది వారి వినతి మేరకు జరిగిన నిర్ణయమని నివేదికలు చెబుతున్నాయి.

**కాకినాడ పేలుడు ఘటనపై దిగ్భ్రాంతి**

అనంతరం కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో చోటుచేసుకున్న పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. పేలుడు ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 21 మంది కార్మికులు చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. గాయపడిన కార్మికులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# భూదాన్ భూములు వివాదంపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన

● భూదాన్ భూములు వ్యవహారంలో..కార్యకర్తలు సంయమనం పాటించాలి ● అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా జిల్లా కలెక్టర్‌ను ఆదేశించాం ● అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి ప్రభుత్వం అండగా ఉంటుంది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భూదాన్ భూముల వ్యవహారంలో జరుగుతున్న ప్రచారం పట్ల ఆవేశానికి లోనుకాకుండా కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలని కోరుతున్నాను. ఈ విషయంలో దుష్ప్రచారం చేస్తున్న కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు, సోషల్ మీడియా వ్యక్తుల పై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు. పేదల పట్ల మన నిబద్ధత, మానవీయ కోణం రేపటి నాడు స్పష్టమయ్యాక వాళ్లు కూడా ప్రభుత్వ చర్యను సమర్థించాల్సిన పరిస్థితి వస్తుంది. భూదాన్ భూముల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యం లో గూడు ఇచ్చే బాధ్యత నాది. పేదల సంఘం ముసుగులో విలువైన ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అన్యాక్రాంతం చేసి, పేదలను అడ్డు పెట్టుకుని సొమ్ము చేసుకుంటుంటే బాధ్యత గల ప్రభుత్వంగా చూస్తూ ఊరుకోదు. అక్రమార్కుల పై చర్యల విషయంలో ఎంత కఠినంగా ఉంటామో, పేదల విషయంలో అంతే మానవీయంగా ఉంటాం. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వంలో ఏ పేదవాడికి అన్యాయం జరగదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టింది, గృహ ప్రవేశాలు చేయించే బాధ్యత నేను తీసుకుంటాను. అక్రమార్కుల చేతిలో మోసపోయి, హక్కు లేని భూమిలో, కబ్జాదారుల్లాగా బతకాల్సిన ఖర్మ పేదలకు లేదు. గత ఆరేడేళ్లుగా భూదాన్ భూముల్లో కనీస సదుపాయాలు లేని దుర్భర పరిస్థితుల్లో పేదలు బతుకుతున్నారు. కరెంట్, డ్రైనేజీ, తాగేందుకు కనీసం మంచినీటి వసతి, సరైన రోడ్లు కూడా లేని దుస్థితి అక్కడ ఉంది. కొందరు కబ్జాదారుల చర్యలతో అన్యాక్రాంతమైనందువల్ల అక్కడ కనీస సదుపాయాలు కూడా కల్పించలేని పరిస్థితి ప్రభుత్వానికి ఉంది. ఈ ప్రభుత్వంలో పేదలు ఇంత దుర్భర బతుకులు బతకాల్సిన అవసరం లేదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి, సకల సౌకర్యాలతో, మీ ఇంటిపై మీకు సంపూర్ణ హక్కులతో, ఆత్మగౌరవంతో బతికేలా మీ తరపున నేను ఉన్నానని భరోసా ఇస్తున్నాను. దోపిడీదారులు, భూకబ్జాదారుల మాటలకు లోనై ఆందోళన చెందవద్దు అని పేదలకు పిలుపునిస్తున్నాను.

…. సోషల్ మీడియా వార్తలపై పోలీస్ పిర్యాదులు వద్దని కార్యకర్తలను కోరుతున్నాను. భూదాన్ భూముల అక్రమార్కులు పై ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుంది. పేదల సంఘం పేరుతో భూ దందాను ఉపేక్షించం.

**పేదల వెరిఫికేషన్ వేగంగా సాగుతోంది.**

నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో నేను పేదలకు చేసిన సేవ జిల్లా ప్రజానీకానికి తెలుసు. కమ్యూనిస్ట్ పార్టీలకు నా నిబద్ధత తెలుసు. పేదల సంఘం పేరుతో సాగుతున్న భూదందా పై కమ్యూనిస్ట్ పార్టీలు కూడా ఖండించారు. వాస్తవాలు కప్పి పుచ్చి అక్రమార్కులకు వంత పాడిన వారి గూర్చి ప్రజలకు తెలుసు. కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సోషల్ మీడియా వార్తలపై పట్టించుకోవాల్సిన అవసరం లేదు. పేదల సంఘం చేతిలో మోస పోయిన పేదలకు మానవీయ కోణంలో ప్రభుత్వం అండగా ఉంటుంది. భూదాన్ భూముల అక్రమాల పై ప్రభుత్వం విచారణ సాగుతుంది. పేదల ముసుగులో ఓ సంఘం చేసిన దోపిడి పై వచ్చిన పిర్యాదులు ఆధారంగా విచారణ సాగుతుంది. విచారణ పూర్తయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సంయమనం పాటించాలి. యూట్యూబ్ జర్నలిస్ట్ లపై పోలీస్ పిర్యాదులు వద్దు. విచారణ పూర్తయ్యాక నిజాలు వెలుగులోకి వస్తాయని, వాస్తవాలు తెలిసి ఆ జర్నలిస్ట్ లు పశ్చాత్తాప పడతారు. దుష్ప్రచారం చేసే ప్రతిపక్ష నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ధ్యేయంగా, పేదల సంక్షేమమే ప్రాధాన్యంగా పని చేశాను. ఇకపై అంతే నిబద్ధతతో ప్రజలకు సేవ చేస్తాను. కలెక్టరేట్ పక్కనే ప్రభుత్వ స్థలంలో అమాయక పేదలకు నకిలీ పట్టాలు ఇచ్చి.. వారితో గుడిసెలు వేయించి పేదల సంఘం పేరుతో లక్షలు రూపాయలు వసూళ్లు చేసి చుట్టు పక్కల ప్రైవేట్ స్థలాల వారిపై దౌర్జన్యం చేస్తుంటే ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంది. దీనిని రాజకీయ దుమారంగా మార్చి పబ్బం గడుపుకోవాలని కొందరు చూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టే ప్రభుత్వానికి వెలుగుమట్ల బాధితులకు ఇళ్లు కట్టించి ఇవ్వడం భారమా!? వెలుగుమట్ల భూదాన్ భూములు ఆక్రమణలో పేదల సంఘం చేసిన మోసాలు బయటకు రాకుండా ప్రతిపక్ష పార్టీల సహకారంతో సోషల్ మీడియాలో ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేశారు. వాస్తవాలు కమ్యూనిస్ట్ పార్టీలకు తెలుసు కాబట్టే పేదల సంఘం దురాగతాలు వారు కూడా ఖండించారు. భూదాన్ భూములకు నకిలీ పట్టాలు ఇచ్చి పేదలతో గుడిసెలు వేయించి తీరా వారి అక్రమం బయటపడితే.. పేదల వద్ద లక్షలు రూపాయలు వసూళ్లు చేసిన ముఠాపై ప్రభుత్వం ఉదారంగా ఉండాలా ?చట్ట ప్రకారం చర్యలు తీసుకోకపోతే ఇదే అలుసుగా ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం అవ్వవా? అని ప్రజలే ఆలోచన చేయాలి. భూదాన్ భూములు వ్యవహారంలో అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశాను. పేదల గుర్తింపు వెరిఫికేషన్ ప్రక్రియ వేగంగా సాగుతుంది. ఇళ్ళు లేని పేదల గుర్తింపు పూర్తవగానే వారికి ఇళ్లు నిర్మాణం చేసేందుకు పది ఎకరాల ప్రభుత్వ స్థలం సిద్ధం చేయాలని కలెక్టర్ కు సూచించాను.

**ఖమ్మం లో పేదల కాలనీలకు పునాదులు మావే.**

నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి పాటుపడుతూ ఖమ్మం నగరంలో పలు కాలనీలు రామన్నపేట దానవాయి గూడెం ధంసలాపురం రమణగుట్ట లో వేలాది పేదలకు ఇళ్ళు ఇళ్ల స్థలాలు ఇచ్చిన మాకు.. వెలుగుమట్ల భూదాన్ భూముల్లో గుడిసెలు వేసిన వారు ఎంత మాత్రం భారం కాదు . పేదల సంఘం ముఠాకు రెక్కల కష్టం దారబోసి మోస పోయిన పేదలకు మానవీయ కోణంలో వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు బాధ్యత గల ప్రజా ప్రతినిధిగా చెప్పడం నా నిబద్ధతకు నిదర్శనం. పేదల సంఘం పేరుతో ఓ సంఘం చేసిన అరాచకం పై కమ్యూనిస్ట్ పార్టీలు వాస్తవాలు మాట్లాడారు. బాధ్యత లేని ప్రతిపక్ష బీ.ఆర్.ఎస్ మాత్రం పేదలను మోసం చేసిన వారిని కాపాడేలా హంగామా చేయడం రాజకీయ దిగజారుడుతనం.



# వేట్లపాలెంలో విస్ఫోటనం

● బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు ● ఘటనా స్థలంలో 18 మంది మృతి ● పేలుడు ప్రభావానికి తునాతునకలైన శరీర భాగాలు ● 20 మందికి తీవ్రగాయాలు నలుగురి పరిస్థితి ప్రమాదకరం ● ఘటనా స్థలిని సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ● బాధిత కుటుంబాలకు పరామర్శ - అండగా ఉంటామని భరోసా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కాకినాడ జిల్లా వేట్ల పాలెం గ్రామంలో శనివారం మధ్యాహ్నం జరిగిన భారీ పేలుడులో 18 మంది చనిపోయారు. మరి కొందరి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. మరో 20 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదం స్థానిక సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ అనే బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగింది. ఈ పేలుడు శబ్దం దాదాపు 5 కిలోమీటర్ల వరకు వినిపించడంతో ప్రజలు భయభ్రాంతులయ్యారు. పేలుడు ప్రభావంతో సమీప ఇంటి విండోలు పగిలిపోయాయి. పాఠశాల భవనాల స్లాబ్స్ మీద పగుళ్లు ఏర్పడినట్లు ప్రజలు తెలిపారు. మరోవైపు, పేలుడు కారణంగా చనిపోయిన కొందరు బాధితుల శరీర భాగాలు దూర ప్రాంతాల్లో విసిరేసినట్టు పడిపోయాయి. మధ్యాహ్నం 2 గంటల సమయంలో జరిగిన ఈ పేలుడు కారణంగా సమీప ప్రాంతాలు ప్రజలు తీవ్ర ఆందోళనలకు గురయ్యారు. బాణా సంచాతయారీ కేంద్రంలో దాదాపు 40 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది రోజువారీ మహిళా కార్మికులే అధికంగా ఉన్నారు. పేలుడు వలన సంబంవించిన మంటలకు 18 మంది చనిపోవడమే కాకుండా దాదాపు అందరికీ శరీరం చాలా వరకు కాలిపోయింది. మంటల బాధలకు బాధితులు ఆర్తనాధాలతో ఆ ప్రాంతం మంతా తీవ్ర విచారంలో మునిగిపోయింది. ప్రాథమిక సమాచారం మేరకు 18 మంది చనిపోయినట్టు అధికారులు చెబుతున్నప్పటికీ , రాత్రి గంటల సమయానికి మరో నలుగురు చనిపోయారని స్థానికులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో గాయపడిన వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. 90 శాతానికి పైగా శరీరం కాలిపోయిన వారు కూడా ఉన్నారు. వీరందరినీ ఆస్పత్రికి తరలించారు. కాకినాడ తదితర ప్రాంతాల నుంచి వైద్యులు అధిక సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు.

**పోలీస్ మరియు సహాయక చర్యలు :** అగ్నిమాపక వాహనాలు, పోలీసులు, రెస్క్యూ టీంలు సంఘటన స్థలానికి వెనువెంటనే చేరుకున్నాయి. కొందరు సెర్చ్ కోసం డ్రోన్లను ఉపయోగించారు, మంటలను అదుపులోకి తీసుకోవడానికి చర్యలు తీసుకున్నారు. బాధితులను ఆసుపత్రికి తరలించడం, శరీరాలను గుర్తు పట్టే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, సహాయక చర్యల గురుంచి అధికారులని వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హోమ్ మంత్రి వంగలపూడి అనిత వెంటనే ఘటనాస్థలానికి వెళ్లి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఇతర



రాష్ట్ర ప్రముఖ నేతలు, ఇతర మంత్రులు కూడా బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అందించే సహాయాన్ని అమలు చేయాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.

**ప్రమాదానికి కారణం :** ప్రస్తుతం ఘటనకు స్పష్టమైన కారణం తెలియలేదు. అది ఒక చిన్న అగ్నిప్రమాదమై పెద్ద పేలుడు గా మారిందా, లేదా ఇతర కారణాలు ఉన్నాయా అనే విషయం ప్రాథమిక విచారణలో ఉన్నది. ప్రభుత్వం భద్రతా ప్రమాణాల ఉల్లంఘనలుంటే వాటి కోసం విచారణ చేయాలని తెలిపారు.


FORM IV

**Statement about ownership and other particulars about Newspaper " NEETI DINAPATRIKA SURYA" to be published in the first issue every year after the last day of February**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Warangal Karimnagar, Nalgonda and Ananthapur |
| 2. Periodicity of its publication | : | Daily (M) |
| 3. Printer's Name | : | NUKARAPU PADMAJA |
| (a) Nationality | : | INDIAN |
| (b) Printed At | : | SPR Publications Pvt. Ltd., Surya Soudha, Plot No. 185, M.C.H No. 258/1/185, Siddi Vinayaka Nagar, Opp: High-tech City, Near Ayyappa Society, Madhapur, Hyderabad - 500081. |
| 4. Publisher's Name | : | NUKARAPU PADMAJA |
| (a) Nationality | : | INDIAN |
| (b) Address | : | SPR Publications Pvt. Ltd., Surya Soudha, Plot No. 185, M.C.H No. 258/1/185, Siddi Vinayaka Nagar, Opp: High-tech City, Near Ayyappa Society, Madhapur, Hyderabad - 500081 |
| 5. Editor's Name | : | NUKARAPU PADMAJA |
| (a) Nationality | : | INDIAN |
| (b) Address | : | SPR Publications Pvt. Ltd., Surya Soudha, Plot No. 185, M.C.H No. 258/1/185, Siddi Vinayaka Nagar, Opp: High-tech City, Near Ayyappa Society, Madhapur, Hyderabad - 500081. |
| 6. Names and Address of Individuals who own the News Papers and partners or Shareholders holding more than one percent of the total capital. | : | 1.NUKARAPU PADMAJA, PLOT NO.185, M.C.H.NO.258/1/185, SIDDIVINAYAKA NAGAR, Near YSR Statue, Ayyaappa Society, MADHAPUR, HYD-500081. SPR Publications Pvt. Ltd., 2. NUKARAPU GRISHMA PLOT NO.185, M.C.H.NO.258/1/185, SIDDIVINAYAKA NAGAR, Near YSR Statue, Ayyaappa Society, MADHAPUR, HYD-500081. SPR Publications Pvt. Ltd., |

I, NUKARAPU PADMAJA, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

sd/-
**NUKARAPU PADMAJA**
Publisher.

Date: 01-03-2026


# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకం

● వేగవంతంగా ఎలాంటి అవరోధాలు లేకుండా రైతుల నుండికొనాలి ● ఖరీఫ్ రబీ ధాన్యం కొనుగోలుపై ప్రాంతీయ సమీక్షా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్



తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ : రైతుల నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా ఎలాంటి అవరోధాలు లేకుండా జరగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. శనివారం ఉదయం స్థానిక తిరుపతి కలెక్టరేట్ లోని వి సి హాల్ నందు ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాలు, ఆహార వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కే.ఎం.ఎస్ 2025 ఖరీఫ్ రబీ ధాన్యం కొనుగోలు కార్యక్రమంపై పౌర సరఫరాల కమిషనర్ సోరబ్ గౌర్, పౌర సరఫరాల సంస్థ ఎం.డి. డిల్లీ రావు, సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు, తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల జాయింట్ కలెక్టర్ లు ఆర్.గోవిందరావు, ఎం.వెంకటేశ్వరులు, ఎ.రాజేంద్రన్ లతో కలసి ప్రాంతీయ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, రైతులు పండించిన ప్రతి గింజకు న్యాయమైన ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని, బాధ్యతారహితంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కే.ఎం.ఎస్ 2025 ఖరీఫ్‌రబీ ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి ) కింద చెల్లింపులు సమయానికి వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కొనుగోలు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తగిన మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, గన్నీ సంచులు, తాగునీటి సౌకర్యం, నీడ వసతి, రైతులకు కూర్చునే ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా టోకెన్ విధానం ద్వారా సమయపాలనతో సేవలు అందించాలని తెలిపారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా రైతుల నుండి సేకరణ జరగాలని మంత్రి స్పష్టం చేశారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ గ్రీవెన్స్ మెకానిజం ఏర్పాటు చేయాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. మిల్లర్లతో సమన్వయం బలోపేతం చేసి ధాన్యం నిల్వ, రవాణా మిల్లింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గిడ్డంగుల సామర్థ్యాన్ని సమీక్షించి అవసరమైన చోట తాత్కాలిక నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో ఖరీఫ్ రబీ సీజన్లలో అంచనా ఉత్పత్తి, కొనుగోలు లక్ష్యాలు, ఇప్పటివరకు సాధించిన ప్రగతి, మిగిలిన లక్ష్యాలపై సమీక్షించారు. ప్రతి జిల్లాలో రోజువారీగా ప్రగతి నివేదికలు సమర్పించాలని పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. పౌర సరఫరాల కమిషనర్ సోరబ్ గౌర్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల పనితీరును డిజిటల్ మానిటరింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. రైతుల వివరాలు, కొనుగోలు పరిమాణం, చెల్లింపుల స్థితి వంటి అంశాలను రియల్ టైమ్‌లో సమీక్షించే విధంగా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని ఎక్కడైనా సమస్యలు తలెత్తితే తక్షణ చర్యలు తీసుకునేలా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు.

# నాంపల్లి కోర్టుకి సీఎం రేవంత్‌రెడ్డి..?



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్‌లోని నాంపల్లి మనోరంజన్ ప్రజా ప్రతినిధుల కోర్టుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. గతంలో నమోదైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన, కోవిడ్ నిబంధనల ఉల్లంఘన కేసుల విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి ఎదుట ఆయన కోర్టులో హాజరై విచారణను ఎదుర్కొన్నారు.

**హుజూర్‌నగర్ ఉప ఎన్నికల కేసు..**

2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా, అప్పటి ఎంపీలైన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరపున భారీ ర్యాలీ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ర్యాలీలో సుమారు 40 కార్లు, డీజే సౌండ్ సిస్టమ్‌లతో ప్రచారం నిర్వహించారని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. వారు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఎన్నికల అధికారులు తెలిపారు.

**కోవిడ్ నిబంధనల ఉల్లంఘన తీరోపణలు..**

ఇక 2021లో కరోనా మహమ్మారి సమయంలో తెలంగాణ ప్రభుత్వం విధించిన కోవిడ్ నిబంధనలను పాటించకుండా ఓ పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్నారని కూడా రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. కోవిడ్ సమయంలో ప్రజా సమావేశాలపై పరిమితులు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**ఎన్నికల సంఘం ఫిర్యాదుతో కేసులు నమోదు..**

ఈ రెండు ఘటనలకు సంబంధించి ఎన్నికల సంఘం అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన, కోవిడ్ మార్గదర్శకాలు పాటించకపోవడం వంటి అంశాలపై కేసులు నమోదు చేశారు.

**కోర్టులో విచారణకు హాజరు..**

ఈ కేసుల విచారణలో భాగంగా నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. కోర్టు విచారణలో తదుపరి విచారణ తేదీని నిర్ణయించే అవకాశం ఉంది. కేసుల విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో రాజకీయంగా కూడా ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది.

**రాజకీయ ప్రాధాన్యం..**

ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి కోర్టుకు హాజరుకావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయంలో జరిగిన ప్రచారం, కోవిడ్ సమయంలో జరిగిన సమావేశాలకు సంబంధించి చట్టపరమైన ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

# హోంశాఖను ఓవైసీ బ్రదర్స్‌కు తాకట్టు పెట్టారు

● బీజేపీపై కక్ష సాధింపు

● సీఎం రేవంత్‌పై ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధ్వజం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిందని బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి భద్రత లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఓడించి రమణారెడ్డి గెలవడం కాంగ్రెస్ కేడర్ జీర్ణించుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేఎల్పీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయకుండా బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం కక్ష సాధింపు కాదా అని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. కామారెడ్డి, బాన్సువాడ, నాగర్‌కర్నూర్‌లో జరిగిన దాడికి సీఎం రేవంత్‌రెడ్డినే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుందని తెలిపారు. ఎమ్మెల్యే రమణారెడ్డిని పరామర్శించడానికే బీజేపీ నాయకులు వస్తుంటే.. హౌస్ అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. ఆరు గ్యారెంటీలకు కాంగ్రెస్ సర్కార్ ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని ప్రశ్నించారు.

ఓవైసీ బ్రదర్స్ చెప్పినట్లుగా డ్రామాలు..

ఇచ్చిన హామీలను అమలు చేయనప్పుడు అధికారంలో ఉండే అర్హత కాంగ్రెస్‌కు లేదని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. హోంశాఖను సీఎం రేవంత్‌రెడ్డి ఓవైసీ బ్రదర్స్‌కు తాకట్టు పెట్టారని ఆరోపించారు. బాన్సువాడలో ఓవైసీ బ్రదర్స్ చెప్పినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం డ్రామాలు ఆడిందని దుయ్యబట్టారు. హిందూ యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిని ఎందుకు రిమాండ్‌కు పంపలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. 13 మంది ఆర్ఎస్ఎస్ వాళ్లని అరెస్టు చేసి రిమాండ్‌కి పంపడం దారుణమని అన్నారు. రైతు బీమాను అమలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అసెంబ్లీలో రైతుల కోసం కొట్లాడతామని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

# మఠం పీఠాన్ని సందర్శించిన

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు శారదా పీఠంను శనివారం సందర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సంస్థపై ఖాళీ చేయించడం మరియు కూల్చివేత చర్యలు చేపట్టబోతుందన్న వార్తల నేపథ్యంలో ఆయన ఈ సందర్శన చేశారు. ఈ సందర్శనలో స్థానిక బీజేపీ కార్యకర్తలు కూడా పాల్గొని పీఠానికి ఐక్యతాభావాన్ని వ్యక్తం చేశారు. మీడియాతో మాట్లాడిన ఆయన ఇది సాధారణ సంస్థ కాదని, ఇది ఒక మఠం --- పవిత్రమైన పీఠమని అన్నారు. ఇక్కడ విద్యార్థులకు వేద విద్య బోధించబడుతుందని, పవిత్ర అధ్యయనాలు చురుకుగా కొనసాగుతున్నాయని, రోజువారీ అన్నదానం నిర్వహించబడుతోందని తెలిపారు. ఇది సమాజానికి భక్తి, సంప్రదాయం ద్వారా ఆధ్యాత్మిక సాంస్కృతికంగా సేవలందిస్తున్న పవిత్ర కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. ఇలాంటి గౌరవనీయమైన హిందూ ధార్మిక సంస్థ చుట్టూ కొన్ని చర్యల వల్ల అనవసర ఆందోళన నెలకొనడం అత్యంత దురదృష్టకరమని ఆయన తెలిపారు. ఉదయం నుంచే బీజేపీ కార్యకర్తలు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో కలిసి మఠం పీఠాన్ని సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా సమీక్షించి శాంతి నెలకొనేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఈ పవిత్ర ప్రదేశంలో ఎటువంటి అంతరాయం, విభేదాలు లేదా అనవసర ఉద్రిక్తతలు చోటుచేసుకోకూడదని స్పష్టం చేశామని అన్నారు. అందరూ తమ బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వర్తిస్తూ, ధార్మిక సంస్థల గౌరవం మరియు పవిత్రతను కాపాడేందుకు ఐక్యంగా నిలిచారని తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వం నుంచి వివరణ వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో ఎటువంటి జోక్యం ఉండదని స్పష్టంగా తెలిపినందుకు సంతృప్తి వ్యక్తం చేస్తూ ఆ నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. భారతదేశం హిందూ సంస్కృతికి పునాది వేసుకున్న దేశమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య మరియు లౌకిక వ్యవస్థలో ఉన్నప్పటికీ, ప్రజల భావోద్వేగాల పట్ల ప్రభుత్వాలు సున్నితంగా వ్యవహరించాలి, వారి గాఢ విశ్వాసాలను దెబ్బతీయగల చర్యలను నివారించాలన్నారు. ఈ వివేకపూర్వక నిర్ణయం తీసుకున్నందుకు ప్రభుత్వాన్ని ఆయన స్వాగతించారు. అదే సమయంలో పీఠాలు, మఠాలు, దేవాలయాలు వంటి మన సామూహిక విశ్వాసం మరియు సంప్రదాయాలపై నిలిచిన ధార్మిక సంస్థల వ్యవహారాల్లో అనవసర జోక్యం ఉండకూడదని పునరుద్ఘాటించారు. చివరగా, ధార్మిక సంస్థల గౌరవం, వారసత్వం శాంతిని కాపాడేందుకు బీజేపీ కార్యకర్తలు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని ఆయన తెలిపారు.

# ఇది మీ ప్రభుత్వం.. మీ కష్టసుఖాల్లో తోడుంటాం

● మదీనా బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా
● 44 కుటుంబాల్లో ఒక్కొక్కరికీ రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేత ● కోకాపేటలోని శారదాపీఠం భూముల అంశంపైనా సీఎం ఆరా !! ● కాకినాడ పేలుడు ఘటనపైనా సీఎం దిగ్భ్రాంతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గతేడాది నవంబర్ 17న సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన 44 మంది హైదరాబాద్ వాసుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించింది. శనివారం నాడు రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా బాధితుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను పంపిణీ చేశారు. అలాగే, ప్రమాదంలో గాయపడిన ఒక సర్వైవర్‌కు రూ.3 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. మీ కష్టాల్లో తోడుంటాం : ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సాధారణంగా దేశం వెలుపల జరిగే ప్రమాదాలకు రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారం అందించవు. కానీ ఈ ప్రమాదం ఎంతటి విషాదకరమైనదో గుర్తించి బాధితుల కుటుంబాల పరిస్థితిని చూసి రాష్ట్ర కేబినెట్ ప్రత్యేకంగా ఈ సాయం చేయడానికి నిర్ణయం తీసుకుందని సీఎం తెలిపారు. ఆపద సమయంలో ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందనే భరోసా కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశ్యమని ఇది మీ ప్రభుత్వం, మీ కష్టసుఖాల్లో తోడుంటుందని హామీ ఇచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే తాను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను మదీనాకు పంపినట్లు సీఎం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎంఓ ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, నాంపల్లి




ఎమ్మెల్యే మహమ్మద్ మజిద్ హుస్సేన్, హజ్ కమిటీ ఛైర్మన్ ఖుస్రో పాషా తదితరులు పాల్గొన్నారు.

**కోకాపేటలోని శారదాపీఠం భూముల అంశంపై సీఎం తీరా**

ముఖ్యంగా కోకాపేటలోని శారదాపీఠం భూముల అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ఈ మేరకు శనివారం నాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. 99 రోజుల కార్యచరణ ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భూములు పీఠానికే కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జలమండలికి చేసిన కేటాయింపులు రద్దు చేశారు. సరైన సమాచారం ఇవ్వలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసి వివరాలు ఇవ్వాలని పీఠం ప్రతినిధులకు సూచించారు. ఇదిలా ఉంటే.. తెలంగాణలో విశాఖ శ్రీశారదా పీఠానికి 2019లో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ పరిధిలో సుమారు రెండున్నర ఎకరాల భూమిని కేటాయించింది. విలువైన ప్రభుత్వ భూమిని కేవలం రూపాయికే కట్టబెట్టడంపై ఆ సమయంలో చర్చలు నడిచాయి. ఈ భూమి కేటాయింపు పీఠం యొక్క ఆధ్యాత్మికసాంస్కృతిక కార్యక్రమాల నిమిత్తం జరిగిందని.. ఇది వారి వినతి మేరకు జరిగిన నిర్ణయమని నివేదికలు చెబుతున్నాయి.

**కాకినాడ పేలుడు ఘటనపై దిగ్భ్రాంతి**

అనంతరం కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో చోటుచేసుకున్న పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. పేలుడు ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 21 మంది కార్మికులు చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. గాయపడిన కార్మికులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.




## నాంపల్లి కోర్టుకి సీఎం రేవంత్‌రెడ్డి..?



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్‌లోని నాంపల్లి మనోరంజన్ ప్రజా ప్రతినిధుల కోర్టుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. గతంలో నమోదైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన, కోవిడ్ నిబంధనల ఉల్లంఘన కేసుల విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి ఎదుట ఆయన కోర్టులో హాజరై విచారణను ఎదుర్కొన్నారు.

**హుజూర్‌నగర్ ఉప ఎన్నికల కేసు..**

2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా, అప్పటి ఎంపీలైన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరఫున భారీ ర్యాలీ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ర్యాలీలో సుమారు 40 కార్లు, డీజే సౌండ్ సిస్టమ్‌లతో ప్రచారం నిర్వహించారని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. వారు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఎన్నికల అధికారులు తెలిపారు.

**కోవిడ్ నిబంధనల ఉల్లంఘన తీరోపణలు..**

ఇక 2021లో కరోనా మహమ్మారి సమయంలో తెలంగాణ ప్రభుత్వం విధించిన కోవిడ్ నిబంధనలను పాటించకుండా ఓ పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్నారని కూడా రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. కోవిడ్ సమయంలో ప్రజా సమావేశాలపై పరిమితులు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**ఎన్నికల సంఘం ఫిర్యాదుతో కేసులు నమోదు..**

ఈ రెండు ఘటనలకు సంబంధించి ఎన్నికల సంఘం అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన, కోవిడ్ మార్గదర్శకాలు పాటించకపోవడం వంటి అంశాలపై కేసులు నమోదు చేశారు.

**కోర్టులో విచారణకు హాజరు..**

ఈ కేసుల విచారణలో భాగంగా నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. కోర్టు విచారణలో తదుపరి విచారణ తేదీని నిర్ణయించే అవకాశం ఉంది. కేసుల విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో రాజకీయంగా కూడా ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది.

**రాజకీయ ప్రాధాన్యం..**

ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి కోర్టుకు హాజరుకావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయంలో జరిగిన ప్రచారం, కోవిడ్ సమయంలో జరిగిన సమావేశాలకు సంబంధించి చట్టపరమైన ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

# భూదాన్ భూములు వివాదంపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన

● భూదాన్ భూములు వ్యవహారంలో..కార్యకర్తలు సంయమనం పాటించాలి ● అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా జిల్లా కలెక్టర్‌ను ఆదేశించాం ● అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి ప్రభుత్వం అండగా ఉంటుంది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భూదాన్ భూముల వ్యవహారంలో జరుగుతున్న ప్రచారం పట్ల ఆవేశానికి లోనుకాకుండా కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలని కోరుతున్నాను. ఈ విషయంలో దుష్ప్రచారం చేస్తున్న కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు, సోషల్ మీడియా వ్యక్తుల పై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు. పేదల పట్ల మన నిబద్ధత, మానవీయ కోణం రేపటి నాడు స్పష్టమయ్యాక వాళ్లు కూడా ప్రభుత్వ చర్యను సమర్థించాల్సిన పరిస్థితి వస్తుంది. భూదాన్ భూముల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారధ్యం లో గూడు ఇచ్చే బాధ్యత నాది. పేదల సంఘం ముసుగులో విలువైన ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అన్యాక్రాంతం చేసి, పేదలను అడ్డు పెట్టుకుని సొమ్ము చేసుకుంటుంటే బాధ్యత గల ప్రభుత్వంగా చూస్తూ ఊరుకోదు. అక్రమార్కుల పై చర్యల విషయంలో ఎంత కఠినంగా ఉంటామో, పేదల విషయంలో అంతే మానవీయంగా ఉంటాం. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వంలో ఏ పేదవాడికి అన్యాయం జరగదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టింది, గృహ ప్రవేశాలు చేయించే బాధ్యత నేను తీసుకుంటాను. అక్రమార్కుల చేతిలో మోసపోయి, హక్కు లేని భూమిలో, కబ్జాదారుల్లాగా బతకాల్సిన ఖర్మ పేదలకు లేదు. గత ఆరేడేళ్లుగా భూదాన్ భూముల్లో కనీస సదుపాయాలు లేని దుర్భర పరిస్థితుల్లో పేదలు బతుకుతున్నారు. కరెంట్, డ్రైనేజీ, తాగేందుకు కనీసం మంచినీటి వసతి, సరైన రోడ్లు కూడా లేని దుస్థితి అక్కడ ఉంది. కొందరు కబ్జాదారుల చర్యలతో అన్యాక్రాంతమైనందువల్ల అక్కడ కనీస సదుపాయాలు కూడా కల్పించలేని పరిస్థితి ప్రభుత్వానికి ఉంది. ఈ ప్రభుత్వంలో పేదలు ఇంత దుర్భర బతుకులు బతకాల్సిన అవసరం లేదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి, సకల సౌకర్యాలతో, మీ ఇంటిపై మీకు సంపూర్ణ హక్కులతో, ఆత్మగౌరవంతో బతికేలా మీ తరఫున నేను ఉన్నానని భరోసా ఇస్తున్నాను. దోపిడీదారులు, భూకబ్జాదారుల మాటలకు లోనై ఆందోళన చెందవద్దు అని పేదలకు పిలుపునిస్తున్నాను.

.... సోషల్ మీడియా వార్తలపై పోలీస్ పిర్యాదులు వద్దని కార్యకర్తలను కోరుతున్నాను. భూదాన్ భూముల అక్రమార్కులు పై ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుంది. పేదల సంఘం పేరుతో భూ దందాను ఉపేక్షించం.

**పేదల వెరిఫికేషన్ వేగంగా సాగుతోంది.**

నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో నేను పేదలకు చేసిన సేవ జిల్లా ప్రజానీకానికి తెలుసు. కమ్యూనిస్ట్ పార్టీలకు నా నిబద్ధత తెలుసు. పేదల సంఘం పేరుతో సాగుతున్న భూదందా పై కమ్యూనిస్ట్ పార్టీలు కూడా ఖండించారు. వాస్తవాలు కప్పి పుచ్చి అక్రమార్కులకు వంత పాడిన వారి గూర్చి ప్రజలకు తెలుసు. కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సోషల్ మీడియా వార్తలపై పట్టించుకోవాల్సిన అవసరం లేదు. పేదల సంఘం చేతిలో మోస పోయిన పేదలకు మానవీయ కోణంలో ప్రభుత్వం అండగా ఉంటుంది. భూదాన్ భూముల అక్రమాల పై ప్రభుత్వం విచారణ సాగుతుంది. పేదల ముసుగులో ఓ సంఘం చేసిన దోపిడి పై వచ్చిన పిర్యాదులు ఆధారంగా విచారణ సాగుతుంది. విచారణ పూర్తయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సంయమనం పాటించాలి. యూట్యూబ్ జర్నలిస్ట్ లపై పోలీస్ పిర్యాదులు వద్దు. విచారణ పూర్తయ్యాక నిజాలు వెలుగులోకి వస్తాయని, వాస్తవాలు తెలిసి ఆ జర్నలిస్ట్ లు పశ్చాత్తాప పడతారు. దుష్ప్రచారం చేసే ప్రతిపక్ష నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ధ్యేయంగా, పేదల సంక్షేమమే ప్రాధాన్యంగా పని చేశాను. ఇకపై అంతే నిబద్ధతతో ప్రజలకు సేవ చేస్తాను. కలెక్టరేట్ పక్కనే ప్రభుత్వ స్థలంలో అమాయక పేదలకు నకిలీ పట్టాలు ఇచ్చి.. వారితో గుడిసెలు వేయించి పేదల సంఘం పేరుతో లక్షలు రూపాయలు వసూళ్లు చేసి చుట్టు పక్కల ప్రైవేట్ స్థలాల వారిపై దౌర్జన్యం చేస్తుంటే ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంది. దీనిని రాజకీయ దుమారంగా మార్చి పబ్బం గడుపుకోవాలని కొందరు చూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టే ప్రభుత్వానికి వెలుగుమట్ల బాధితులకు ఇళ్లు కట్టించి ఇవ్వడం భారమా!? వెలుగుమట్ల భూదాన్ భూములు ఆక్రమణలో పేదల సంఘం చేసిన మోసాలు బయటకు రాకుండా ప్రతిపక్ష పార్టీల సహకారంతో సోషల్ మీడియాలో ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేశారు. వాస్తవాలు కమ్యూనిస్ట్ పార్టీలకు తెలుసు కాబట్టే పేదల సంఘం దురాగతాలు వారు కూడా ఖండించారు. భూదాన్ భూములకు నకిలీ పట్టాలు ఇచ్చి పేదలతో గుడిసెలు వేయించి తీరా వారి అక్రమం బయటపడితే.. పేదల వద్ద లక్షలు రూపాయలు వసూళ్లు చేసిన ముఠాపై ప్రభుత్వం ఉదారంగా ఉండాలా ?చట్ట ప్రకారం చర్యలు తీసుకోకపోతే ఇదే అలుసుగా ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం అవ్వవా? అని ప్రజలే ఆలోచన చేయాలి. భూదాన్ భూములు వ్యవహారంలో అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశాను. పేదల గుర్తింపు వెరిఫికేషన్ ప్రక్రియ వేగంగా సాగుతుంది. ఇళ్ళు లేని పేదల గుర్తింపు పూర్తవగానే వారికి ఇళ్ల నిర్మాణం చేసేందుకు పది ఎకరాల ప్రభుత్వ స్థలం సిద్ధం చేయాలని కలెక్టర్ కు సూచించాను.

**ఖమ్మం లో పేదల కాలనీలకు పునాదులు మావే.**

నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి పాటుపడుతూ ఖమ్మం నగరంలో పలు కాలనీలు రామన్నపేట దానవాయి గూడెం ధంసలాపురం రమణగుట్ట లో వేలాది పేదలకు ఇళ్ళు ఇళ్ల స్థలాలు ఇచ్చిన మాకు.. వెలుగుమట్ల భూదాన్ భూముల్లో గుడిసెలు వేసిన వారు ఎంత మాత్రం భారం కాదు .పేదల సంఘం ముఠాకు రెక్కల కష్టం దారబోసి మోస పోయిన పేదలకు మానవీయ కోణంలో వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు బాధ్యత గల ప్రజా ప్రతినిధిగా చెప్పడం నా నిబద్ధతకు నిదర్శనం. పేదల సంఘం పేరుతో ఓ సంఘం చేసిన అరాచకం పై కమ్యూనిస్ట్ పార్టీలు వాస్తవాలు మాట్లాడారు. బాధ్యత లేని ప్రతిపక్ష బీ.ఆర్.ఎస్ మాత్రం పేదలను మోసం చేసిన వారిని కాపాడేలా హంగామా చేయడం రాజకీయ దిగజారుడుతనం.

## హోంశాఖను ఓవైసీ బ్రదర్స్‌కు తాకట్టు పెట్టారు

● బీజేపీపై కక్ష సాధింపు
● సీఎం రేవంత్‌పై ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధ్వజం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిందని బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి భద్రత లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఓడించి రమణారెడ్డి గెలవడం కాంగ్రెస్ కేడర్ జీర్ణించుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేఎల్పీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయకుండా బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం కక్ష సాధింపు కాదా అని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. కామారెడ్డి, బాన్సువాడ, నాగర్‌కర్నూర్‌లో జరిగిన దాడికి సీఎం రేవంత్‌రెడ్డినే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుందని తెలిపారు. ఎమ్మెల్యే రమణారెడ్డిని పరామర్శించడానికే బీజేపీ నాయకులు వస్తుంటే.. హౌస్ అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. ఆరు గ్యారెంటీలకు కాంగ్రెస్ సర్కార్ ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని ప్రశ్నించారు.

ఓవైసీ బ్రదర్స్ చెప్పినట్లుగా డ్రామాలు..

ఇచ్చిన హామీలను అమలు చేయనప్పుడు అధికారంలో ఉండే అర్హత కాంగ్రెస్‌కు లేదని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. హోంశాఖను సీఎం రేవంత్‌రెడ్డి ఓవైసీ బ్రదర్స్‌కు తాకట్టు పెట్టారని ఆరోపించారు. బాన్సువాడలో ఓవైసీ బ్రదర్స్ చెప్పినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం డ్రామాలు ఆడిందని దుయ్యబట్టారు. హిందూ యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిని ఎందుకు రిమాండ్‌కు పంపలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. 13 మంది ఆర్ఎస్ఎస్ వాళ్లని అరెస్టు చేసి రిమాండ్‌కి పంపడం దారుణమని అన్నారు. రైతు బీమాను అమలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అసెంబ్లీలో రైతుల కోసం కొట్లాడతామని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.



# వేట్లపాలెంలో విస్ఫోటనం

● బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు ● ఘటనా స్థలంలో 18 మంది మృతి ● పేలుడు ప్రభావానికి తునాతునకలైన శరీర భాగాలు ● 20 మందికి తీవ్రగాయాలు నలుగురి పరిస్థితి ప్రమాదకరం ● ఘటనా స్థలిని సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ● బాధిత కుటుంబాలకు పరామర్శ - అండగా ఉంటామని భరోసా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కాకినాడ జిల్లా వేట్ల పాలెం గ్రామంలో శనివారం మధ్యాహ్నం జరిగిన భారీ పేలుడులో 18 మంది చనిపోయారు. మరి కొందరి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. మరో 20 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదం స్థానిక సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ అనే బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగింది. ఈ పేలుడు శబ్దం దాదాపు 5 కిలోమీటర్ల వరకు వినిపించడంతో ప్రజలు భయభ్రాంతులయ్యారు. పేలుడు ప్రభావంతో సమీప ఇంటి విండోలు పగిలిపోయాయి. పాఠశాల భవనాల స్లాబ్స్ మీద పగుళ్లు ఏర్పడినట్లు ప్రజలు తెలిపారు. మరోవైపు, పేలుడు కారణంగా చనిపోయిన కొందరు బాధితుల శరీర భాగాలు దూర ప్రాంతాల్లో విసిరేసినట్టు పడిపోయాయి. మధ్యాహ్నం 2 గంటల సమయంలో జరిగిన ఈ పేలుడు కారణంగా సమీప ప్రాంతాలు ప్రజలు తీవ్ర ఆందోళనలకు గురయ్యారు. బాణా సంచాతయారీ కేంద్రంలో దాదాపు 40 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది రోజువారీ మహిళా కార్మికులే అధికంగా ఉన్నారు. పేలుడు వలన సంబంవించిన మంటలకు 18 మంది చనిపోవడమే కాకుండా దాదాపు అందరికీ శరీరం చాలా వరకు కాలిపోయింది. మంటల బాధలకు బాధితులు ఆర్తనాధాలతో ఆ ప్రాంతం మంతా తీవ్ర విచారంలో మునిగిపోయింది. ప్రాథమిక సమాచారం మేరకు 18 మంది చనిపోయినట్టు అధికారులు చెబుతున్నప్పటికీ , రాత్రి గంటల సమయానికి మరో నలుగురు చనిపోయారని స్థానికులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో గాయపడిన వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. 90 శాతానికి పైగా శరీరం కాలిపోయిన వారు కూడా ఉన్నారు. వీరందరినీ ఆస్పత్రికి తరలించారు. కాకినాడ తదితర ప్రాంతాల నుంచి వైద్యులు అధిక సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు.

**పోలీస్ మరియు సహాయక చర్యలు :** అగ్నిమాపక వాహనాలు, పోలీసులు, రెస్క్యూ టీంలు సంఘటన స్థలానికి వెనువెంటనే చేరుకున్నాయి. కొందరు సెర్చ్ కోసం డ్రోన్లను ఉపయోగించారు, మంటలను అదుపులోకి తీసుకోవడానికి చర్యలు తీసుకున్నారు. బాధితులను ఆసుపత్రికి తరలించడం, శరీరాలను గుర్తు పట్టే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, సహాయక చర్యల గురుంచి అధికారులని వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హోమ్ మంత్రి వంగలపూడి అనిత వెంటనే ఘటనాస్థలానికి వెళ్లి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఇతర



రాష్ట్ర ప్రముఖ నేతలు, ఇతర మంత్రులు కూడా బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అందించే సహాయాన్ని అమలు చేయాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.

**ప్రమాదానికి కారణం :** ప్రస్తుతం ఘటనకు స్పష్టమైన కారణం తెలియలేదు. అది ఒక చిన్న అగ్నిప్రమాదమై పెద్ద పేలుడు గా మారిందా, లేదా ఇతర కారణాలు ఉన్నాయా అనే విషయం ప్రాథమిక విచారణలో ఉన్నది. ప్రభుత్వం భద్రతా ప్రమాణాల ఉల్లంఘనలుంటే వాటి కోసం విచారణ చేయాలని తెలిపారు.

## మఠం పీఠాన్ని సందర్శించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు శారదా పీఠంను శనివారం సందర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సంస్థపై ఖాళీ చేయించడం మరియు కూల్చివేత చర్యలు చేపట్టబోతుందన్న వార్తల నేపథ్యంలో ఆయన ఈ సందర్శన చేశారు. ఈ సందర్శనలో స్థానిక బీజేపీ కార్యకర్తలు కూడా పాల్గొని పీఠానికి ఐక్యతాభావాన్ని వ్యక్తం చేశారు. మీడియాతో మాట్లాడిన ఆయన ఇది సాధారణ సంస్థ కాదని, ఇది ఒక మఠం --- పవిత్రమైన పీఠమని అన్నారు. ఇక్కడ విద్యార్థులకు వేద విద్య బోధించబడుతుందని, పవిత్ర అధ్యయనాలు చురుకుగా కొనసాగుతున్నాయని, రోజువారీ అన్నదానం నిర్వహించబడుతోందని తెలిపారు. ఇది సమాజానికి భక్తి, సంప్రదాయం ద్వారా ఆధ్యాత్మిక సాంస్కృతికంగా సేవలందిస్తున్న పవిత్ర కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. ఇలాంటి గౌరవనీయమైన హిందూ ధార్మిక సంస్థ చుట్టూ కొన్ని చర్యల వల్ల అనవసర ఆందోళన నెలకొనడం అత్యంత దురదృష్టకరమని ఆయన తెలిపారు. ఉదయం నుంచే బీజేపీ కార్యకర్తలు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో కలిసి మఠం పీఠాన్ని సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా సమీక్షించి శాంతి నెలకొనేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఈ పవిత్ర ప్రదేశంలో ఎటువంటి అంతరాయం, విభేదాలు లేదా అనవసర ఉద్రిక్తతలు చోటుచేసుకోకూడదని స్పష్టం చేశామని అన్నారు. అందరూ తమ బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వర్తిస్తూ, ధార్మిక సంస్థల గౌరవం మరియు పవిత్రతను కాపాడేందుకు ఐక్యంగా నిలిచారని తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వం నుంచి వివరణ వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో ఎటువంటి జోక్యం ఉండదని స్పష్టంగా తెలిపినందుకు సంతృప్తి వ్యక్తం చేస్తూ ఆ నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. భారతదేశం హిందూ సంస్కృతికి పునాది వేసుకున్న దేశమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య మరియు లౌకిక వ్యవస్థలో ఉన్నప్పటికీ, ప్రజల భావోద్వేగాల పట్ల ప్రభుత్వాలు సున్నితంగా వ్యవహరించాలి, వారి గాఢ విశ్వాసాలను దెబ్బతీయగల చర్యలను నివారించాలన్నారు. ఈ వివేకపూర్వక నిర్ణయం తీసుకున్నందుకు ప్రభుత్వాన్ని ఆయన స్వాగతించారు. అదే సమయంలో పీఠాలు, మఠాలు, దేవాలయాలు వంటి మన సామూహిక విశ్వాసం మరియు సంప్రదాయాలపై నిలిచిన ధార్మిక సంస్థల వ్యవహారాల్లో అనవసర జోక్యం ఉండకూడదని పునరుద్ఘాటించారు. చివరగా, ధార్మిక సంస్థల గౌరవం, వారసత్వం శాంతిని కాపాడేందుకు బీజేపీ కార్యకర్తలు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని ఆయన తెలిపారు.


FORM IV

**Statement about ownership and other particulars about Newspaper " NEETI DINAPATRIKA SURYA" to be published in the first issue every year after the last day of February**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Warangal Karimnagar, Nalgonda and Ananthapur |
| 2. Periodicity of its publication | : | Daily (M) |
| 3. Printer's Name | : | NUKARAPU PADMAJA |
| (a) Nationality | : | INDIAN |
| (b) Printed At | : | SPR Publications Pvt. Ltd., D.NO. 6-4-27, DCMS GODOWN, BACKSIDE WATER TANK, AMBEDKAR NAGAR, KARIMNAGAR - 505 001, |
| 4. Publisher's Name | : | NUKARAPU PADMAJA |
| (a) Nationality | : | INDIAN |
| (b) Address | : | SPR Publications Pvt. Ltd., Surya Soudha, Plot No. 185, M.C.H No. 258/1/185, Siddi Vinayaka Nagar, Opp: High-tech City, Near Ayyappa Society, Madhapur, Hyderabad - 500081 |
| 5. Editor's Name | : | NUKARAPU PADMAJA |
| (a) Nationality | : | INDIAN |
| (b) Address | : | SPR Publications Pvt. Ltd., Surya Soudha, Plot No. 185, M.C.H No. 258/1/185, Siddi Vinayaka Nagar, Opp: High-tech City, Near Ayyappa Society, Madhapur, Hyderabad - 500081. |
| 6. Names and Address of Individuals who own the News Papers and partners or Shareholders holding more than one percent of the total capital. | : | 1.NUKARAPU PADMAJA, PLOT NO.185, M.C.H.NO.258/1/185, SIDDIVINAYAKA NAGAR, Near YSR Statue, Ayyaappa Society, MADHAPUR, HYD-500081. SPR Publications Pvt. Ltd., 2. NUKARAPU GRISHMA PLOT NO.185, M.C.H.NO.258/1/185, SIDDIVINAYAKA NAGAR, Near YSR Statue, Ayyaappa Society, MADHAPUR, HYD-500081. SPR Publications Pvt. Ltd., |

I, NUKARAPU PADMAJA, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

sd/-
**NUKARAPU PADMAJA**
Publisher.

Date: 01-03-2026


# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకం

● వేగవంతంగా ఎలాంటి అవరోధాలు లేకుండా రైతుల నుండికొనాలి ● ఖరీఫ్ రబీ ధాన్యం కొనుగోలుపై ప్రాంతీయ సమీక్షా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్



తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ : రైతుల నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా ఎలాంటి అవరోధాలు లేకుండా జరగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. శనివారం ఉదయం స్థానిక తిరుపతి కలెక్టరేట్ లోని వి సి హాల్ నందు ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాలు, ఆహార వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కే.ఎం.ఎస్ 2025 ఖరీఫ్ రబీ ధాన్యం కొనుగోలు కార్యక్రమంపై పౌర సరఫరాల కమిషనర్ సౌరబ్ గౌర్, పౌర సరఫరాల సంస్థ ఎం.డి. ఢిల్లీ రావు, సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు, తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల జాయింట్ కలెక్టర్ లు ఆర్.గోవిందరావు, ఎం.వెంకటేశ్వరులు, ఎ.రాజేంద్రన్ లతో కలసి ప్రాంతీయ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, రైతులు పండించిన ప్రతి గింజకు న్యాయమైన ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని, బాధ్యతారహితంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కే.ఎం.ఎస్ 2025 ఖరీఫ్‌రబీ ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి ) కింద చెల్లింపులు సమయానికి వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కొనుగోలు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తగిన మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, గన్నీ సంచులు, తాగునీటి సౌకర్యం, నీడ వసతి, రైతులకు కూర్చునే ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా టోకెన్ విధానం ద్వారా సమయపాలనతో సేవలు అందించాలని తెలిపారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా రైతుల నుండి సేకరణ జరగాలని మంత్రి స్పష్టం చేశారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ గ్రీవెన్స్ మెకానిజం ఏర్పాటు చేయాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. మిల్లర్లతో సమన్వయం బలోపేతం చేసి ధాన్యం నిల్వ, రవాణా మిల్లింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గిడ్డంగుల సామర్థ్యాన్ని సమీక్షించి అవసరమైన చోట తాత్కాలిక నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో ఖరీఫ్ రబీ సీజన్లలో అంచనా ఉత్పత్తి, కొనుగోలు లక్ష్యాలు, ఇప్పటివరకు సాధించిన ప్రగతి, మిగిలిన లక్ష్యాలపై సమీక్షించారు. ప్రతి జిల్లాలో రోజువారీగా ప్రగతి నివేదికలు సమర్పించాలని పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. పౌర సరఫరాల కమిషనర్ సౌరబ్ గౌర్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల పనితీరును డిజిటల్ మానిటరింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. రైతుల వివరాలు, కొనుగోలు పరిమాణం, చెల్లింపుల స్థితి వంటి అంశాలను రియల్ టైమ్‌లో సమీక్షించే విధంగా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని ఎక్కడైనా సమస్యలు తలెత్తితే తక్షణ చర్యలు తీసుకునేలా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు.




## మా కుమారుడి వివాహానికి రండి

**డిప్యూటీ సీఎంకు మంత్రి కొండా సురేఖ ఆహ్వానం**



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః మార్చి 5వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న తన కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివాహ ఆహ్వాన పత్రికను మంత్రి కి అందజేసి కార్యక్రమానికి విచ్చేయాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ వారికి శుభాకాంక్షలు తెలియజేసారు.

## సీనియారిటీకే ప్రాధాన్యత

- ఐఏఎస్‌ల బదిలీల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్కు
- పైరవీలకు చెక్... నాటి సర్కారులో లాబీయింగ్‌కే ప్రాధాన్యత
- కలెక్టర్ పోస్టు.. ఐఏఎస్‌ల డ్రీమ్ మరి...
- కలెక్టర్‌గా పనిచేసిన వారికే సీఎస్‌గా చాన్స్!



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 'ఎలాంటి పైరవీలు, లాబీయింగ్ లేకుండా.. సీనియార్టీ ప్రకారం ప్రతి ఒక్క ఐఏఎస్‌నూ కలెక్టర్‌గా నియమిస్తున్నాం. అక్కడ సమర్థవంతంగా పనిచేసిన అధికారులకు హెచ్‌ఓడీగా బాధ్యతలు అప్పగిస్తాం. అక్కడ కూడా ప్రభుత్వ ప్రయారిటీలకు అనుగుణంగా పని చేస్తే.. వారిని వివిధ శాఖలకు సెక్రెటరీలుగా అపాయింట్ చేస్తాం' అని సీఎం రేవంత్ రెడ్డి తన సన్నిహితుల వద్ద చెప్పినట్లు తెలిసింది. తాజాగా చేపట్టిన ఐఏఎస్ అధికారుల బదిలీల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. తాజా ట్రాన్స్ ఫర్స్‌లో 2019 బ్యాచ్‌కు చెందిన ఆరుగురు ఐఏఎస్‌లను వివిధ జిల్లాలకు కలెక్టర్లుగా నియమించారు. అంతకుముందు సదరు ఐఏఎస్‌లు అదనపు కలెక్టర్లు, ప్రాజెక్టు డైరెక్టర్లుగా పనిచేశారు. దీంతో ఆ తర్వాత బ్యాచ్‌లకు చెందిన ఐఏఎస్‌లు సైతం త్వరలోనే తమకు కూడా కలెక్టర్లుగా పనిచేసే అవకాశం వస్తుందనే ధీమాలో ఉన్నారు.

**కలెక్టర్ పోస్టు.. ఐఏఎస్‌ల డ్రీమ్**

ప్రతి ఐఏఎస్ అధికారి తన కెరీర్‌లో జిల్లా కలెక్టర్‌గా పనిచేయాలని డ్రీమ్ పెట్టుకుంటారు. ఎందుకంటే కలెక్టర్ ఆ జిల్లాకు బాస్. ఆయన కనుసన్నల్లోనే ప్రతి ప్రభుత్వ కార్యక్రమం జరుగుతుంది. జిల్లా పాలనా యంత్రాంగం మొత్తం ఆయన ఆధీనంలో పనిచేస్తుంటుంది. దీంతో ఐఏఎస్‌లు కలెక్టర్‌గా పనిచేసేందుకు పోటీ పడుతుంటారు. సర్వీసులోకి వచ్చిన రెండు, మూడేళ్ల నుంచే ఆ పోస్టులో కూర్చునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుంటారు.

**నీటి సర్కారులో లాబీయింగ్‌కు ప్రయారిటీ**

బీఆర్ఎస్ హయాంలో కలెక్టర్‌గా పనిచేయాలంటే సమర్థతతో సంబంధం లేకుండా పైరవీలు, లాబీయింగ్ చేసిన ఐఏఎస్‌లకే ప్రయారిటీ ఇచ్చే వారనే విమర్శలు ఐఏఎస్ వర్గాల్లో ఉన్నాయి. 'గత సర్కారులో కేవలం లాబీయింగ్ చేసిన అధికారులకే కలెక్టర్లుగా పనిచేసే అవకాశం వచ్చేది. పాలనలో ఎంత సమర్థవంతంగా పనిచేసినా.. పట్టించుకునే వారు కాదు. దీంతో కొందరికి కలెక్టర్లుగా పనిచేసే అదృష్టం దక్కలేదు' అని ఓ సీనియర్ ఐఏఎస్ నాటి సర్కారులో ఎదుర్కొన్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత సర్కారులో మాత్రం అందుకు విరుద్ధంగా సీనియార్టీ ప్రకారం ఐఏఎస్‌లు అందరినీ కలెక్టర్‌గా అపాయింట్ చేయడం శుభపరిణామం అని ఐఏఎస్ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. 'విజయేంద్ర బోయి కి ఐఏఎస్‌గా 2006లో ప్రమోషన్ వచ్చింది. సమర్థురాలైన అధికారిగా ఆమెకు పేరు ఉంది. కానీ, కేసీఆర్ హయాంలో ఆమెను కలెక్టర్‌గా నియమించలేదు. ఆమె కంటే జూనియర్లు, నాన్ ఐఏఎస్‌లను కలెక్టర్లుగా అపాయింట్ చేశారు. కానీ, రేవంత్ సర్కారులో మాత్రం ఆమెను మహబూబ్ నగర్ కలెక్టర్‌గా నియమించారు. తాజాగా జరిగిన బదిలీల్లో ఆమె పనితీరును చూసి ఎస్సీ రెసిడెన్షియల్ స్కూల్స్, ఎస్సీ శాఖకు కమిషనర్‌గా నియమించారు' అని ఓ ఐఏఎస్ అధికారి వివరించారు.

**కలెక్టర్‌గా పనిచేసిన వారికే సీఎస్‌గా చాన్స్!**

ప్రతి ఐఏఎస్ తన కెరీర్ చివరలో చీఫ్ సెక్రెటరీగా పనిచేసి రిటైర్డ్ కావాలని ఆశపడుతుంటారు. అయితే, ప్రభుత్వ పాలనా వ్యవహారాలను పర్యవేక్షించాలంటే సదరు ఐఏఎస్‌కు కలెక్టర్ గా పనిచేసిన అనుభవం ఉందా? లేదా? అని చూస్తుంటారు. ఎందుకంటే కలెక్టర్‌గా పనిచేసిన అనుభవమున్న అధికారికి ప్రభుత్వ స్కీమ్స్ అమలు, విపత్తుల నిర్వహణ ఎలా చేయాలో ఫీల్డ్ అనుభవం ఉంటుంది. దీంతో సీఎస్ హోదాలో ఉన్న అధికారి పాలనా యంత్రాంగాన్ని సులువుగా మానిటరింగ్, గైడెన్స్ చేస్తుంటారు.

## వేట్లపాలెంలో భారీ విస్ఫోటనం

- ఉప ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి
- బాధితులకు అండ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కాకినాడ జిల్లా వేట్లపాలెం గ్రామంలోని బాణాసంచా పరిశ్రమలో చోటు చేసుకున్న భారీ విస్ఫోటనంలో పలువురు మృతి చెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాం తికి గురయ్యానని ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ అన్నరు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆ కుటుంబాలకి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ దురదృష్టకర ఘటన గురించి తెలియగానే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నాను. కలెక్టర్, ఎస్పీ ఘటన స్థలంలో ఉండి పరిస్థితిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించే ఏర్పాట్లు చేశారు. బాణాసంచా తయారీ పరిశ్రమ నుంచి ఇంకా పేలుళ్లు వస్తున్నాయని అధికారులు తెలిపారు. పేలుళ్లకు కారణాలపై విచారణ చేస్తున్నారు. బాణాసంచా పరిశ్రమలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి భద్రత చర్యలను తనిఖీ చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించడమైనది. పరిసర గ్రామాలకు పొగ అలుముకున్న క్రమంలో ఆయా గ్రామాల ప్రజలకి ధైర్యం చెప్పి, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశాను. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్, కాకినాడ ఎంపీ శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ లను ఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షణ చేపట్టి బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పాలని దిశానిర్దేశం చేయడమైనదని తెలిపారు.

## జడ్జి కుర్చీలో మహిళ ఉంటే న్యాయం మరింత పరిపూర్ణం

- నల్లకోటుతోనే నాకు నిర్ణయాధికార శక్తి వచ్చింది
- మహిళా న్యాయవాదుల సంక్షేమం, భద్రత ప్రభుత్వం బాధ్యత
- మహిళా న్యాయవాదుల సదస్సులో మంత్రి సీతక్క




తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ఖైరతాబాద్‌లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ లో శనివారం నాడు ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కన్వెన్షన్‌కు భారీగా మహిళా అడ్వకేట్లు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, న్యాయ దేవత రూపం మహిళది అయినప్పటికీ న్యాయ వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం ఇంకా తక్కువగానే ఉందని అన్నారు. జడ్జి కుర్చీలో మహిళలు ఎక్కువగా ఉంటే న్యాయం మరింత పరిపూర్ణంగా, సమగ్రంగా అమలవుతుందని పేర్కొన్నారు. తాను కూడా నల్లకోటు ధరించి న్యాయవాదిగా పని చేసి కష్టాలను అధిగమించానని, కుల బలం, ధన బలం, వారసత్వం లేకపోయినా కష్టాన్ని నమ్ముకొని ఈరోజు మంత్రిగా ఎదిగానని తెలిపారు. ప్రస్తుతం నిర్ణయాధికారంలో భాగస్వామిగా ఉన్నానని, డిసిషన్ మేకింగ్‌లో మహిళలు ముందుండాలని ఆకాంక్షించారు. కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ, తల్లి, చెల్లి, ఇల్లాలిగా పాత్రలు పోషిస్తూ న్యాయం కోసం పోరాడుతున్న మహిళా లాయర్ల సేవలు ప్రశంసనీయం అని అన్నారు. మహిళలు తరతరాల వివక్ష సంకెళ్లను తెంచుకొని ఆకాశాన్నీ, అంతరిక్షాన్నీ చీల్చుకుంటూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రతిపాదించిన సమానత్వ సూత్రాలు ప్రతి రంగంలో అమలుకావాల్సిన అవసరం ఉందన్నారు. 1989లో జస్టిస్ ఎం. ఫాతీమా బీవీ ని సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తిగా నియమించడం చారిత్రాత్మక ఘట్టమని గుర్తుచేశారు. అయితే ఆమె నియామకాన్ని కూడా రాజకీయం చేశారని వాపోయారు. ఆమె అర్హతలు టాలెంట్ ను గుర్తించకుండా కులము మతము అంటగట్టి తక్కువ చేసే ప్రయత్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయ శాస్త్రాన్ని అభ్యసిస్తున్న వారిలో మహిళలు 30 శాతానికి మించి ఉన్నప్పటికీ, అడ్వకేట్ ప్రాక్టీస్ చేస్తున్న మహిళల సంఖ్య అందులో సగం కూడా ఉండటం లేదని తెలిపారు. మహిళా న్యాయవాదుల భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చట్టపరమైన రక్షణ అవసరమని, ఉన్నత న్యాయస్థానాలు, బార్ కౌన్సిళ్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకాల్లో మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని పేర్కొన్నారు. ఆదిశలో న్యాయవాద సంఘాలు సమగ్రంగా చర్చించి విధాన పత్రాన్ని అందజేస్తే ప్రభుత్వంతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. మహిళా సాధికారతే సమాజ పురోగతికి పునాది అని స్పష్టం చేస్తూ, మహిళలు నాయకత్వ స్థానాలను అధిరోహించే వాతావరణం సృష్టించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్‌కు ఆమె అభినందనలు తెలిపారు. మహిళా న్యాయవాదుల పోరాటం న్యాయం కోసం, వారి స్వరం సమానత్వం కోసం, వారి నాయకత్వం సమాజ ప్రగతికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు.

## బాధితులకు అండగా ప్రభుత్వం

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్**



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : కాకినాడ జిల్లాలోని వేట్లపాలెంలో జరిగిన పటాకుల తయారీ కేంద్రంలో పేలుడు ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన కళ్యాణ్ ఆదేశాల మేరకు మంత్రి కందుల దుర్గేష్, కాకినాడ ఎంపీ టంగెల్ల ఉదయ శ్రీనివాస్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పేలుడు ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని అధికారులు కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి, సహాయక చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ ఘటన ఎంతో హృదయ విదారకమని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. మృతదేహాలను చూసి తనకు ఎంతో బాధ కలిగిందని ఆయన తెలిపారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టాలని, భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## అభివృద్ధిలో భాగస్వామ్యంకండి

- నిర్మాణ రంగం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకం
- ప్రభుత్వంతో కలిసి పనిచే స్తే మెరుగైన ఫలితాలు
- బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సదస్సులో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి వెన్నెముక రోడ్లు, వంతెనలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, గృహ నిర్మాణం తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధి అని, బిల్డర్స్, కాంట్రాక్టర్స్ ఈ అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా - 4వ నేషనల్ మేనేజింగ్ కమిటీ (యం.సి) , జనరల్ కౌన్సిల్ (జి.సి) - 2026 రెండు రోజుల సమావేశాలు శంషాబాద్ ఎయిర్ పోర్టు రోడ్డు లో గల పద్మజా పామ్ గ్రోవ్స్ కన్వెన్షన్ లో శనివారం ఆరంభమయ్యాయి. ఈ సమావేశాల్లో భాగంగా బిల్డర్స్ డే వేడుకతో పాటు ఎగ్జిబిషన్ ను నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ "మారుమూల గ్రామాల్లో రోడ్ల నుంచి భారీ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం వరకూ బిల్డర్లు కాంట్రాక్టర్లు ఎదుర్కొనే సవాళ్లు, సమస్యలకు నేను ప్రత్యక్ష సాక్షిని, మీ సమస్యలను పరిష్కరించడానికి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది" అని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి ఉన్న బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా దాదాపు 8 దశాబ్దాలుగా ఉందని కాంట్రాక్టర్స్‌కి, ప్రభుత్వానికి మధ్య ఈ సంస్థ గొప్ప వారధిగా పనిచేస్తోందని కొనియాడారు. ఈ సమావేశం ద్వారా మీరు లేవనెత్తే అన్ని అంశాలపై సానుకూలంగా స్పందింస్తామని ప్రభుత్వం తరపున హామీ ఇస్తున్నానన్నారు.

**రోడ్లు బాగుంటేనే పెట్టుబడులు : మంత్రి కోమటిరెడ్డి**

ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ రోడ్లు బాగుంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ఇప్పటికే ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నిర్మాణ రంగం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకమని, ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బిల్డర్స్‌కు పిలుపునిచ్చారు. 'ప్రభుత్వాలు ప్రణాళికలు వేస్తాయి. బడ్జెట్లు కేటాయిస్తాయి. ప్రాజెక్టులు ప్రకటిస్తాయి. కానీ ఆ ప్రణాళికలకు ప్రాణం పోసేది మీరు. మీరు వేసే రోడ్లు ప్రజల ప్రయాణాన్ని సులభం చేస్తాయి. మీరు నిర్మించే వంతెనలు దూరాలను తగ్గిస్తాయి. మీరు కట్టే భవనాలు సేవలకు నిలయాలు అవుతాయి. అందుకే నిర్మాణ రంగం అంటే నాకు కేవలం కాంట్రాక్ట్ కాదు - అది రాష్ట్ర నిర్మాణం. అభివృద్ధికి ప్రధాన పునాది మౌలిక వసతులే. రోడ్లు బలంగా ఉంటేనే పెట్టుబడులు, పరిశ్రమలు వస్తాయి. అందుకే మేము రోడ్లు ఓ భవనాల రంగంలో భారీగా పనులు చేపట్టాం. ప్రస్తుతం దాదాపు ఒక లక్ష కోట్ల రూపాయల విలువైన హైబ్రిడ్ అన్యుటీ మోడల్(హ్యామ్)ప్రాజెక్టులు, రీజినల్ రింగ్ రోడ్, నేషనల్ హైవేల విస్తరణ, స్టేట్ హైవేలు, ఫ్లైఓవర్లు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు - ప్రతి ప్రాంతంలో పనులు వేగంగా జరుగుతున్నాయి. ప్రత్యేకంగా రీజినల్ రింగ్ రోడ్ తెలంగాణ భవిష్యత్తును మార్చే ప్రాజెక్ట్. ఇది హైదరాబాద్ చుట్టూ ట్రాఫిక్ భారాన్ని తగ్గించడమే కాదు, చుట్టుపక్కల జిల్లాల్లో కొత్త అభివృద్ధి మార్గాలను తెరుస్తుంది. ఇది ఆర్థిక కారిడార్లకు దారి తీస్తుంది' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో , బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు రాజేంద్ర సింగ్ కంబో, ఐ.ఎఫ్. ఏ.డబ్ల్యు.పి.సి.ఏ బోర్డ్ మెంబర్ ఎస్.యన్. రెడ్డి , బి.ఎ.ఐ జాతీయ ఉపాధ్యక్షులు డి.వి.యన్ రెడ్డి ,బి.ఏ.ఐ నల్గొండ సెంటర్ హోస్ట్ ప్రతినిధులతో పాటు ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ ఎస్.క్రిష్ణారావు, బి.ఏ.ఐ మాజీ చైర్మన్ బి.సీనయ్య పాల్గొన్నారు.

## టన్నుకు రూ. 21546 చేరుకున్న పామాయిల్ గెలల ధర

- 15024 మంది రైతులకు రూ. 2 కోట్ల మేర అదనపు లబ్ధి
- ఆధునిక యంత్రాలతో నూనె రికవరీ శాతాన్ని 20.01 కి పెంచగలిగామన్న మంత్రి తుమ్మల



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, రాష్ట్రంలో పంట మార్పిడి ఆవశ్యకత మరియు వంట నూనెలను డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఆయిల్ పామ్ సాగును రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటికి టన్నుకి ఆయిల్ పామ్ గెలల ధర రూ12534 /- ఉండగా ఈ నెల ఆయిల్ పామ్ గెలల ధర రూ21546/- పెరగడం తో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని మంత్రి పేర్కొన్నారు. ఆయిల్ పామ్ రైతులకు అధిక ధరలను అందించి ఆయిల్ పామ్ సాగును లాభ సాటిగా చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్ వారి ప్రోసెసింగ్ మిల్లులలో నూనె రికవరి శాతం మరియు ముడి పామాయిల్ అమ్మకం ధరల ఆధారంగా ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయించడం జరుగుతుంది. అయితే తెలంగాణ ఆయిల్ ఫెడ్ ద్వారా నడపబడుతున్న అప్పరావ్ పేట మరియు అశ్వరావుపేటలోని ఆయిల్ పామ్ కర్మాగారాలలో నూతన టెక్నాలజీతో కొత్త యంత్రాలు ఏర్పాటు చేయడం మరియు ఉన్న యంత్రాలను అధునికరించడం వల్ల ఆయిల్ పామ్ గెలల నుండి వచ్చే నూనె రికవరీ శాతం టన్నుకు 20.01 శాతముకు పెరగడం వల్ల టన్నుకు ఆయిల్ పామ్ గెలల ధర పెరుగుదలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్ణయించబడిన ఆయిల్ పామ్ గెలల ధరను ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇవ్వాల్సిరావడంతో అక్కడ పామ్ ఆయిల్ రైతులకు కూడా ప్రయోజనం చేకూరుతున్నది మంత్రి వివరించారు. రాష్ట్రంలో 1992-93 నుంచి ఇప్పటి వరకు 2.90 లక్షల ఎకరాలను (79,113 రైతులు) ఆయిల్ పామ్ సాగులోకి తీసుకురావడం జరిగిందని, ఈ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి 1,07,400 ఎకరాలలో 33500 మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టరని 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగు కోసం 456 కోట్లు కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు. వచ్చే సంవత్సరంలో మరో రెండు లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని మంత్రి వివరించారు. ప్రస్తుతం 68,600 ఎకరాల నుండి ఆయిల్ పామ్ గెలల ఉత్పత్తి జరుగుతున్నదని అన్నారు. రైతులను ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహించెందుకు ఏకరాకు రూ 50918/- రాయితిని నాలుగు సంవత్సరాల కాలానికి ఇవ్వడం జరుగుతున్నదని, దీర్ఘకాలిక లాభాల నుండి ఆయిల్ పామ్ సాగు కోసం రైతులు పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగు చేయడానికి ముందుకు రావాలని మంత్రి తుమ్మల కోరారు.

## సంక్షేమ పథకాలే పేదలకు ఆసరా

- సుపరిపాలన- ప్రజారోగ్యానికి తొలి ప్రాధాన్యం
- కర్నూలులో స్టేట్ కాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు
- మూడేళ్లలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి
- గత పాలనలో ప్రజలకే కాదు దేవుడికీ ద్రోహం
- విజయనగరం జిల్లా చీపురుపల్లి ప్రజా వేదిక సభలో సీఎం చంద్రబాబు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కాన్సర్ నివారణకు హెచ్ పీవీ వ్యాక్సిన్ సహా అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. భవిష్యత్తులో కాన్సర్ సోకకుండా 15 ఏళ్ల లోపు బాలికలంతా విధిగా హెచ్ పీవీ టీకాలు వేయించుకోవాలని పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం రావి వలసలో హెచ్ పీవీ వ్యాక్సినేషన్ , పేదల సేవల కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం ప్రజా వేదిక సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆడబిడ్డలు సర్వైకల్, బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడకుండా రక్షించేందుకు దేశ వ్యాప్తంగా హెచ్ పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ వల్లే ప్రపంచవ్యాప్తంగా 74 శాతం మరణాలు సంభవిస్తున్నాయి. దేశంలో ఇవి 63 శాతం ఉండగా మన రాష్ట్రంలో 68 శాతంగా ఉన్నాయి. ఏపీలో క్యాన్సర్ కేసులు 2021లో 29,379 నుంచి 2025కి 32,657కు పెరిగాయి. క్యాన్సర్ కేసుల్లో సుమారు 65 శాతం మహిళల్లో నమోదవుతున్నాయి. బ్రెస్ట్, సర్వైకల్ వంటి క్యాన్సర్లు మహిళల్లో అధికంగా ఉంటే, పురుషుల్లో నోటి క్యాన్సర్ ఎక్కువుగా వస్తోంది. సర్వైకల్ క్యాన్సర్ రాష్ట్రంలో ప్రధాన సమస్యగా మారింది. ప్రతీ లక్ష మంది మహిళల్లో 15 నుంచి 20 మంది సర్వైకల్ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఈ వ్యాక్సిన్ కు రూ.4 వేలు ఖర్చువుతుంది. ప్రజారోగ్యం దృష్ట్యా ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. 3.45 లక్షల బాలికల వ్యాక్సినేషన్ కోసం రూ.14.11 కోట్లు వ్యయం చేస్తున్నాం. రాష్ట్రంలో 15 ఏళ్ల లోపు వయసున్న బాలికలు 3,45,377 ఉండగా, విజయనగరం జిల్లాలో 11,989 బాలికలున్నారు. వ్యాక్సినేషన్ కోసం రాష్ట్రంలో 1,645 కోల్డ్ చైన్ పాయింట్లు ఏర్పాటు చేసి 16,912 సిబ్బందిని నియమించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**లక్షలో 18 మంది క్యాన్సర్ బారిన**

ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వైకల్ క్యాన్సర్ కట్టడికి 907090 వ్యూహాన్ని రూపొందించిందని ముఖ్యమంత్రి చెప్పారు. మనదేశంతో పాటు జాంబియా, సౌత్ ఆఫ్రికా, ఇండోనేషియా దేశాల్లో క్యాన్సర్ ఎక్కువగా ఉంటోంది. మన దేశంలో లక్షలో 18 మందికి క్యాన్సర్ సోకుతోంది. క్యాన్సర్ కలుషిత వాతావరణంతో పాటు మన అలవాట్లే దీనికి ప్రధాన కారణం. సర్వైకల్ క్యాన్సర్ నివారణకు 90 శాతం మంది పిల్లలకు వ్యాక్సిన్ ఇవ్వాలి. ఒకసారి డోస్ తీసుకుంటే రక్షణ పొందవచ్చు. ఈ టీకాలు ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆస్పత్రులు ఇతర ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా వేస్తారు, యువిన్ యాప్ ద్వారా ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియను కేంద్రం పర్యవేక్షిస్తోంది. టీకా ఇచ్చాక 30 నిమిషాలు డాక్టర్ల పర్యవేక్షణలో ఉంటారు. దీని వల్ల ప్రమాదం ఉండదు. 15 ఏళ్ల వయసున్న బాలికలంతా ఈ వ్యాక్సిన్ వేసుకునేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

**ప్రజారోగ్యానికి రీాష్ట్రంలో అధిక ప్రాధాన్యత :** రాష్ట్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు విస్తృతంగా జరిపిస్తున్నాం. ఇప్పటివరకు 1.72 కోట్ల మందికి నోటి క్యాన్సర్ స్క్రీనింగ్, 90.39 లక్షల మంది మహిళలకు బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ జరిగింది. నోటి క్యాన్సర్‌కు సంబంధించి 5,07,590 మందిని, బ్రెస్ట్ క్యాన్సర్‌కు సంబంధించి 2,50,897 మంది, సర్వైకల్ క్యాన్సర్‌కు సంబంధించి 3,40,154 మందిని రిఫర్ చేశాం. కర్నూలులో రూ. 50 కోట్లతో స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేస్తున్నాం. గత బడ్జెట్ కంటే 4 శాతం పెంచి ఈ బడ్జెట్ లో వైద్య ఆరోగ్య రంగానికి రూ.19305 కోట్లు కేటాయించాం. రాష్ట్ర బడ్జెట్ లో ఇది 6 శాతంగా ఉండటం ప్రజారోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వ ప్రాధాన్యతకు నిదర్శనం. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రూ.2.5 లక్షల వరకు అందరికీ ఉచిత వైద్య సేవలు అందిస్తున్నాం. రూ.25 లక్షల వరకూ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందించేలా ఈ పాలసీ రూపకల్పన జరిగింది. ప్రజారోగ్యం కోసం సంజీవని ప్రాజెక్టు తెస్తున్నాం. త్వరలో వైద్య సలహాల కోసం ఏఐ డాక్టర్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నాం. క్రిమిసంహారక మందులతో పండించిన ఆహారం తీసుకుని క్యాన్సర్ బారిన పడుతున్నాం. అలాగే ప్రతి ఒక్కరూ మితాహారం తీసుకుంటే ఆరోగ్యం బాగుంటుంది. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీని తీర్చిదిద్దాలనే ది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**పింఛనుతో పేదల జీవితాల్లో వెలుగులు**

20 నెలలుగా ఒకటో తేదీన నేను స్వయంగా పింఛన్ల పంపిణీలో పాల్గొంటున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 62,76,322 మందికి పింఛన్లు ఇస్తుండగా, నెలకు రూ.2,726 కోట్ల మేర ఖర్చు చేస్తున్నాం. ఏడాదికి ఈ పథకం కోసం రూ. 33 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. గత ప్రభుత్వంలో ఒక నెల పింఛను తీసుకోకపోతే నిలిపి వేసేవారు. కూటమి అధికారంలోకి వచ్చాక పేదలకు అండగా ఉండాలన్న లక్ష్యంతో మూడు నెలలదీ కలిపి ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించాం. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళితే ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో పరిస్థితి అధ్వానంగా ఉంది. కనీసం నవ్వడానికి వీలు లేదు. ఇళ్లలో ఎవరూ సురక్షితంగా ఉండలేకపోయారు. రౌడీయిజం పరాకాష్టకు చేరింది. నాపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారు. అయినా నేను కుంగిపోలేదు. ప్రజల కోసమే పనిచేస్తున్నాను. మిత్రుడు పవన్ కల్యాణ్ రాష్ట్రం కోసం అండగా నిలబడ్డారు. వెంటిలేటర్ పై ఉన్న మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కేంద్రం ఆక్సిజన్ అందిస్తోంది. ప్రజలు ఎన్డీఏను గెలిపించడంతో ఢిల్లీలో కూడా మన పరపతి పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు.

**సమపాళ్లలో అభివృద్ధి, సంక్షేమం :** ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశాం. ఆడబిడ్డల కోసం కోసం స్త్రీ శక్తి తీసుకొచ్చాం. ఇప్పటి వరకూ 47 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు చేశారంటే అదీ ఆడబిడ్డల సంక్షేమంపై మన ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ కింద రెండు విడతల్లో రూ.6,310 కోట్లు ఇచ్చాం. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. గత ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టూ భర్తీ చేయలేదు. విద్యపై అసలు దృష్టే పెట్టలేదు. జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రంలో చిన్న పిల్లల సంఖ్య తగ్గుతోంది. జనాభానే మన దేశ సంపద. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు పెట్టి పేదల ఆకలి తీర్చాం. ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారందరినీ ఆదుకునేందుకే పీ4 విధానం తీసుకొచ్చాం. పీ4 ద్వారా భవిష్యత్‌లో మంచి ఫలితాలు వస్తాయి. మేము అధికారంలోకి వస్తూనే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశాం. గత ప్రభుత్వంలో భూములు రికార్డులు తారుమారు చేశారు. అడిగిన భూములు ఇవ్వకపోతే 22ఏ కింద పెట్టేశారు. డిసెంబర్ లోగా అన్ని భూములు సర్వే చేస్తాం అని ముఖ్యమంత్రి తెలిపారు.

**దేవుడికి ద్రోహం చేశారు :** గత పాలకులు తిరుమల వేంకటేశ్వర స్వామికే అపచారం తలపెట్టారు. స్వామి ప్రతిష్టను దెబ్బతీయాలని చూశారు. కెమికల్స్ తో లడ్డూ తయారు చేసి స్వామికి నైవేద్యంగా పెట్టారు. ప్రజలకే కాదు దేవుడికి కూడా ద్రోహం చేయాలని చూశారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
డివిజన్ - 31, GHMC, 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.07/E.E.30/GHMC/2025-26, తేది: 27-02-2026
పని పేరు: డివిజన్ 31, KZ, GHMC క్రింద వివిధ సివిల్ ఇంజనీరింగ్ పనులు. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 13.50 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం : 28-02-2026 ఉ॥ 11.00 గం॥లకు మరియు బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 04-03-2026 ఉ॥ 11.00 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ - 31, GHMC, 5వ అంతస్తు, అబిడ్స్ పార్కిగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ నందు చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-31, GHMC
DIPR.RO.No.16200-PP/CL/Advt/1/2025-26 , Dt: 28-02-2026

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## దూసుకుపోతున్న భారత ఆర్థిక వ్యవస్థ

భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో ఆశాజనకమైన వృద్ధిని కనబరుస్తూ దూసుకుపోతోంది. అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు జరిగిన చివరి త్రైమాసికంలో భారత స్థూల జాతీయోత్పత్తి 7.8 శాతం వృద్ధిని నమోదు చేయడం దేశ ఆర్థిక శక్తికి నిదర్శనంగా నిలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అనేక అభివృద్ధి చెందిన దేశాలు ఆర్థిక మందగమనాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో భారతదేశం ఈ స్థాయి వృద్ధిని సాధించడం అంతర్జాతీయ ఆర్థికవేత్తలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గత కొన్ని త్రైమాసికాల్లో ప్రభుత్వం తీసుకున్న కఠినమైన నిర్ణయాలు, మౌలిక సదుపాయాల కల్పనపై పెట్టిన పెట్టుబడులు ఈ విజయానికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. దేశవ్యాప్తంగా తయారీ రంగం ఈ వృద్ధిలో కీలక పాత్ర పోషించింది, పారిశ్రామిక ఉత్పత్తి పెరగడం వల్ల ఉపాధి అవకాశాలు మెరుగుపడటమే కాకుండా ఎగుమతులు కూడా గణనీయంగా పెరిగాయి. నిర్మాణ రంగం కూడా ఊపందుకుని కొత్త ప్రాజెక్టుల ద్వారా ఆర్థిక వ్యవస్థకు బలాన్ని చేకూర్చింది. ప్రజల కొనుగోలు శక్తి పెరగడం, పండగ సీజన్లలో వినియోగం అత్యధికంగా ఉండటం వల్ల సేవారంగం కూడా అద్భుతమైన పనితీరును కనబరిచింది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా డిమాండ్ పెరగడం వల్ల చిరు వ్యాపారాల నుండి పెద్ద పరిశ్రమల వరకు అందరికీ మేలు చేకూరింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలు, పారిశ్రామికవేత్తలకు కల్పిస్తున్న రాయితీలు తయారీ రంగాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నాయి. వ్యవసాయ రంగం కూడా ఆశించిన స్థాయిలో రాణించడం ఆర్థిక వ్యవస్థకు అదనపు బలాన్ని ఇచ్చింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు భారతదేశం వైపు మళ్లడం, దేశీయంగా స్టార్టప్ సంస్కృతి పెరగడం వల్ల నూతన ఆవిష్కరణలు పుట్టుకొస్తున్నాయి. బ్యాంకింగ్ వ్యవస్థ బలోపేతం కావడం, మొండి బకాయిలు తగ్గడం వల్ల రుణాలు ఇచ్చే ప్రక్రియ సులభతరమై వ్యాపార విస్తరణకు తోడ్పడింది.

వచ్చే ఆర్థిక సంవత్సరాల్లో కూడా భారతదేశం ఇదే వేగాన్ని కొనసాగిస్తుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ వంటి సంస్థలు అంచనా వేస్తున్నాయి. ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచుతూనే వృద్ధిని సాధించడం అనేది ఒక సవాలుతో కూడుకున్న పని అయినప్పటికీ, రిజర్వ్ బ్యాంక్ తీసుకున్న సమయానుకూల నిర్ణయాలు ఇందుకు సహకరించాయి. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ పటిష్టం కావడం వల్ల పన్ను వసూళ్లు పెరిగాయి, తద్వారా ప్రభుత్వం సంక్షేమ పథకాలకు, అభివృద్ధి పనులకు ఎక్కువ నిధులు వెచ్చించగలుగుతోంది. ఈ 7.8 శాతం వృద్ధి రేటు భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మరోసారి నిరూపించింది. ప్రపంచ ఆర్థిక వేదికపై భారతదేశం తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటున్న తరుణంలో ఈ వృద్ధి రేటు గణాంకాలు పెట్టుబడిదారుల్లో గొప్ప నమ్మకాన్ని నింపుతున్నాయి. మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం చేస్తున్న భారీ వ్యయం వల్ల రవాణా, విద్యుత్, సమాచార రంగాలు మెరుగుపడి వ్యాపార నిర్వహణ ఖర్చులు తగ్గుతున్నాయి. గతి శక్తి వంటి పథకాల ద్వారా వివిధ మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయం పెరిగి ప్రాజెక్టులు వేగంగా పూర్తవుతున్నాయి, తద్వారా దేశం ఆర్థికంగా మరింత శక్తివంతంగా మారుతోంది.

ప్రస్తుత వృద్ధిలో తయారీ రంగం వాటా పెరుగుతుండటం వల్ల విదేశీ కంపెనీలు తమ ఉత్పత్తి కేంద్రాలను భారతదేశానికి తరలిస్తున్నాయి. ఇది కేవలం నగరాలకే పరిమితం కాకుండా ద్వితీయ శ్రేణి పట్టణాలకు కూడా విస్తరించడం వల్ల ప్రాంతీయ అసమానతలు తగ్గుతున్నాయి. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా యువతకు ఉపాధి కల్పించడం, అంకుర పరిశ్రమలకు ప్రోత్సాహం అందించడం వల్ల దేశం కేవలం సేవలపైనే కాకుండా ఉత్పత్తిపై కూడా దృష్టి సారిస్తోంది. ముందున్న రోజుల్లో ఈ 7.8 శాతం వృద్ధిని స్థిరంగా కొనసాగించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలి. వాతావరణ మార్పులు, అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు వంటి సవాళు ఎదురైనప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ వాటిని తట్టుకుని నిలబడే స్థాయికి చేరుకుంది. ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు, డిజిటల్ విప్లవం వల్ల పారదర్శకత పెరిగి సామాన్యుడికి సైతం ఆర్థిక వృద్ధి ఫలాలు అందుతున్నాయి. భారతదేశం ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగే క్రమంలో ఈ త్రైమాసిక వృద్ధి ఒక కీలక మైలురాయిగా నిలిచిపోతుంది. ప్రపంచ మార్కెట్లో ముడిచమురు ధరల హెచ్చు తగ్గులు, అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలో అంతరాయాలు ఉన్నప్పటికీ భారతదేశం స్థిరమైన వృద్ధిని కనబరచడం విశేషం. ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తుండటంతో రక్షణ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో స్వయం సమృద్ధి పెరుగుతోంది. ఇది కేవలం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడమే కాకుండా, మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకు వస్తోంది. దీనివల్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు పెరిగి రూపాయి విలువ స్థిరీకరణ కు కూడా దోహదపడుతోంది. ముఖ్యంగా ఈ త్రైమాసికంలో ప్రభుత్వం చేపట్టిన పెట్టుబడి వ్యయం వల్ల సిమెంట్, ఉక్కు వంటి భారీ పరిశ్రమలకు డిమాండ్ పెరిగింది. ఇది గొలుసుకట్టు చర్యగా మారి చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు కూడా ఆర్డర్లు పెరిగేలా చేసింది. ఈ పారిశ్రామిక వృద్ధి వల్ల నూతన ఉపాధి అవకాశాలు సృష్టించబడటంతో పాటు, ప్రజల తలసరి ఆదాయం పెరిగి తద్వారా మార్కెట్లో వినియోగం మరింత పెరుగుతోంది. ఆర్థిక వ్యవస్థలో నగదు ప్రవాహం నిలకడగా ఉండటం వల్ల వ్యాపార వర్గాల్లో నూతన ఉత్సాహం కనిపిస్తోంది. సామాజిక కోణంలో చూస్తే ఈ ఆర్థిక వృద్ధి కేవలం గణాంకాలకే పరిమితం కాకుండా అట్టడుగు వర్గాలకు కూడా చేరువవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ చెల్లింపులు పెరగడం, ప్రత్యక్ష నగదు బదిలీ పథకాల వల్ల అవినీతి తగ్గి లబ్ధిదారులకు పూర్తి నిధులు అందుతున్నాయి. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి పట్టణాలకు వలసలను కొంతవరకు అరికడుతోంది. రాబోయే కాలంలో విద్య, నైపుణ్య శిక్షణపై మరింత పెట్టుబడి పెట్టడం ద్వారా భారతదేశం తన మానవ వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకుని ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదగనుంది.

ప్రపంచవ్యాప్తంగా చైనా వంటి పెద్ద ఆర్థిక వ్యవస్థలు మందగమనాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో భారతదేశం ఈ స్థాయి వృద్ధిని సాధించడం అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ఒక ఆశాకిరణంలా మారింది. ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థలో సేవల రంగం దాదాపు 50 శాతానికి పైగా వాటాను కలిగి ఉండగా, ఐటి మరియు సాఫ్ట్‌వేర్ ఎగుమతులు దేశానికి భారీగా ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయి. దీనికి అదనంగా సెమీకండక్టర్ల తయారీ, హరిత ఇంధన వనరుల అభివృద్ధి వంటి భవిష్యత్తు రంగాలపై ప్రభుత్వం పెడుతున్న ప్రత్యేక దృష్టి రాబోయే దశాబ్ద కాలంలో దేశ ప్రగతిని మరో మెట్టు ఎక్కించనుంది. గ్రీన్ హైడ్రోజన్, సౌర విద్యుత్ వంటి రంగాల్లో స్వయం సమృద్ధి సాధించడం వల్ల ఇంధన దిగుమతుల భారం తగ్గి ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్టమవుతుంది. ప్రస్తుత త్రైమాసికంలో కనిపించిన 7.8 శాతం వృద్ధి రేటు కేవలం అంకెలకు సంబంధించిన విజయం మాత్రమే కాదు, ఇది దేశాభివృద్ధి పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకానికి ప్రతిబింబం. రియల్ ఎస్టేట్ రంగం పుంజుకోవడం వల్ల లక్షలాది మంది కార్మికులకు ఉపాధి దొరుకుతోంది, అదేవిధంగా పర్యాటక రంగం కూడా కోవిడ్ అనంతర కాలంలో అద్భుతమైన వృద్ధిని కనబరుస్తోంది. విమానయాన రంగంలో కొత్త విమానాల కొనుగోలు, దేశవ్యాప్తంగా కొత్త విమానాశ్రయాల నిర్మాణం పరోక్షంగా అనేక ఇతర రంగాలకు ఊతం ఇస్తున్నాయి. ఆధునిక సాంకేతికతను వాడుకుంటూ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవడం ద్వారా ప్రపంచ మార్కెట్లో భారతీయ వస్తువుల పోటీతత్వం పెరుగుతోంది.

మొత్తం మీద చెప్పాలంటే, భారతదేశం ఇప్పుడు కేవలం ఒక అభివృద్ధి చెందుతున్న దేశం మాత్రమే కాదు, ప్రపంచ ఆర్థిక యంత్రానికి ఒక కీలకమైన ఇంజిన్‌గా మారుతోంది. ఈ వృద్ధి పథం ఇలాగే కొనసాగితే వచ్చే నాలుగైదు ఏళ్లలో భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడం ఖాయం. స్థిరమైన ప్రభుత్వం, స్పష్టమైన ఆర్థిక విధానాలు, యువత మేధస్సు తోడైతే భారతదేశం అగ్రరాజ్యంగా ఎదిగే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఈ ఆర్థిక విజయాలు సామాన్యుడి జీవన ప్రమాణాలను మెరుగుపరిచి, పేదరికం లేని భారతావని నిర్మాణానికి బాటలు వేస్తాయని ఆశించవచ్చు.

# బెంగాల్ లో బిజెపి జెండా ఎగురుతుందా ?




- మాజిక విప్లవాలకు, సిద్ధాంతపరమైన పోరాటాలకు, ప్రాంతీయ అస్తిత్వానికి వేదిక
- విద్యా, వైద్య రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలచిన వైనం
- మూడు దశాబ్దాల పాటు కమ్యూనిజం నీడలో సాగిన రాష్ట్రం
- సంస్కృతి చుట్టూ అల్లబడిన ఒక భావోద్వేగ రాజకీయ ప్రయాణం
- నేడు తృణమూల్ కాంగ్రెస్ - బిజెపిల మధ్య హోరాహోరీ పోరాటం

తేజస్విని
హైదరాబాద్

భారతదేశ రాజకీయ పటంలో పశ్చిమ బెంగాల్ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు, ఈ రాష్ట్రం సామాజిక విప్లవాలకు, సిద్ధాంతపరమైన పోరాటాలకు, బలమైన ప్రాంతీయ అస్తిత్వానికి వేదికగా నిలిచింది. ఒకప్పుడు కాంగ్రెస్ కోటగా ఉండి, ఆపై మూడు దశాబ్దాల పాటు కమ్యూనిజం నీడలో సాగి, ప్రస్తుతం తృణమూల్ కాంగ్రెస్ మరియు బిజెపిల మధ్య హోరాహోరీ పోరాటానికి కేంద్రబిందువుగా మారింది. బెంగాల్ రాజకీయాలు కేవలం అధికారం కోసం మాత్రమే కాకుండా, అక్కడి మట్టి, మనుషులు, సంస్కృతి చుట్టూ అల్లబడిన ఒక భావోద్వేగ ప్రయాణం.

### భారత జాతీయ కాంగ్రెస్ యుగం



**బిధాన్ చంద్ర రాయ్ :** స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పశ్చిమ బెంగాల్ ఎదుర్కొన్న అనేక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొన్న నాయకుడు బిధాన్ చంద్ర రాయ్. ఆయనను ఆధునిక పశ్చిమ బెంగాల్ నిర్మాతగా గౌరవిస్తారు. దేశ విభజన వల్ల ఏర్పడిన శరణార్థుల సమస్యను పరిష్కరించడంలో, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టడంలో ఆయన కృషి అద్వితీయం. దుర్గాపూర్, కళ్యాణి, బిధాన్ నగర్ వంటి పారిశ్రామిక నగరాల స్థాపన ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవానికి ఆయన పునాదులు వేశారు. ఒక దార్శనికత కలిగిన ముఖ్యమంత్రిగా, బెంగాల్‌ను విద్యా, వైద్య రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిపారు.



**సిద్ధార్థ శంకర్ రాయ్:** 1970ల ప్రారంభంలో బెంగాల్ రాజకీయాల్లో తీవ్రమైన అస్థిరత నెలకొన్న సమయంలో సిద్ధార్థ శంకర్ రాయ్ బాధ్యతలు చేపట్టారు. ఆయన హయాంలో రాష్ట్రంలో నక్సలైట్ ఉద్యమం ఉధృతంగా సాగింది. ఈ ఉద్యమాన్ని అణచివేయడానికి ఆయన కఠినమైన చర్యలు తీసుకున్నారు, ఇది రాజకీయంగా పెద్ద చర్చకు దారితీసింది. 1975లో దేశవ్యాప్తంగా విధించిన అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు ప్రజల్లో అసంతృప్తిని పెంచాయి. క్రమంగా కాంగ్రెస్ పార్టీ సామాన్యులకు దూరమవ్వడం, వామపక్షాలు ప్రజల్లోకి చొచ్చుకుపోవడానికి ఇది ఒక ప్రధాన కారణంగా మారింది.

### వామపక్ష కూటమి (లెఫ్ట్ ఫ్రంట్) యుగం



**జ్యోతి బసు :** 1977లో వామపక్ష కూటమి అధికారంలోకి రావడంతో బెంగాల్ రాజకీయాల్లో ఒక నూతన శకం మొదలైంది. జ్యోతి బసు వరుసగా 23 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసి భారత రాజకీయాల్లో ఒక ధ్రువతారగా నిలిచారు. ఆయన ప్రవేశపెట్టిన ఆపరేషన్ బర్గా (భూసంస్కరణలు) గ్రామీణ బెంగాల్ రూపురేఖలను మార్చివేసింది. కౌలు రైతులకు భూమిపై హక్కులు కల్పించడం ద్వారా కమ్యూనిస్టులు క్షేత్రస్థాయిలో బలమైన ఓటు బ్యాంకును నిర్మించుకున్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి అధికారాన్ని సామాన్యులకు చేరవేయడంలో ఆయన విజయం సాధించారు. జాతీయ రాజకీయాల్లో కూడా ఆయన కీలక పాత్ర పోషించి, ఒక దశలో ప్రధాని పదవికి ఎంపికయ్యే స్థాయికి ఎదిగారు.



**బుద్ధదేవ్ భట్టాచార్య:** 2000 సంవత్సరంలో జ్యోతి బసు నుంచి బాధ్యతలు స్వీకరించిన బుద్ధదేవ్ భట్టాచార్య, కమ్యూనిస్టు సిద్ధాంతాలకు పారిశ్రామికీకరణను జోడించాలని ప్రయత్నించారు. రాష్ట్రాన్ని ఐటి మరియు వాహన తయారీ రంగాల్లో అగ్రగామిగా నిలపాలని ఆయన ఆకాంక్షించారు. అయితే, టాటా సంస్థ కోసంసింగూర్‌లో భూమిని సేకరించడం, నందిగ్రామ్‌లో సెజ్ ఏర్పాటుకు ప్రయత్నించడం ఆయనకు రాజకీయంగా పెద్ద ఎదురుదెబ్బగా మారాయి. రైతుల ఆందోళనలను సరిగ్గా అంచనా వేయలేకపోవడం, పోలీసు చర్యల వల్ల ప్రాణనష్టం జరగడం వామపక్షాల 34 ఏళ్ల సుదీర్ఘ పాలన ముగియడానికి ప్రధాన కారణమైంది.



**తృణమూల్ కాంగ్రెస్ అప్రతిహత ప్రస్థానం:** మమతా బెనర్జీ నాయకత్వం 1998లో కాంగ్రెస్ పార్టీ నుండి విడిపోయి మమతా బెనర్జీ తృణమూల్ కాంగ్రెస్‌నుస్థాపించినప్పుడు, అది కేవలం ఒక కొత్త పార్టీ మాత్రమే కాదు, ఒక కొత్త ఆశగా నిలిచింది. మూడు దశాబ్దాల పాటు కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న బెంగాల్‌లో వారిని ఎదిరించడం సామాన్యమైన విషయం కాదు. మమతా బెనర్జీ వీధుల్లోకి వచ్చి ప్రజల కోసం పోరాటం చేశారు. మా, మాటి, మానుష్ (తల్లి, మట్టి, మనిషి) అనే నినాదం ద్వారా బెంగాలీ ప్రజల ఆత్మగౌరవాన్ని తట్టిలేపారు. సింగూర్ మరియు నందిగ్రామ్ రైతుల భూమి కోసం ఆమె చేసిన 26 రోజుల నిరాహార దీక్ష రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. ఈ పోరాటాలే 2011లో వామపక్షాల సుదీర్ఘ పాలన కు చరమగీతం పాడి, ఆమెను రాష్ట్ర మొదటి మహిళా ముఖ్యమంత్రిగా సింహాసనంపై కూర్చోబెట్టాయి. మమతా బెనర్జీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, సామాజిక మార్పు కోసం అనేక విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టారు. ముఖ్యంగా కన్యాశ్రీ పథకం ద్వారా బాలికల విద్యను ప్రోత్సహించడం, రూపశ్రీ ద్వారా పేద యువతుల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందించడం వంటివి మహిళల్లో ఆమెకు తిరుగులేని ఆదరణను తెచ్చిపెట్టాయి. దువారే సర్కార్ (ప్రజల వద్దకే ప్రభుత్వం) వంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ సేవలను నేరుగా ఇంటి గడపకే చేర్చారు. ఈ సంక్షేమ పథకాలు తృణమూల్ కాంగ్రెస్‌కు ఒక శాశ్వతమైన మరియు నమ్మకమైన ఓటు బ్యాంకును సృష్టించాయి, ఇది ఎన్నికల సమయంలో ప్రతిపక్షాల విమర్శలను తట్టుకుని నిలబడటానికి పార్టీకి కొండంత అండగా మారుతోంది.

ప్రస్తుతం తృణమూల్ కాంగ్రెస్‌లో మమతా బెనర్జీ తర్వాత అంతటి ప్రాధాన్యత కలిగిన నాయకుడిగా అభిషేక్ బెనర్జీ ఎదిగారు. ఆయన పార్టీని ఒక పాత తరం రాజకీయ సంస్థ నుండి ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన వ్యవస్థగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. పార్టీ ప్రచారంలో సోషల్ మీడియా వినియోగం, యువతను రాజకీయాల్లోకి ఆకర్షించడం, క్షేత్రస్థాయిలో పార్టీ కేడర్‌ను క్రమశిక్షణతో నడిపించడం వంటి బాధ్యతలను ఆయన భుజాన వేసుకున్నారు. తృణమూలే నవజోవర్ (తృణమూల్‌లో నవ చైతన్యం) వంటి పాదయాత్రల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి, ప్రజల నాడిని నేరుగా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. మమత చరిష్మాకు, అభిషేక్ వ్యూహరచన తోడవ్వడం పార్టీకి కొత్త బలాన్ని ఇస్తోంది.

**సవాళ్లు –ఎన్నికల వ్యూహాలు :** తృణమూల్ కాంగ్రెస్ తన ప్రస్థానంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూసింది. ముకుల్ రాయ్ వంటి పాత తరం వ్యూహకర్తలు పార్టీని వీడి వెళ్లినప్పుడు కొంత అస్థిరత కనిపించినా, మమత తన నాయకత్వంతో మళ్లీ పార్టీని నిలబెట్టారు. ప్రస్తుతం బిజెపి నుండి ఎదురవుతున్న తీవ్రమైన పోటీని ఎదుర్కోవడానికి ఆమె తన శైలిని మార్చుకున్నారు. 2021 ఎన్నికల్లో కాలికి గాయమైనా సరే వీల్ చైర్ లోనే రాష్ట్రమంతా తిరిగి ప్రచారం చేయడం ఆమె పట్టుదలకు నిదర్శనం. అభివృద్ధి మంత్రం, ప్రాంతీయ అస్తిత్వం, మరియు సంక్షేమ పథకాల కలయికతో ఆమె తన ప్రత్యర్థులను ఢీకొంటున్నారు. అంతర్గత కుమ్ములాటలు, అవినీతి ఆరోపణలు వంటి సవాళ్లను అధిగమిస్తూ, 2026 ఎన్నికల వైపు తన బలగాలను సమాయత్తం చేస్తున్నారు.

**బిజెపి ఎదుగుదల:** పశ్చిమ బెంగాల్‌లో బిజెపి ప్రస్థానం చాలా నెమ్మదిగా మొదలైంది. ఒకప్పుడు అక్కడ బిజెపికి కనీస ఉనికి కూడా లేదు. 2011 ఎన్నికల్లో మమతా బెనర్జీ అధికారంలోకి వచ్చినప్పుడు బిజెపికి ఒక్క సీటు కూడా రాలేదు. అయితే, 2016 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 3 స్థానాలను గెలుచుకున్న బిజెపి, 2019 లోక్ సభ ఎన్నికల నాటికి ఊహించని విధంగా 18 ఎంపీ స్థానాలను గెలుచుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇది రాష్ట్ర రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక మలుపు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో 77 స్థానాలను గెలుచుకోవడం ద్వారా, కమ్యూనిస్టులను మరియు కాంగ్రెస్‌ను వెనక్కి నెట్టి రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా అవతరించింది.

బెంగాల్‌లో బిజెపి విజయానికి ప్రధాన కారణం హిందుత్వ ఎజెండా. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక వర్గం పట్ల మొగ్గు చూపుతోందని (తుష్టీకరణ రాజకీయాలు), దుర్గా పూజ వంటి హిందూ పండుగలకు ఆటంకాలు కలిగిస్తోందని బిజెపి బలంగా ప్రచారం చేసింది. దీనివల్ల హిందూ ఓటర్లలో ఒక రకమైన ధ్రువీకరణ ఏర్పడింది. అలాగే, జాతీయవాదం, పౌరసత్వ సవరణ చట్టం వంటి అంశాలను ప్రస్తావిస్తూ, సరిహద్దుల ద్వారా జరుగుతున్న అక్రమ చొరబాట్లను అరికట్టగల ఏకైక పార్టీ తామేనని ప్రజలను నమ్మించడంలో బిజెపి విజయం సాధించింది.

రాష్ట్రంలోని నిర్దిష్ట సామాజిక వర్గాలను తమ వైపు తిప్పుకోవడంలో బిజెపి వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ముఖ్యంగా నార్త్ బెంగాల్ లోని రాజ్‌బన్షీలు, దక్షిణ బెంగాల్ లోని మతువా వర్గం ఓట్లను గెలుచుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించింది. వీరు గతంలో కమ్యూనిస్టులకు, ఆ తర్వాత తృణమూల్‌కు మద్దతుగా ఉండేవారు. కానీ బిజెపి వీరికి పౌరసత్వం కల్పిస్తామనే హామీ ఇవ్వడం, వారి అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తామని చెప్పడం వల్ల ఈ వర్గాలు బిజెపికి బలమైన పునాదిగా మారాయి. గిరిజన ప్రాంతాల్లో కూడా బిజెపి తన పట్టును గణనీయంగా పెంచుకుంది.

బిజెపి తన వ్యూహంలో భాగంగా ఇతర పార్టీల నుండి బలమైన నాయకులను ఆహ్వానించింది. ముఖ్యంగా మమతా బెనర్జీకి కుడిభుజంగా ఉన్న సువేందు అధికారి బిజెపిలో చేరడం ఆ పార్టీకి పెద్ద బలాన్ని ఇచ్చింది. నందిగ్రామ్‌లో మమతను ఓడించడం ద్వారా ఆయన కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ప్రస్తుతం సువేందు అధికారి, రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్ కలిసి పార్టీని నడిపిస్తున్నారు. తృణమూల్ లోని అంతర్గత విభేదాలను వాడుకుంటూ, అసంతృప్త నాయకులను తమ వైపు తిప్పుకోవడం బిజెపి అనుసరిస్తున్న మరో కీలక వ్యూహం.

ప్రస్తుతం 2026 ఎన్నికల కోసం బిజెపి ప్రధానంగా తృణమూల్ ప్రభుత్వంలోని అవినీతిని అస్త్రంగా వాడుకుంటోంది. ఉపాధ్యాయ నియామక కుంభకోణం, బొగ్గు కుంభకోణం, రాషన్ కుంభకోణం వంటి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తోంది. సందేశ్‌ఖాలీ ఘటన మరియు ఆర్.జి. కర్ ఆసుపత్రి ఘటనలను ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని, శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపిస్తోంది. ఈ అంశాల ద్వారా తృణమూల్ కు ఉన్న మహిళా ఓటర్ల మద్దతును తగ్గించాలని బిజెపి ప్రయత్నిస్తోంది. రాబోయే 2026 ఎన్నికల కోసం బిజెపి ఇప్పటికే క్షేత్రస్థాయిలో సన్నద్ధమవుతోంది. పరివర్తన్ యాత్రల ద్వారా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని చుట్టేయాలని ప్రణాళికలు వేసింది. బూత్ స్థాయి కార్యకర్తలను బలోపేతం చేయడం, సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం వంటి పనులు చేస్తోంది. ఢిల్లీ నుండి కేంద్ర నాయకులు తరచుగా బెంగాల్‌లో పర్యటిస్తూ క్యాడర్‌లో ధైర్యాన్ని నింపుతున్నారు. తృణమూల్ ను గద్దె దించి, బెంగాల్ లో మొదటిసారిగా కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా బిజెపి తన సర్వశక్తులూ ఒడ్డుతోంది.

ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ రాజకీయాలు త్రిముఖ పోటీ నుండి క్రమంగా ద్విముఖ పోరు వైపు మళ్లాయి. ఒకప్పుడు కాంగ్రెస్, వామపక్షాలు, తృణమూల్ మధ్య పోరు ఉండేది. కానీ గత రెండు ఎన్నికల నుండి కాంగ్రెస్, వామపక్షాల బలం క్షీణించి, ప్రధాన పోరు తృణమూల్ కాంగ్రెస్ మరియు బిజెపి మధ్యనే సాగుతోంది. ఈ రెండు పార్టీలు సిద్ధాంతపరంగా, వ్యూహాత్మకంగా పూర్తి భిన్నమైన ధ్రువాలు. తృణమూల్ బెంగాలీ అస్తిత్వాన్ని, ప్రాంతీయతను బలంగా నమ్ముతుంటే, బిజెపి జాతీయవాదాన్ని, కేంద్ర పథకాల ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్తోంది. ఈ రాజకీయ ధ్రువీకరణ ఓటర్లను స్పష్టమైన రెండు వర్గాలుగా విడగొట్టింది. ఈ పోరాటంలో ఇరు పార్టీలు ఆధునిక ఎన్నికల వ్యూహాలను అనుసరిస్తున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ ఒకప్పుడు ఐ-ప్యాక్ వంటి సంస్థల సలహాలను తీసుకుని, క్షేత్రస్థాయిలో పార్టీ ఇమేజ్‌ను మార్చుకునే ప్రయత్నం చేసింది. మరోవైపు బిజెపి, ఆర్.ఎస్.ఎస్ స్వయంసేవకుల నెట్ వర్క్‌ను వాడుకుంటూ ఇంటింటికీ తన సందేశాన్ని చేరుస్తోంది. ముఖ్యంగా యువ ఓటర్లను ఆకర్షించడానికి డిజిటల్ ప్రచారం, సోషల్ మీడియా యుద్ధాలు ఊపందుకున్నాయి. ప్రతి చిన్న విషయాన్ని రాజకీయ అస్త్రంగా మార్చుకుని, ప్రత్యర్థిని దెబ్బతీయడంలో ఇరు పార్టీలు వెనకాడటం లేదు. 2026 ఎన్నికలు ఇరు పార్టీలకు అగ్నిపరీక్ష వంటివి. వరుసగా నాలుగోసారి అధికారం దక్కించుకుని చరిత్ర సృష్టించాలని మమతా బెనర్జీ భావిస్తుంటే, ఈసారి ఎలాగైనా బెంగాల్ గద్దెపై అధికారం చేపట్టాలని బిజెపి పట్టుదలతో ఉంది. అయితే, బిజెపికి బలమైన స్థానిక నాయకత్వం (మమతకు దీటైన ముఖం) లేకపోవడం ఒక బలహీనతగా ఉంటే, తృణమూల్ కు పెరుగుతున్న అధికార వ్యతిరేకత, అవినీతి ఆరోపణలు పెద్ద సవాళ్లుగా మారాయి. రాష్ట్రంలోని మైనారిటీ ఓట్లు మరియు మహిళా ఓట్లు ఎటువైపు మళ్లుతాయనేది ఈ ఎన్నికల ఫలితాన్ని శాసించనుంది.

**పశ్చిమ బెంగాల్ రాజకీయ చరిత్రను పరిశీలిస్తే,** ఇక్కడ మార్పు అనేది ఒక్కసారిగా రాదు, కానీ వస్తే అది అత్యంత శక్తివంతంగా ఉంటుంది. కాంగ్రెస్ పాలన నుండి కమ్యూనిస్టుల సుదీర్ఘ హయాం వరకు, ఆపై మమతా బెనర్జీ విప్లవాత్మక విజయం వరకు బెంగాల్ ఓటరు ఎప్పుడూ ఒక స్పష్టమైన తీర్పునే ఇస్తూ వచ్చారు. ఇప్పుడు బిజెపి 3 సీట్ల నుండి 77 సీట్లకు ఎదగడం అనేది రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయాల పట్ల ప్రజల్లో ఉన్న ఆసక్తిని సూచిస్తోంది. రాబోయే ఎన్నికల్లో బెంగాల్ తన సొంత కూతురినే కోరుకుంటుందా (బంగ్లా నిజేర్ మేయేకే చాయ్) లేక డబుల్ ఇంజిన్ సర్కార్ వైపు మొగ్గు చూపుతుందా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఏది ఏమైనప్పటికీ, సిద్ధాంతాల పోరాటమైనా, అధికార దాహమైనా, అంతిమంగా బెంగాల్ అభివృద్ధిని, సామాన్యుడి భద్రతను కోరుకునే పార్టీకే ప్రజలు పట్టం కడతారు. పశ్చిమ బెంగాల్ రాజకీయాలు కేవలం ఒక రాష్ట్రానికే పరిమితం కాకుండా, రాబోయే రోజుల్లో భారత దేశ రాజకీయ దిశను నిర్దేశించబోతున్నాయి అనడంలో అతిశయోక్తి లేదు.

# భారత్-ఇజ్రాయెల్ సంబంధాలు - వ్యూహాత్మక ఆర్థిక, ప్రాంతీయ ప్రభావాలు

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్.
9849328496.

పశ్చిమ ఆసియా ప్రాంతం ప్రస్తుతం తీవ్రమైన అస్థిరతను ఎదుర్కొంటోంది. పెర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో అమెరికా భారీ సైనిక సమీకరణ జరుపుతున్న నేపథ్యంలో, ఇరాన్ అమెరికా ఒత్తిడులకు తలొగ్గకుండా కఠిన వైఖరి అవలంబిస్తోంది. గాజాలో అక్టోబర్ 2025 నుంచి కాల్పుల విరమణ కొనసాగుతున్నప్పటికీ, శాశ్వత శాంతి అనేది సుదూర స్వప్నంలా కనిపిస్తోంది. మరోవైపు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా వంటి దేశాలు విభిన్న భద్రతా బ్లాకుల్లోకి చేరుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఈ సంక్లిష్ట భద్రతా వాతావరణంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 2526, 2026 తేదీల్లో ఇజ్రాయెల్‌కు రెండు రోజుల పర్యటనకు వెళుతున్నారు.

ఇది ఆయన రెండో ఇజ్రాయెల్ పర్యటన. 2017 జూలైలో జరిగిన ఆయన తొలి పర్యటన చారిత్రాత్మకమైంది. మన దేశం తరఫున ఇజ్రాయెల్‌ను మొదటిసారి సందర్శించిన ప్రధానిగా మోదీ రికార్డు నెలకొల్పారు. అయితే రెండో సారి పర్యటనలో ప్యాలస్తీనా అథారిటీతో భేటీ లేకపోవడం గమనార్హం. ఇది భారత్ ఇజ్రాయెల్ సంబంధాలను స్వతంత్రంగా, సమతుల్యంగా అభివృద్ధి చేస్తున్నదని సూచిస్తోంది. అయితే ఈ పర్యటన సమయోచితంగా ఉందా? అనేదే ప్రధాన చర్చనీయ అంశం. ముఖ్యంగా ఈ ప్రాంతంలోని అస్థిర పరిస్థితుల్లో భారత్ ఏ విధంగా పాత్ర పోషించగలదు? ఉగ్రవాదం, భద్రతా ముప్పులు, సాంకేతిక సవాళ్లు వంటి అంశాల్లో ఇరు దేశాలు ఎలా కలిసి ముందుకు సాగగలవు?

భారత్, ఇజ్రాయెల్ రెండూ శత్రు పరిసరాల్లో భద్రతా సవాళ్లను ఎదుర్కొన్న దేశాలే. స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ గణాంకాల ప్రకారం 2020 నుంచి 2024 మధ్య కాలంలో ఇజ్రాయెల్ ఆయుధ ఎగుమతుల్లో 3 నుంచి 4 శాతం భారత్ కొనుగోలు చేసింది. అనేక సంవత్సరాలుగా భారత్ ఇజ్రాయెల్‌కు అతిపెద్ద రక్షణ కస్టమర్‌గా ఉంది. ప్రారంభంలో ఇది కొనుగోళ్లకే పరిమితమై ఉండగా, ఇప్పుడు సంయుక్త అభివృద్ధి, సాంకేతిక భాగస్వామ్య దిశగా మారింది.

మానవరహిత వైమానిక వాహనాలు, క్షిపణి వ్యవస్థలు, రాడార్ పరికరాలు, ప్రత్యేక దళాల సాంకేతికత వంటి అనేక రంగాల్లో ఇజ్రాయెల్ భారత్‌కు ఆధునిక పరిజ్ఞానం అందించింది. సంయుక్తంగా అభివృద్ధి చేసిన బరాక్-8 వైమానిక రక్షణ వ్యవస్థ ఈ భాగస్వామ్యానికి ప్రతీకగా నిలిచింది. 2022లో 'ఇండియాఇజ్రాయెల్ విజన్ ఆన్ డిఫెన్స్ కోఆపరేషన్' ద్వారా భవిష్యత్ సాంకేతిక రంగాల్లో సహకారాన్ని విస్తరించాలనే నిర్ణయం తీసుకున్నారు. 2025 నవంబర్‌లో రక్షణ, పరిశ్రమ, సాంకేతిక రంగాల్లో లోతైన సహకారానికి కొత్త ఒప్పందం కుదిరింది.

2025 మేలో జరిగిన ఆపరేషన్ సిందూర్ అనుభవం భారత్‌కు బలమైన వైమానిక, యాంటీ డ్రోన్, క్షిపణి రక్షణ వ్యవస్థ అవసరాన్ని స్పష్టంచేసింది. 'మిషన్ సుదర్శన్ చక్ర' కింద సమగ్ర రక్షణ కవచాన్ని నిర్మించాలనే ఆలోచన ఉంది. ఈ పర్యటనలో 'ఐరన్ బీమ్' లేజర్ ఆధారిత రక్షణ వ్యవస్థ కొనుగోలు, సంయుక్త ఉత్పత్తిపై చర్చలు జరగవచ్చు. తక్కువ వ్యయంతో డ్రోన్లు, రాకెట్లు అడ్డుకునే ఈ సాంకేతికత భవిష్యత్ యుద్ధాల్లో కీలకంగా మారవచ్చు. అదనంగా, నిఘా, సెన్సార్ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలలో సహకారం పెరగవచ్చు.

భద్రతతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో కూడా ఇరు దేశాల భాగస్వామ్యం విస్తరిస్తోంది. వ్యవసాయ రంగంలో 35కు పైగా సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా పండ్ల, పూల, కూరగాయల అధిక నాణ్యత ఉత్పత్తి, తేనెటీగల పెంపకం వంటి రంగాల్లో సహకారం కొనసాగుతోంది. నీటి కొరత సమస్యతో బాధపడుతున్న భారత రాష్ట్రాలకు ఇజ్రాయెల్ నీటి నిర్వహణ సాంకేతికత ఎంతో ఉపయోగకరం. హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాలతో మషావ్ సంస్థ ఒప్పందాలు కుదుర్చుకోవడం దీనిలో భాగంగా ఉంటుంది. కృత్రిమ మేధ, సైబర్ సాంకేతికత, డిజిటల్ ఆవిష్కరణలు భవిష్యత్ సహకారంలో ప్రధాన రంగాలుగా ఎదగనున్నాయి.

భద్రతా సంబంధాలే ఎక్కువ చర్చకు వచ్చినప్పటికీ, ద్వైపాక్షిక వాణిజ్యం కూడా కీలకమైన అంశంగా ఉంది. 202425 ఆర్థిక సంవత్సరంలో భారత్‌ఇజ్రాయెల్ వాణిజ్యం సుమారు 3.75 బిలియన్ డాలర్లకు చేరింది. వజ్రాలు, పెట్రోలియం, రసాయనాలు ప్రధాన వాణిజ్య వస్తువులు కాగా, ఇప్పుడు ఎలక్ట్రానిక్స్, హైటెక్ ఉత్పత్తులు, వైద్య పరికరాలు వంటి రంగాల్లో విస్తరిస్తోంది. 2025లో ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం కుదిరింది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి పునాది వేయబడింది. మోదీ పర్యటనలో ఈ అంశాలకు వేగం వచ్చే అవకాశం ఉంది. మౌలిక సదుపాయాల నిర్మాణంలో భారత సంస్థలకు అవకాశాలు కల్పించడం, నైపుణ్యం గల భారత కార్మికులను ఆకర్షించేందుకు ప్రత్యేక ఒప్పందాలపై చర్చలు జరగవచ్చు. ఇండియామిడిల్ ఈస్ట్‌యూరప్ ఎకనామిక్ కారిడార్ ప్రాజెక్ట్ కూడా ఈ పర్యటనలో ప్రధాన చర్చాంశం కావచ్చు. 2023లో ప్రకటించిన ఈ ప్రాజెక్ట్ యూరప్‌తో వాణిజ్యాన్ని వేగవంతం చేయడమే లక్ష్యంగా ఉంది. గాజా ఘర్షణతో తాత్కాలికంగా నిలిచిపోయిన ఈ ప్రాజెక్ట్ ఇప్పుడు మళ్లీ ప్రాముఖ్యత పొందుతోంది. సుయేజ్ కాలువ మార్గం ప్రాంతీయ ఘర్షణల వల్ల అస్థిరంగా మారుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ భద్రమైన మార్గం అవసరం పెరిగింది. అయితే గాజాలో స్థిరమైన శాంతి లేకుండా ఈ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో ముందుకు సాగడం కష్టమే.



గాజా శాంతి ప్రక్రియపై కూడా చర్చలు జరగవచ్చు. 2025 ఫిబ్రవరిలో జరిగిన అంతర్జాతీయ శాంతి సమావేశంలో భారత్ పరిశీలకుడిగా పాల్గొంది. ఇరాన్ పరిస్థితి, ప్రాంతీయ శక్తుల మధ్య ఉద్రిక్తతలు, భారత ఇంధన భద్రత వంటి అంశాలు ఇరు దేశాల మధ్య చర్చకు రావచ్చు. భారత్ గత కొన్నేళ్లుగా అరబ్ దేశాలు, ఇజ్రాయెల్ మధ్య సమతుల్య దౌత్యాన్ని పాటిస్తోంది. ఇటీవల జరిగిన భారత్‌అరబ్ విదేశాంగ మంత్రుల సమావేశం, జోర్డాన్, ఒమన్ పర్యటనలు, యూఏఈతో సన్నిహిత సంబంధాలు ఈ సమతుల్యతకు ఉదాహరణ. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రతిపాదించిన ప్రాంతీయ కూటమి ఆలోచనను భారత్ ఎలా స్వీకరిస్తుందన్నది ఆసక్తికర అంశం. భారత్ ప్రాంతీయ రాజకీయాలను ఒకే మద్దతు లేదా వ్యతిరేక దృక్పథంలో చూడదు. తన స్వప్రయోజనాలు, శక్తి సమతుల్యతను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకుంటుంది.

మొత్తంగా మోదీ పర్యటన సాధారణ దౌత్యానికి మించి, దీర్ఘకాల వ్యూహాత్మక ప్రభావాలు కలిగించే అవకాశం ఉంది. భద్రత, సాంకేతికత, వాణిజ్యం, ప్రాంతీయ స్థిరత్వం వంటి రంగాల్లో భారత్‌ఇజ్రాయెల్ భాగస్వామ్యం కొత్త దశలోకి అడుగుపెట్టబోతోంది. ఈ పర్యటన ఫలితాలు పశ్చిమ ఆసియా భవిష్యత్తుపై కూడా ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు.

## న్యాయస్థానాలలో ఎడతెగని తీవ్ర జాప్యాన్ని అరికట్టాలి!

ఈ మధ్యకాలంలో ఎక్కడ చూసిన ఉమ్మడి కుటుంబాల ఆస్తుల విషయంలో అన్నదమ్ముల మధ్య వచ్చే పొరపచ్చలు, ఘర్షణ వాతావరణం, బహిరంగ పొట్లాటలు, ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటూ, పరస్పర దాడులు చేసుకుంటూ తమది న్యాయం అంటే తమది న్యాయం అంటూ చివరకు పోలీస్ స్టేషన్ కు, కోర్టుకు వెళ్లడం వంటివి సంభవించడం ఒక సర్వ సాధారణ విషయంగా మారిపోవడం ఈ సమాజానికి సంబందించి ఏ మాత్రం ఆరోగ్యకరమైన పరిణామం కాదు. ముఖ్యంగా ఈ ఉమ్మడి ఆస్తుల విషయంలో ఎవరికి చెందాల్సిన ఆస్తులు వారికే చెందకుండా అంతా ఆస్తిని తాము ఒక్కరమే అనుభవించాలనే దురాశతో, దుర్బుద్ధితో తమకు వచ్చే ఆస్తులు చాలక తన సొంత అన్నదమ్ముల, తోబుట్టువుల ఆస్తులను కూడా దొడ్డి దారిలో కాజేయాలని చూస్తుండటం, హస్తగతం చేసుకోవాలని ప్రయత్నం చేయడం అందుకోసం ఎలాంటి నీతిమాలిన చర్యలకు పాల్పడటానికి కూడా వెనుకంజ వేయకపోవడం వంటి అనైతిక పోకడల మూలాన ఆస్తుల వ్యవహారాలు ముదిరి పాకాన పడి ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటూ, దుమ్మెత్తి పోసుకుంటూ అంతిమంగా న్యాయం కోసం ఏ పోలీస్ స్టేషన్ లేదా న్యాయ వ్యవస్థ గడపనో తొక్కడం వంటి చర్యలు అనేకం ప్రస్తుతం మన కళ్ళ ముందు సాక్షాత్కరిస్తున్నాయి అనే మాట పచ్చి యధార్థం. అయితే ఎక్కువ భాగం ఇలాంటి కేసులలో తమ తల్లిదండ్రులను నయనో భయానో లొంగదీసుకొని లేదా వారిని పక్క ద్రోవ పట్టించి మరీ ఉమ్మడి కుటుంబంలోని కొంతమంది నయవంచకుల వంటి అన్నదమ్ములు తమ సొంత అన్న లేదా తమ్ముడి ఆస్తులను చట్టంలోని లొసుగులను ఆదారంగా చేసుకొని ఆస్తులను అప్పనంగా కొట్టేసేందుకు ఎన్నో కుట్రలు, కుతంత్రాలు పన్నుతుండటం, అందుకోసం నీతి, నియమాలకు సైతం తిలోదకాలు ఇచ్చి, నానాగడ్డి తినే డబ్బు వ్యామోహం మెండుగా గల కొంతమంది లాయర్లను ఆసరాగా పెట్టుకొని మరీ అందరికి చెందాల్సిన ఆస్తులు తమకే చెందేలా ఆస్తులను తమ పేరిట దొంగ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు కూడా ఏ మాత్రం వెనుకంజ వేయడం లేదు

– బుగ్గన మధుసూదనరెడ్డి,(9000369660)

# బిజినెస్

## మైక్రాన్ టెక్నాలజీ భారత తొలి చిప్ తయారీ కేంద్రం ప్రారంభం




మైక్రాన్ టెక్నాలజీ సంస్థ గుజరాత్ రాష్ట్రంలోని సనంద్ ప్రాంతంలో దేశంలోని తొలి అర్ధవాహక అసెంబ్లీ మరియు పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ ఆధునిక కేంద్రం ప్రపంచవ్యాప్తంగా తయారైన డ్రామ్ మరియు నాండ్ వెఫర్లను పూర్తి మెమరీ మరియు నిల్వ ఉత్పత్తులుగా మారుస్తుంది. సుమారు 2.75 బిలియన్ డాలర్ల సంయుక్త పెట్టుబడితో నిర్మితమైన ఈ ప్రాజెక్టు భారత అర్ధవాహక రంగ అభివృద్ధికి కీలకంగా నిలుస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో ప్రారంభమైన ఈ కేంద్రం పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత లక్షలాది చిప్‌లను తయారు చేయనుంది. ఇది కృత్రిమ మేధస్సు ఆధారిత గ్లోబల్ అవసరాలను తీర్చడంలో మరియు భారతదేశాన్ని అర్ధవాహక తయారీ కేంద్రంగా తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్ర పోషించనుంది.

## ప్రిన్స్ ఆజం జా స్పందన: పారదర్శకత, న్యాయం, వారసత్వ గౌరవం



హైదరాబాద్ ఎనిమిదో నిజాం మీర్ బర్కత్ అలీ ఖాన్ ముకరం జా కుమారుడు ప్రిన్స్ ఆజం జా, 'ముకరం జా ట్రస్ట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ లెర్నింగ్'లో తన తొలగింపుకు సంబంధించిన నోటీసుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పాత తేదీతో జారీ చేసిన నోటీసును గడువు ముగిసే కొద్దిరోజుల ముందే అందజేయడం వల్ల తన వాదన వినిపించే అవకాశమే లేకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు. ఇది కేవలం విధానపరమైన లోపం మాత్రమే కాకుండా పారదర్శకత, న్యాయం, చట్టబద్ధ ప్రక్రియల అమలుపై ప్రశ్నలు లేవనెత్తుతున్న అంశమని అభిప్రాయపడ్డారు. తన చర్యలు ఎవరిపైనా శత్రుత్వంతో కాకుండా సంస్థల జవాబుదారీతనం, నైతికత కాపాడాలనే ఉద్దేశంతోనే తీసుకున్నవని స్పష్టం చేశారు. రాజరిక బిరుదుల రద్దు తర్వాత అన్ని వ్యవహారాలు భారతీయ చట్టాల పరిధిలోనే ఉంటాయని గుర్తుచేస్తూ, నాయకత్వం ప్రతీకలకన్నా చట్టబద్ధత, పారదర్శక పాలనపై ఆధారపడాలన్నారు. వారసత్వానికి, సంస్థలకు, హైదరాబాద్ ప్రజలకు తగిన గౌరవం దక్కాలన్నదే తన లక్ష్యమని ఆయన వెల్లడించారు.


## కిస్నా డైమండ్ & గోల్డ్ - మెగా సీఎస్ఆర్ సేవా కార్యక్రమం

### దక్షిణ భారతంలో కిస్నా మెగా సీఎస్ఆర్ డ్రైవ్




హరి కృష్ణ గ్రూప్‌కు చెందిన కిస్నా డైమండ్ ఓ గోల్డ్ జ్యువెలరీ సంస్థ కరీంనగర్‌లోని తమ ఎక్స్‌క్లూజివ్ బ్రాండ్ అవుట్‌లెట్‌లో రక్తదాన శిబిరాలు, మొక్కల నాటకం, ఆహార పంపిణీ వంటి పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించింది. ఇదే రోజున హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, మధురై, విజయవాడ సహా దక్షిణ భారతదేశవ్యాప్తంగా 19 ప్రదేశాలలో మెగా సీఎస్ఆర్ డ్రైవ్ నిర్వహించడం ప్రత్యేకత. సంస్థ వ్యవస్థాపకుడు ఘనశ్యామ్ ధోలాకియా మరియు సీఈఓ పరాగ్ షా సమాజానికి తిరిగి ఇవ్వడం తమ ప్రధాన లక్ష్యమని, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక శ్రేయస్సు దిశగా కట్టుబడి ఉన్నామని తెలిపారు. స్థానిక భాగస్వాములు మరియు కమ్యూనిటీ నాయకుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

## జూబిలెంట్ భారతీయ ఏఐ విద్యలో అంతర్జాతీయ భాగస్వామ్యం



మెక్‌గిల్ విశ్వవిద్యాలయంతో కలిసి జూబిలెంట్ భారతీయ ఫౌండేషన్ భారతదేశంలో ఏఐ విద్య మరియు పరిశోధనలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్థాపనకు అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ కేంద్రం ఉద్యోగానికి సిద్ధమైన ఏఐ ఇంజనీర్లు మరియు భవిష్యత్ పరిశోధన నాయకులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా మాస్టర్స్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించనుంది. బలమైన సైద్ధాంతిక పునాదులను పరిశ్రమ అనువర్తనాలతో మిళితం చేస్తూ, ప్రత్యక్ష ప్రాజెక్టులు, పరిశ్రమ కేస్ స్టడీలు, అంతర్జాతీయ అధ్యాపకుల మార్గదర్శకత్వంతో విద్యార్థులను తీర్చిదిద్దనుంది. భారతదేశ డిజిటల్ పరివర్తనకు తోడ్పడుతూ, ఏఐ రంగంలో ప్రతిభ లోటును తగ్గించడం మరియు ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఈ భాగస్వామ్య ప్రధాన ఉద్దేశ్యం.

## మారుతి సుజుకి తమిళనాడులో ఎడిటిటిల విస్తరణ




మారుతి సుజుకి తన సిఎస్ఆర్ చొరవలో భాగంగా తమిళనాడు ప్రభుత్వ రవాణా శాఖతో భాగస్వామ్యంతో కోయంబత్తూర్ (సెంట్రల్), తిరువన్నామలై, కృష్ణగిరి, మధురై (నార్త్), శివగంగై, దిండిగల్ మరియు తిరుచిరాపల్లి (వెస్ట్) ప్రాంతీయ రవాణా కార్యాలయాలలో 7 ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లు (ఎడిటిటిలు) ప్రారంభించింది. ఈ వ్యవస్థలు హై-డెఫినిషన్ కెమెరాలు, ఆర్ఎఫ్ఐడి, ఫేస్ రికగ్నిషన్ మరియు హామ్స్ సాంకేతికతలతో సమగ్రమైన, పారదర్శకమైన మరియు మానవ పక్షపాతం లేని డ్రైవింగ్ లైసెన్స్ పరీక్షను అందిస్తాయి. మొత్తం 10 ట్రాక్‌ల ఆటోమేషన్‌లో భాగంగా 150 రోజుల్లోపు అమలు పూర్తి చేయడం విశేషం. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 8 రాష్ట్రాల్లో 56 ఎడిటిటిలను అమలు చేసిన కంపెనీ, భవిష్యత్తులో 81 ఎడిటిటిలకు విస్తరించనున్నట్లు తెలిపింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, నైపుణ్యంతో కూడిన డ్రైవర్లను తీర్చిదిద్దడం మరియు క్రమశిక్షణాత్మక డ్రైవింగ్ సంస్కృతిని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.

## భారతదేశంలో 'మార్స్ ఇంపాక్ట్ ఫండ్' ప్రారంభం

MARS

పెంపుడు జంతువుల స్నాకింగ్, పెట్‌కేర్, ఆహార, పోషణ రంగాల్లో అంతర్జాతీయంగా పేరొందిన మార్స్ ఇన్‌కార్పొరేటెడ్ సంస్థ, తమ కార్యకలాపాలు కొనసాగే సమాజాల్లో దీర్ఘకాలిక, అర్థవంతమైన ప్రభావాన్ని కలిగించేందుకు స్థాపించిన తమ సంస్థ దాతృత్వ విభాగం 'మార్స్ ఇంపాక్ట్ ఫండ్' ద్వారా 7,26,000 అమెరికన్ డాలర్ల గ్లోబల్ గ్రాంట్‌ను శుక్రవారం ప్రకటించింది. ఈ కార్యక్రమం అమలులో భారతదేశాన్ని కీలకమైన మార్కెట్‌గా గుర్తించారు. వీధికుక్కల సంతతి నిర్వహణకు సమగ్ర, శాస్త్రాధారిత దృక్పథంతో పాటు వెటర్నరీ సేవల విస్తరణ, దీర్ఘకాలిక మున్సిపల్, వృత్తిపరమైన సామర్థ్యవృద్ధికి 'హ్యూమేన్ వరల్డ్ ఫర్ యానిమల్స్' భాగస్వామ్యం వహిస్తుంది. ఈ కార్యక్రమం కుక్కల సంతతి శాస్త్రీయ నిర్వహణ, సంస్థాగతంగా బలోపేతం చేయడం, స్థిరమైన శ్రామిక శక్తి అభివృద్ధికి అవసరం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రాధాన్యం ఇస్తుంది. స్టెరిలైజేషన్, రేబిస్ టీకాల కార్యక్రమాలతో కూడిన ఈ ప్రాజెక్టును... మొబైల్ వెటర్నరీ క్లినిక్‌లు,నిపుణులకు ప్రత్యక్ష శిక్షణ, సమాజాల భాగస్వామ్యాలతో సమన్వయం చేస్తూ అమలుచేస్తారు.

## బంగారం ధర పెరుగుదలతో పసిడి రుణాలు

### రూ.4 లక్షల కోట్లు దాటిన చరిత్ర



భారతదేశంలో బంగారు రుణాల మార్కెట్ వింత వేగంతో విస్తరిస్తోంది. తాజా గణాంకాల ప్రకారం, బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి తీసుకునే రుణాలు ఏడాది పొడవునా 128% వృద్ధి సాధించాయి. ఇది మొత్తం బ్యాంకు క్రెడిట్ విస్తరణలో ముఖ్య పాత్ర పోషించింది. జనవరి 31, 2026 నాటికి బ్యాంకు క్రెడిట్ 14.4% పెరగడంలో బంగారు రుణాల వృద్ధి గణనీయంగా ఉంది.

భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) విడుదల చేసిన వివరాల ప్రకారం, వ్యక్తిగత రుణాలు అన్ని విభాగాల కంటే వేగంగా పెరుగుతున్నాయి. మొత్తం బ్యాంకు క్రెడిట్‌లో వ్యక్తిగత రుణాల వాటా 34.5% కు చేరింది. ఈ విభాగంలో ముఖ్యంగా బంగారు రుణాలు, గృహ రుణాలు, వినియోగ రుణాలు ప్రధానంగా ఉన్నాయి. వ్యక్తిగత రుణాల తరువాత సేవల రంగానికి ఇచ్చే రుణాలు రెండో స్థానంలో ఉన్నాయి, ముఖ్యంగా చీదీఖీజలకు ఇచ్చే రుణాలు వేగంగా పెరుగుతున్నాయి.

తాజా గణాంకాల ప్రకారం, బంగారు ఆభరణాలపై తీసుకున్న రుణాలు తొలిసారిగా రూ.4,00,517 కోట్లు దాటి, మొత్తం పెరుగుతున్న బ్యాంకు క్రెడిట్‌లో సుమారు 9% వాటా కలిగాయి. జనవరి 26, 2024 నుంచి జనవరి 31, 2026 మధ్య, బంగారు రుణాల పెరుగుదల రూ.3.1 లక్షల కోట్ల వరకు నమోదైంది, అంటే కేవలం రెండు సంవత్సరాల్లో 338% వృద్ధి సాధించబడింది.

నిపుణుల ప్రకారం, ఈ వేగవంతమైన వృద్ధికి ప్రధాన కారణాలు రెండు. మొదటిది – గత రెండు సంవత్సరాల్లో బంగారం ధర సుమారు 152% పెరగడం. రెండవది – ఆర్బీఐ నియంత్రణా మార్పులు, బంగారంతో భద్రపరచబడిన రుణాలను ప్రత్యేకంగా వర్గీకరించాల్సిన ఆదేశం. దీంతో, బంగారు రుణాలు భారత బ్యాంకింగ్ వ్యవస్థలో కొత్త వృద్ధి ఇంజిన్‌గా మారాయి.

పసిడి రుణాల పెరుగుదల పెద్ద మొత్తంలో వినియోగదారులను ఆకర్షించినప్పటికీ, కొంతమంది నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బంగారం ధరలు ఎప్పటికీ స్థిరంగా ఉండవు కాబట్టి, భవిష్యత్తులో రుణగ్రహీతలు భద్రతా సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చే అవకాశం ఉంది. అలాగే, మార్కెట్‌లో గోల్డుకు గణనీయమైన డిమాండ్ పెరుగుదల, కొంతమంది వ్యక్తుల కోసం రుణాల భారం ఎక్కువ అవ్వకూడదు అనే సూచనను ఇస్తుంది.


పెద్ద కార్పొరేట్ కంపెనీలు పెద్ద రుణాలు తీసుకోవడంలో చాలా సావధానంగా ఉన్నాయి. అదే సమయంలో, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా (ఎంఎస్ఎంఈ) సంస్థలకు రుణాలు కొంతవరకు పెరుగుతున్నాయి. ఇది బ్యాంకింగ్ వ్యవస్థలో రిస్క్ వేటును క్రమంగా సమతుల్యం చేస్తుంది. ఎంఎస్ఎంఈ రంగంలో పెరుగుతున్న క్రెడిట్, దేశీయ ఆర్థిక వ్యవస్థకు పాజిటివ్ ఇంపాక్ట్ ఇచ్చే అవకాశముంది.

బంగారం రుణాలు ప్రస్తుత ఆర్థిక వృద్ధికి కొత్త ఇంజిన్‌గా మారుతున్నప్పటికీ, ఆర్బీఐ మరియు బ్యాంకులు నిరంతరం నియంత్రణలను కాపాడుతున్నాయి. రుణాల సురక్షిత వర్గీకరణ, రుణ గ్రహీతల ఆర్థిక స్థితి పరిశీలన వంటి చర్యలు ఈ విభాగాన్ని సురక్షితంగా కొనసాగించడానికి అవసరం. నిపుణుల అభిప్రాయమంటే, భవిష్యత్తులో బంగారం ధరల ట్రెండ్, వడ్డీ రేట్లు, మరియు వినియోగదారుల నమ్మకమే ఈ విభాగాన్ని ప్రభావితం చేస్తాయి.

పసిడి రుణాల వేగవంతమైన వృద్ధి పెట్టుబడిదారులకు కొత్త అవకాశాలను తెరిచింది. బంగారం మరియు బంగారు రుణాల మార్కెట్ గణనీయంగా విస్తరిస్తుండటంతో, చిన్న పెట్టుబడిదారులు కూడా భద్రమైన ఆస్తుల ద్వారా బ్యాంకు క్రెడిట్‌లో పాల్గొనవచ్చు. దీని ద్వారా, ఆర్థిక సురక్షితత మరియు పెట్టుబడి డివర్సిఫికేషన్‌కి మార్గం ఏర్పడుతుంది.

## హైదరాబాద్‌లో 'ది యెల్లో స్ట్రా' నాలుగవ అవుట్‌లెట్ ప్రారంభం

### 100 అవుట్‌లెట్‌ల లక్ష్యంతో విస్తరణ




హైదరాబాద్‌లో ఆరోగ్యకర పానీయాలు, తేలికపాటి ఆహారానికి ప్రసిద్ధిగాంచిన "ది యెల్లో స్ట్రా" బ్రాండ్ తమ నాలుగవ అవుట్‌లెట్‌ను నాలెడ్జ్ సిటీ, శిల్పగ్రామ్ క్రాఫ్ట్ విలేజ్, హైటెక్ సిటీలో ప్రారంభించింది. ఈ బ్రాండ్, తాజా జ్యూస్‌లు, స్మూతీలు, స్మూతీ బౌల్స్, సలాడ్లు, సాండ్‌విచ్‌లు మరియు తేలికపాటి ఆహారాన్ని వినియోగదారులు ఆర్డర్ ఇచ్చిన వెంటనే తయారు చేస్తూ, ఆరోగ్యకరంగా, రుచికరంగా మరియు సులభంగా అందుబాటులో ఉంచే విధానం పై దృష్టి సారిస్తోంది.

సహ వ్యవస్థాపకులు విక్రమ్ ఖిన్‌వాసరా మరియు పియూష్ కంకారియా స్థాపించిన ఈ బ్రాండ్, ఆర్గనైజ్డ్ జ్యూస్ మరియు ఆరోగ్యకర ఆహార రంగంలో నాణ్యత మరియు పారదర్శకత లోటును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. పదార్థాల స్వచ్ఛమైన సోర్సింగ్, ప్రిజర్వేటివ్‌లు లేకుండా తయారీ, మరియు రిఫైన్డ్ షుగర్ ఉపయోగించకపోవడం వంటి సిద్ధాంతాలు వినియోగదారుల విశ్వాసాన్ని పొందడంలో కీలక పాత్ర పోషించాయి.

హైదరాబాద్‌లో అత్యంత వేగవంతమైన పని మరియు జీవనశైలి ప్రాంతాలలో ఒకటైన నాలెడ్జ్ సిటీలో కొత్త అవుట్‌లెట్, కార్యాలయ ఉద్యోగులు, ఫిట్‌నెస్ ఆసక్తిగల వ్యక్తులు, విద్యార్థులు మరియు సందర్శకులకు "గ్రాబ్-అండ్-గో" ఆరోగ్యకర ఆహార ఛాయిస్ ను అందిస్తుంది. ఈ ప్రారంభం, అధిక రద్దీ ఉన్న పట్టణ ప్రాంతాలలో ఆరోగ్యకర ఆహారాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే బ్రాండ్ దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది.

బ్రాండ్ మెనూ రుచి మరియు పోషక విలువల్లో సమతుల్యంగా ఉండే పదార్థాలను అందిస్తుంది. సహజ రుచి మరియు పోషక విలువలను నిలుపుకునే తాజా జ్యూస్‌లు, గ్రీక్ యోగర్ట్‌తో తయారయ్యే స్మూతీలు, సంపూర్ణ గోధుమ బ్రెడ్ సాండ్‌విచ్‌లు, పనీర్ మరియు ప్రత్యేక పదార్థాలతో తయారైన ఫ్రూట్ సలాడ్లు, హైడ్రేషన్ మరియు శక్తిని పెంపొందించే షేక్‌లు మరియు తేలికపాటి ఆహారం వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి.

సహ వ్యవస్థాపకులు పియూష్ కంకారియా "ప్రతిరోజూ ఆరోగ్యకర ఆహారాన్ని సులభంగా మరియు ఆనందదాయకంగా అందించడం మా లక్ష్యం. కొత్త అవుట్‌లెట్‌తో హైదరాబాద్‌లో మా విస్తరణను మరింత బలోపేతం చేస్తున్నాం" అన్నారు. చిరునామా:
"ది యెల్లో స్ట్రా", నాలెడ్జ్ సిటీ, శిల్పగ్రామ్ క్రాఫ్ట్ విలేజ్, హైటెక్ సిటీ, హైదరాబాద్, తెలంగాణ 500032

## స్ట్రింగ్ మెటావర్స్ నియమించింది సాయి కోత వెంకట టెక్నికల్ అడ్వైజర్

STRING METAVERSE LTD.
A Web3.0 Enterprise

బ్లాక్‌చైన్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఆర్థిక సాంకేతిక సంస్థ స్ట్రింగ్ మెటావర్స్ లిమిటెడ్ (బిఎస్ఇ: మెటా), ఆర్థిక మార్కెట్లు, చెల్లింపులు మరియు ఎంటర్ప్రైజ్ కార్యకలాపాల్లో స్వయంప్రతిపత్త ఏఐ ఏజెంట్లను ప్రవేశపెట్టే గ్లోబల్ ఇనిషియేటివ్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా, మాజీ క్యాపిటల్ వన్ టెక్నాలజీ లీడర్ శ్రీ సాయి కోత వెంకటను టెక్నికల్ అడ్వైజర్‌గా నియమించడం జరిగింది.

లక్షలాది వినియోగదారులకు సేవలందించే పెద్ద-స్థాయి, మిషన్-క్రిటికల్ సిస్టమ్‌లలో సుమారు 19 సంవత్సరాల అనుభవం కలిగిన శ్రీ సాయి కోత వెంకట, ఏఐ-స్థానిక ఆర్థిక వేదిక విస్తరణ, టెక్నాలజీ ఆర్కిటెక్చర్, మరియు ఎంటర్ప్రైజ్-స్కేల్ మౌలిక సదుపాయాలపై సలహాలు అందిస్తారు. ఈ నిర్ణయం, ఆర్థిక సంస్థలు మరియు సాంకేతిక కంపెనీలకు స్వయంప్రతిపత్త వ్యవస్థలలో పెట్టుబడులను వేగవంతం చేయడానికి తోడ్పడుతుంది.

స్ట్రింగ్ మెటావర్స్ సింగపూర్‌లో కొత్త సాంకేతిక సంస్థను స్థాపించి, ప్రపంచవ్యాప్తంగా వేలాది ప్రత్యేక ఏఐ ఏజెంట్లను నియమించనుంది.

ఈ సంస్థను ఫైనాన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ కలిగిన, హై-ఫ్రీక్వెన్సీ ట్రేడింగ్ మరియు క్యాపిటల్ మార్కెట్స్ టెక్నాలజీలో అనుభవం ఉన్న శ్రీ కృష్ణ మోహన్ మీనవల్లి నేతృత్వం వహిస్తారు. శ్రీ సాయి కోత వెంకట సహకారంతో ఏజెంట్ మౌలిక సదుపాయాల ప్రపంచ విస్తరణను పర్యవేక్షిస్తారు.

ఈ చొరవ వాస్తవ ఆస్తుల టోకనైజేషన్, ఏఐ-ఆధారిత రిస్క్ మేనేజ్‌మెంట్, హై-ఫ్రీక్వెన్సీ ట్రేడింగ్, ఆటోమేటెడ్ ఆర్థిక వ్యూహాలు, ఏజెంట్-టు-ఏజెంట్ వాణిజ్యం మరియు అటానమస్ ఎంటర్ప్రైజ్ కార్యకలాపాలను కవర్ చేస్తుంది. స్ట్రింగ్ మెటావర్స్ హాంకాంగ్, యుఎఇ, భారత్, సింగపూర్, కెనడా వంటి ప్రాంతాల్లో బ్లాక్‌చైన్ మౌలిక సదుపాయాలు, ట్రేడింగ్ టెక్నాలజీ, టోకనైజేషన్ ప్లాట్‌ఫామ్‌లు మరియు ప్రోగ్రామబుల్ ఫైనాన్స్ నెట్‌వర్క్‌లతో విస్తరించి పనిచేస్తోంది.

## ఐసిసి టి20 ప్రపంచకప్‌లో భారతదేశంలో పవరేడ్ ప్రారంభం




కోకా-కోలా కంపెనీకి చెందిన ఐకానిక్ స్పోర్ట్స్ హైడ్రేషన్ బ్రాండ్ పవరేడ్ ఐసిసి పురుషుల టి20 ప్రపంచకప్ 2026 సందర్భంగా భారత మార్కెట్‌లో అధికారికంగా ప్రవేశించింది. టోర్నమెంట్ అధికారిక క్రీడా పానీయంగా, కోకా-కోలా ఇండియా తన క్రీడా, ఫిట్‌నెస్ మరియు చురుకైన జీవనశైలికి అనుగుణమైన బ్రాండ్ల విస్తరణ లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తోంది.

పవరేడ్ ప్రత్యేకంగా విటమిన్ బి 3 మరియు ఎలక్ట్రోలైట్లు కలిగి రూపొందించబడింది. ఇది అధిక శక్తి అవసరమున్న క్రీడా సేషన్లు, శిక్షణలు మరియు చురుకైన జీవనశైలికి అనుకూలంగా ఉంటుంది. భారత మార్కెట్‌లో రెండు రిఫ్రెషింగ్ ఫ్లేవర్ వేరియంట్లు - మౌంటెన్ బ్లాస్ట్ (బ్లూ) మరియు ఫ్రూట్ పంచ్ (రెడ్) - తక్కువ కేలరీల ఫార్ములేషన్‌తో అందుబాటులోకి వచ్చినవి.

అహ్మదాబాద్‌లో ఫిబ్రవరి 22న జరిగిన ఇండియా మార్క్యూ సూపర్ 8 మ్యాచ్‌లో పవరేడ్ తన ఆన్-గ్రౌండ్ ఇంటిగ్రేషన్ ద్వారా భక్తుల మధ్య బ్రాండ్ ఉనికిని ఘనంగా ప్రదర్శించింది. బ్రాండ్ యొక్క "ఫ్యూయల్ యువర్ పవర్" ఇంటిగ్రేటెడ్ క్యాంపెయిన్, క్రికెట్ స్టార్ శుభ్‌మాన్ గిల్ మరియు ఒలింపిక్ బంగారు పతక విజేత నీరజ్ చోప్రా నాయకత్వంలో, "రోజువారీ అథ్లెట్" మనస్తత్వాన్ని హైలైట్ చేస్తుంది.

శుభ్‌మాన్ గిల్ ఇలా తెలిపారు, "క్రీడలో ఎక్కువ శ్రమ స్పాట్‌లైట్‌లకు దూరంగా – శిక్షణలో మరియు రికవరీ దశలో – జరుగుతుంది. హైడ్రేటెడ్‌గా ఉండటం . ఆ ప్రక్రియలో ప్రాథమికమైనదైనా అత్యంత ముఖ్యమైన భాగం. భారతదేశంలో పవరేడ్ ప్రారంభంతో అనుబంధం కలిగి ఉండటం నాకు ఎంతో ఆనందంగా ఉంది.

నీరజ్ చోప్రా ఇలా అన్నారు, "క్రీడలో, ముఖ్యంగా కఠినమైన శిక్షణ రోజుల్లో, తయారీ అనేది ప్రతీదానికి ఆధారం. పవరేడ్ భారతదేశంలోకి ప్రవేశించి వివిధ విభాగాల్లోని అథ్లెట్లకు మద్దతు అందించడం నిజంగా ఆనందంగా ఉంది."

పవరేడ్ 250 మి.లీ. ప్యాక్‌ను రూ. 20 మరియు 500 మి.లీ. ప్యాక్‌ను రూ. 50 ధరలో మార్చి 2026 నుండి భారతదేశంలో అందుబాటులో ఉంటుంది.

ఈ ప్రారంభం ద్వారా కోకా-కోలా ఇండియా అభివృద్ధి చెందుతున్న జీవనశైలి ధోరణులు మరియు వినియోగ సందర్భాలకు అనుగుణంగా విభిన్న, ఆరోగ్యకరమైన స్పోర్ట్స్ హైడ్రేషన్ ఎంపికలను వినియోగదారులకు అందిస్తుంది.

## శామ్‌సంగ్ భారతదేశంలో గెలాక్సీ ఎస్26 సిరీస్ ప్రారంభం



శామ్‌సంగ్ భారతదేశంలో అత్యంత ఆధునిక గెలాక్సీ ఎస్26 సిరీస్ ను ప్రీ-ఆర్డర్ కోసం అందుబాటులోకి తెచ్చింది. గెలాక్సీ ఎస్26, ఎస్26ం మరియు ఎస్26 అల్ట్రా వినియోగదారులకు అత్యంత సహజమైన ఏజెంటిక్ ఏఐ అనుభవాన్ని అందిస్తూ, రోజువారీ పనులను సులభతరం చేస్తుంది. 256జిబి వేరియంట్ కోసం ముందస్తు ఆర్డర్ చేసుకున్న వినియోగదారులు 512జిబికి ఉచిత అప్‌గ్రేడ్ పొందుతారు.

గెలాక్సీ ఎస్26 సిరీస్ అనుకూలీకరించిన చిప్‌సెట్, అప్‌గ్రేడ్ చేసిన థర్మల్ మేనేజ్‌మెంట్ మరియు 7.9మిమీ స్లిమ్ డిజైన్‌లో అత్యధిక శక్తివంతమైన ఏఐ పనితీరు, క్యామెరా మరియు డిస్ప్లే ఫీచర్లను అందిస్తుంది. ఎస్26 అల్ట్రా సూపర్-ఫాస్ట్ ఛార్జింగ్ 3.0, సూపర్ స్టేడి వీడియో, ఎపివి ప్రొఫెషనల్ వీడియో సపోర్ట్ మరియు ఫోటో అసిస్ట్ సూట్ వంటి సాంకేతికతలను కలిగి ఉంది.

ఏఐ ఆధారిత కాల్ స్క్రీనింగ్ తెలియని కాలర్‌లను గుర్తిస్తుంది,ఉద్దేశ్యాన్ని సంగ్రహిస్తుంది, వినియోగదారులు కాల్‌లను సురక్షితంగా నిర్వహించడంలో సహాయపడుతుంది. యాప్‌లు సున్నితమైన డేటాకు యాక్సెస్‌ను అభ్యర్థించినప్పుడు గోప్యతా హెచ్చరికలు నిజ సమయంలో వినియోగదారులకు తెలియజేస్తాయి, తద్వారా అను మతులను స్పష్టత, నియంత్రణతో నిర్వహించవచ్చు.

ఈ సందర్భంగా శామ్‌సంగ్ సౌత్‌వెస్ట్ ఆసియా ప్రెసిడెంట్, సీఈఓ జేబీపార్క్ మాట్లాడుతూ, "గెలాక్సీ ఎస్26 సిరీస్ ప్రజలు ఎలా జీవిస్తారు, ఎలా పనిచేస్తారు అనే విషయాన్ని అర్థం చేసుకోవడానికి రూపొందించబడింది. ఇది ఏజెంటిక్ ఏఐతో శామ్‌సంగ్కి కొత్త దిశను సూచిస్తుంది, ఇది సాధారణ పనులనునిశ్శబ్దంగా నిర్వహిస్తుంది, తద్వా రా మీరు నిజంగా ముఖ్యమైన వాటిపైదృష్టి పెట్టవచ్చు: కుటుంబంతో సమయం గడపడం, ఉత్పాదకతను పెంచ డం,రోజువారీ క్షణాలను ఆస్వాదించడం. బెంగళూరు, నోయిడా ఆర్ అండ్ డి కేంద్రాల నుండి మా ఇంజనీర్లు దీని అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు.గెలాక్సీ ఎస్26 సిరీస్ కూడా నోయిడా లోని మా ఫ్యాక్టరీలో తయారు చేయబడుతుందని నేను గర్వంగా తెలియజేస్తున్నాను" అని అన్నారు.

ఏఐ ఆధారిత గెలాక్సీ టూల్స్ వినియోగదారులకు స్మార్ట్ ఫోటో, వీడియో ఎడిటింగ్, డాక్యుమెంట్ స్కానింగ్, నడ్జ్ రిమైండర్స్ వంటి పనులను ఆటోమేటిక్‌గా చేయగల సామర్థ్యాన్ని ఇస్తాయి.

భద్రత, గోప్యతా ఫీచర్లలో గెలాక్సీ ఎస్26 సిరీస్ పిక్సెల్ స్థాయి గోప్యతా డిస్ప్లే, ప్రైవేట్ ఆల్బమ్, ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్, ఆపరేటింగ్ సిస్టమ్ అప్‌గ్రేడ్‌లు మరియు భద్రతా నవీకరణలను అందిస్తుంది. వినియోగదారులు శామ్‌సంగ్ లైవ్, ప్రధాన రిటైల్ స్టోర్లు మరియు www.samsung.com/in/live-offers/ ద్వారా ప్రీ-ఆర్డర్ చేయవచ్చు. షేడ్ కలర్ ఆప్షన్లలో కోబాల్ట్ వైలెట్, వైట్, బ్లాక్, స్కై బ్లూ, పింక్ గోల్డ్ మరియు సిల్వర్ షాడో ఉన్నాయి.

## అబాట్ -మధుమేహ చికిత్సలో వ్యూహాత్మక భాగస్వామ్యం




నోవో నార్డిస్క్ ఇండియాతో భాగస్వామ్యంగా అబాట్, టైప్ 2 మధుమేహ నిర్వహణ కోసం సెమాగ్లుటైడ్ (ఓజెంపిక్)ను 'ఎక్స్‌టెన్సియర్' పేరుతో భారతదేశంలో వాణిజ్యీకరించనున్నట్లు ప్రకటించింది. ఈ భాగస్వామ్యం జీఎల్‌పి-1 రంగంలో నోవో నార్డిస్క్ శాస్త్రీయ నాయకత్వాన్ని, అబాట్ బలమైన పంపిణీ నెట్‌వర్క్‌ను మిళితం చేస్తూ అధునాతన, సాక్ష్యాధారిత చికిత్సలకు ప్రాప్యతను విస్తరించడంపై దృష్టి సారిస్తుంది. ఎక్స్‌టెన్సియర్ శక్తివంతమైన హెచ్‌బిఎ1సి తగ్గింపు, బరువు తగ్గింపు ప్రయోజనాలు మరియు గుండె, మూత్రపిండాల ప్రమాద తగ్గింపును అందిస్తుందని క్లినికల్ అధ్యయనాలు చూపించాయి. భారతదేశంలో పెరుగుతున్న మధుమేహ భారాన్ని దృష్టిలో ఉంచుకుని, సమగ్ర డయాబెటిస్ నిర్వహణకు ఈ భాగస్వామ్యం ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుందని సంస్థలు పేర్కొన్నాయి.

## ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇండెక్స్ గ్యారంటీడ్ యాన్యుటీ ప్లస్

ADITYA BIRLA CAPITAL
LIFE INSURANCE

ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్‌కు చెందిన "ఇండెక్స్ గ్యారంటీడ్ యాన్యుటీ ప్లస్" పథకానికి భారత బీమా నియంత్రణ మరియు అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డీఏఐ) ఆమోదం లభించింది. ఇండెక్స్ ఆధారిత యాన్యుటీ తరహాలో ఇది మొదటి ఉత్పత్తిగా నిలిచింది. ఈ హైబ్రిడ్ రిటైర్మెంట్ పథకం జీవితకాలం పాటు గ్యారంటీడ్ ఆదాయంతో పాటు నిఫ్టీ 50 సూచీ పనితీరుకు అనుసంధానమైన వేరియబుల్ ఆదాయాన్ని అందిస్తుంది. పాలసీదారులు గ్యారంటీడ్ మరియు వేరియబుల్ భాగాల నిష్పత్తిని తమ అవసరాలకు అనుగుణంగా ఎంచుకునే వీలుతో పాటు లైఫ్ యాన్యుటీ, రిటర్న్ ఆఫ్ పర్చేజ్ ప్రైస్, డిఫర్డ్ యాన్యుటీ వంటి ఎంపికలు అందుబాటులో ఉంటాయి. సింగిల్ ప్రీమియం లేదా 2--10 సంవత్సరాల చెల్లింపు విధానాలతో రూపొందించిన ఈ పథకం రిటైర్మెంట్‌లో స్థిరత్వం మరియు వృద్ధి అవకాశాలను మేళవించిన సరికొత్త పరిష్కారంగా 2026 మార్చిలో మార్కెట్‌లోకి రానుంది.

## లామోట్రిజిన్ ఓడిటి యుఎస్ఎఫ్డిఎ ఆమోదం అలెంబిక్

Alembic
Touching Lives over 100 years

ముంబై ఆధారంగా ఉన్న అలెంబిక్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ యుఎస్ఎఫ్డిఎ నుండి లామోట్రిజిన్ ఓరల్లీ డిస్‌ఇంటిగ్రేటింగ్ టాబ్లెట్లు యుఎస్‌పి 25 మి.గ్రా, 50 మి.గ్రా, 100 మి.గ్రా, 200 మి.గ్రా లకు తుది ఆమోదం పొందింది. ఈ మందు గ్లాక్సోస్మిత్‌క్లైన్ ఎల్ఎల్‌సి యొక్క లామిక్టల్ ఓడిటి తో సమానంగా ఉంటుంది మరియు పాక్షిక-ప్రారంభ, ప్రైమరీ జనరలైజ్డ్ టానిక్-క్లోనిక్, లెన్నాక్స్-గ్యాస్టాట్ సిండ్రోమ్ మూర్ఛల చికిత్స, పెద్దల్లో ఎఇడి మోనోథెరపీ మార్పులు, అలాగే బైపోలార్ x డిజార్డర్ మూడ్ ఎపిసోడ్‌ల నిర్వహణలో ఉపయోగించబడుతుంది. ఐక్యూవిఐఎ ప్రకారం, ఈ ఉత్పత్తికి యుఎస్‌వి 27 మిలియన్ల మార్కెట్ అంచనా ఉంది, మరియు అలెంబిక్ ఇప్పటికే 235 అండా ఆమోదాలను సాధించింది.

## టాటా హైడ్రోజన్ ట్రక్కులు వీఓసీ పోర్ట్‌తో భాగస్వామ్యం




భారతదేశపు టాటా మోటార్స్ వీ.ఓ. చిదంబరనార్ పోర్ట్ అథారిటీతో 40 గ్రీన్ హైడ్రోజన్-ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్ (హెచ్2 ఐస్) ప్రైమ్ మూవర్‌లను పోర్టులో వెూహరించడానికి అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ ప్రాజెక్టు నికర-సున్నా ఉద్గారాల లక్ష్యంతో, హెచ్2ఐస్ ట్రక్కుల ట్రయల్స్ మరియు దశలవారీగా మోహరించడాన్ని చేపడుతుంది. పోర్ట్ 2 మెగావాట్లు ఎలక్ట్రోలైజర్ మరియు హైడ్రోజన్ రీఫ్యూయలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తూ గ్రీన్ హైడ్రోజన్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ప్రాజెక్టులో ప్రైమా 55-టన్నుల ప్రైమ్ మూవర్‌లను ఉపయోగించి భద్రత, ఉత్పాదకత మరియు స్థిరమైన రవాణా లక్ష్యాలను చేరుకోవడం లక్ష్యం. టాటా మోటార్స్ ఇప్పటికే భారతదేశంలో వివిధ ప్రత్యామ్నాయ ఇంధన వాహనాల విస్తృత పోర్ట్‌ఫోలియోతో ముందంజలో ఉంది.

## మహీంద్రా తెలంగాణలో కొత్త రోటేవేటర్ సిరీస్ ప్రారంభం




మహీంద్రా ఓ మహీంద్రా ఇండియా తెలంగాణలో తన కొత్త రోటేవేటర్ సిరీస్‌ను ప్రవేశపెట్టింది, దీని బోల్డ్ న్యూ లుక్ మరియు విస్తృత మాస్ట్ డిజైన్ ప్రగతిశీల రైతుల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడి, హెవీ డ్యూటీ పనితీరును మరియు మెరుగైన మన్నికను అందిస్తుంది. 4--9 అడుగుల శ్రేణిలో అందుబాటులో ఉన్న కొత్త రోటేవేటర్లు మహావేటర్, మహావేటర్ హెచ్‌డి, సూపర్‌వేటర్ మరియు గైరోవేటర్ జెడ్ఎల్ఎక్స్ం మోడళ్లలో లభిస్తాయి. త్రివర్ణ-ఎడిషన్ మోడళ్లు భారతీయ వ్యవసాయ సంప్రదాయం మరియు బలాన్ని ప్రతిబింబిస్తాయి, అలాగే 'ఇంటెలిజెంట్ రోటేవేటర్' బ్లూటూత్ సాంకేతికతతో ఫీల్డ్ డేటాను రియల్ టైంలో యాప్‌కు ప్రసారం చేయగలదు. ఈ సిరీస్ మహీంద్రా విస్తృతమైన, విశ్వసనీయ మరియు సమర్థవంతమైన వ్యవసాయ పరికరాల పోర్ట్‌ఫోలియోలో కొత్త మైలురాయి చేర్చింది.

## రబీ సీజన్‌కు పీఎంఎఫ్‌బీవై పాలసీల పంపిణీ

SBI general INSURANCE
SURAKSHA AUR BHAROSA DONO

ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ 2025-26 రబీ సీజన్ సందర్భంగా ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద 'మేరీ పాలసీ మేరే హాథ్' కార్యక్రమంలో భాగస్వామ్యమవుతోంది. ఫిబ్రవరి 15 నుంచి మార్చి 15, 2026 వరకు నిర్వహించనున్న ఈ ప్రచారంలో రైతులకు పంట బీమా పాలసీలను నేరుగా వారి ఇంటి ముంగిట అందించడం, బీమా ప్రయోజనాలు, రిస్క్ కవరేజీ, నమోదు మరియు క్లెయిమ్ ప్రక్రియలపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం. మధ్యప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఒడిషా, అస్సాం, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఫసల్ బీమా పాఠశాలలు, వర్క్‌షాప్‌లు, గ్రామస్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనుంది. భౌతిక కార్యక్రమాలతో పాటు డిజిటల్ మరియు సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా ప్రచారం చేపట్టి రైతులకు ఆర్థిక భద్రత, పంట రిస్కుల నుంచి రక్షణ కల్పించడంపై సంస్థ తన నిబద్ధతను పునరుద్ఘాటించింది.

## కళ్యాణ్ జ్యువెలర్స్ తో హోలీ కోసం రంగురంగుల జ్యువెల్స్



కళ్యాణ్ జ్యువెలర్స్ హోలీ సీజన్ కోసం ప్రత్యేకంగా డిజైన్ చేసిన రంగురంగుల, పాతుకుపోయిన వైభవాన్ని కలిగిన బంగారు మరియు రత్నాల సెట్‌లను ప్రవేశపెట్టింది. బహుళ-రంగు రత్నాలు, సంక్లిష్టమైన బంగారు పని మరియు సున్నితమైన ముత్యాలు ప్రతి ముక్కలో పండుగ ఉల్లాసాన్ని ప్రతిబింబిస్తాయి. ఇందులో కలిడోస్కోప్ ఆఫ్ జాయ్, మల్టీకలర్ హెరిటేజ్, ఎమరాల్డ్ ఓ రూబీ డైమండ్, మరియు పొడవైన మల్టీకలర్ నెక్లెస్ వంటి ప్రత్యేక సెట్‌లు ఉన్నాయి, ఇవి క్లాసిక్ లేదా పాస్టెల్ దుస్తులతో సరిపోయేలా రూపొందించబడ్డాయి. ప్రతి డిజైన్ హోలీ ఉత్సవాలకు ఆధునిక వైభవాన్ని, సాంప్రదాయ సొగసుతో మిళితం చేస్తూ పండుగ శోభను పెంచుతుంది.




# ఇరాన్-ఇజ్రాయెల్ నడుమ భీకర యుద్ధం

**అమెరికన్ సేనల దాడుల్లో ఇరాన్ సేనలు విలవిల-పలువురు ఉన్నత సైనికాధికారులు మృతి చెందినట్టు వార్తలు-.. గల్ఫ్ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ హై అలర్ట్!-గగన యానంపైనా ఆంక్షల విధింపు-పశ్చిమ, మధ్య ఆశియాలలో అనేక విమాన ప్రయాణాలకు అంతరాయం**



న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో వేగంగా మారుతున్న భౌగోళిక రాజకీయ పరిణామాలపై భారతదేశం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న భీకర యుద్ధం మరియు గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న అస్థిరతపై భారత విదేశాంగ శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు అంతర్జాతీయ శాంతికి, భద్రతకు పెను ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని భారత్ హెచ్చరించింది. ముఖ్యంగా పౌరులు, విద్యాసంస్థలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరగడం అత్యంత ఆందోళనకరమని భారత ప్రభుత్వం అభిప్రాయపడింది.

పశ్చిమాసియాలో సుమారు కోటి మందికి పైగా భారతీయులు నివసిస్తున్న నేపథ్యంలో, అక్కడి భద్రతా పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం నిశితంగా గమనిస్తోంది. యుద్ధ మేఘాల కారణంగా విమాన ప్రయాణాలకు అంతరాయం ఏర్పడటం, ముఖ్యంగా ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వల్ల విదేశీ ప్రయాణికులకు ఇబ్బందులు కలగడంపై విదేశాంగ శాఖ స్పందించింది. సంబంధిత దేశాలు సంయమనం పాటించాలని, తక్షణమే హింసను వీడి చర్చల దిశగా అడుగులు వేయాలని భారత్ కోరింది.

గల్ఫ్ దేశాల్లో స్థిరత్వం దెబ్బతింటే అది ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతుందని విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ ప్రాంతంలోని తమ పౌరుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, అవసరమైన చోట ఎంబసీల ద్వారా ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేస్తున్నామని తెలిపింది. రణరంగంగా మారిన పశ్చిమాసియాలో శాంతి నెలకొనేందుకు అంతర్జాతీయ సమాజం సమన్వయంతో పనిచేయాలని భారత్ పిలుపునిచ్చింది.

**గనతల ప్రయాణాలపై తీవ్ర ప్రభావం**

మరోవైపు పశ్చిమ ఆసియాలో ఇరాన్.. ఇజ్రాయెల్ మధ్య రాజుకున్న యుద్ధ జ్వాలలు గగనతల ప్రయాణాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (శంషాబాద్) పై కూడా ఈ యుద్ధ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. శంషాబాద్ నుండి పశ్చిమ ఆసియా దేశాలకు వెళ్లాల్సిన సుమారు 10 విమానాలు ఇప్పటికే రద్దయ్యాయి. గల్ఫ్ ప్రాంతానికి ప్రయాణించే వారు.. అక్కడ నుండి ఇతర దేశాలకు వెళ్లే ప్రయాణికులు విమానాశ్రయంలోనే చిక్కుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేవలం హైదరాబాద్‌లోనే కాకుండా దేశంలోని ఢిల్లీ.. ముంబై.. బెంగళూరు వంటి ప్రధాన విమానాశ్రయాల నుండి ఇరాన్.. ఇజ్రాయెల్ వైపు వెళ్లాల్సిన అన్ని విమాన సర్వీసులు రద్దు కావడం గమనార్హం. ప్రయాణానికి సిద్ధమయ్యే వారు విమానాశ్రయానికి బయలుదేరే ముందే తమ సంబంధిత విమానయాన సంస్థల ప్రతినిధులను సంప్రదించి విమాన



స్థితిగతులను సరిచూసుకోవాలని స్పష్టం చేశారు. ఎయిర్ ఇండియా, ఇండిగో వంటి ప్రముఖ సంస్థలు ఇప్పటికే తమ ప్రయాణికులకు సందేశాల ద్వారా సమాచారం అందిస్తున్నప్పటికీ.. ప్రయాణికులు స్వయంగా వెబ్‌సైట్లు లేదా హెల్ప్‌లైన్ నంబర్ల ద్వారా ధృవీకరించుకోవడం ఉత్తమమని సూచించారు. యుద్ధం కారణంగా గగనతల వినియోగంపై ఆంక్షలు విధించడం వల్ల విమానాలు సుదీర్ఘ మార్గాల్లో ప్రయాణించాల్సి వస్తోంది. దీనివల్ల ప్రయాణ సమయం పెరగడంతో పాటు ఇంధన ఖర్చులు కూడా భారమయ్యే అవకాశం ఉంది. ఢిల్లీ విమానాశ్రయం నుండి యూరప్, అమెరికా, మధ్యప్రాచ్య దేశాలకు వెళ్లే ప్రయాణికులపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులు చక్కబడే వరకు ప్రయాణాల్లో అనిశ్చితి కొనసాగవచ్చని.. కాబట్టి ప్రయాణికులు విమానయాన సంస్థల నుండి వచ్చే తాజా సమాచారాన్ని నిరంతరం గమనిస్తూ ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

**ఇరాన్ ఆర్మీ చీఫ్ , గార్డ్స్ కమాండర్ల మృతి**

అమెరికా- ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ రక్షణ మంత్రి మృతి చెందారు. అజీజ్ నాసీర్‌జాదే మృతి చెందాడని రాయిటర్స్ కథనం వెల్లడించింది. ఇప్పటికే ఇరాన్ ఆర్మీ చీఫ్ అమీర్ హతామీ మృతి చెందిన విషయం తెలిసిందే. అయి-ంతే.. రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ మహమ్మద్ పాక్‌పూర్ సైతం మృతి చెందినట్లు రాయిటర్స్ వెల్లడించింది. ఇజ్రాయెల్--అమెరికా సంయుక్త దాడుల నేపథ్యంలో ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నాసీర్‌జాదే మరణించారనే వార్తలు సోషల్ మీడియాలో వేగంగా వ్యాపించాయి. అయితే.. ఇప్పటికే ఆర్మీ చీఫ్ చనియారన్న వార్తలపై ఇరాన్ స్పందించింది. "ఆర్మీ చీఫ్ అమీర్ హతామీ సురక్షితంగానే ఉన్నారు. ఆయన తన విధులను యథావిధిగా నిర్వహిస్తున్నారు" అని ఇరాన్ సైనిక వర్గాలు అధికారిక ప్రకటనలో వెల్లడించాయి. టెహ్రాన్‌పై జరిగిన క్షిపణి దాడుల్లో హతామీ మృతి చెందినట్టు వచ్చిన వార్తలను ఇరాన్ ఖండించింది. అయితే.. ప్రస్తుతం రక్షణ మంత్రి విషయంలో మాత్రం ఇరాన్ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు.



## పాక్‌పై ట్రంప్ ప్రశంసలు..
# ప్రధాని మోడీదీపై కాంగ్రెస్ విమర్శలు




న్యూఢిల్లీ : పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రశంసలు కురిపించడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. గతేడాది పహల్గామ్‌లో ఉగ్ర దాడులకు కారణమైన వారిని ట్రంప్ కొనియాడటమేంటని ప్రశ్నించింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించింది.

అఫ్గానిస్థాన్‌తో యుద్ధంలో పాకిస్థాన్‌కు డొనాల్డ్ ట్రంప్ పూర్తిగా మద్దతు పలకడం భారత విదేశాంగ విధానానికి ఎదురుదెబ్బ అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించిన ఆయన.. ఇప్పటికే అమెరికాతో మన ఆర్థిక దౌత్యం పూర్తిగా విఫలమైందన్నారు. వాణిజ్య ఒప్పందం తర్వాత కూడా భారత్ నుంచి దిగుమతి చేసుకొనే సోలార్ మాడ్యూల్స్‌పై ట్రంప్ భారీ సుంకాలు విధించిన విషయాన్ని గుర్తుచేశారు. మన వ్యూహాత్మక దౌత్యానికి అధ్యక్షుడు ట్రంప్ పదేపదే అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు.

పాక్‌పై ట్రంప్ ప్రశంసలు..

పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నవేళ అమెరికా అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ యుద్ధాన్ని ఆపడంలో జోక్యం చేసుకుంటారా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. 'జోక్యం చేసుకుంటా. కానీ, పాక్ వైపు ఉంటా. అక్కడి ప్రధాని, సైనిక జనరల్‌లను ఎంతో గౌరవిస్తా. పాక్ అద్భుతంగా పనిచేస్తోందని.

# కాకినాడ జిల్లాకు ఇవి పరిపాటే

**ప్రతీ రెండు సంవత్సరాలకు భారీ పేలుడు, అగ్ని ప్రమాదాలు పదేళ్ళలో 60 మందికిపైనే మృతి-బాధితులకు నష్టపరిహారం అందని పరిస్థితులు కూడా లేకపోలేదు.**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి

ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి కాకినాడ జిల్లాలో భారీ పేలుళ్లు, అగ్నిప్రమాదాలు జరిగినట్టు అధికారులు చెబుతున్నారు. ఎక్కువగా బాణా సంచా తయారీ కేంద్రాల్లోనూ, గ్యాస్ పైప్ లైన్లు లీకు కావడం, పరిశ్రమల్లో రియాక్టర్లు, బాయిలర్లలో ఎక్కువగా జరిగాయి. ప్రతీ అగ్ని ప్రమాదం కనీసం పదిమందిని పెట్టన పెట్టుకున్నాయి. ఈ పేలుళ్లు పరిశ్రమల భద్రత, బాణాసంచా తయారీ కేంద్రాల నియంత్రణ, గ్యాస్ పైప్‌లైన్ నిర్వహణల అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం వలనే జరుగుతున్నాయని అక్కడి ప్రజలు చెబుతున్నారు.. ప్రతి ఘటన తర్వాత అధికారులు తనిఖీలు చేపట్టినా, పునరావృతం అవుతున్న ప్రమాదాలు కట్టుదిట్టమైన అమలు అవసరాన్ని సూచిస్తున్నాయి. వేట్లపాలెం ప్రమాదం నేపథ్యంలో గతంలో జరిగిన పేలుళ్లు , అగ్ని ప్రమాదాల వివరాలు ఇవి

**2014 జూన్ 27 – నాగారం గ్యాస్ పైప్‌లైన్ పేలుడు**

తూర్పు గోదావరి జిల్లాగా ఉన్న కాలంలో నాగారం గ్రామ సమీపంలో గెయిల్ గ్యాస్ పైప్‌లైన్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో అధికారిక లెక్కల ప్రకారం 22 మందికి పైగా మృతి చెందగా, 30 మందికిపైగా గాయపడ్డారు. పలువురు పూర్తిగా కాలిన గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. కేంద్ర చమురు శాఖ ఏర్పాటు చేసిన దర్యాప్తు కమిటీ నివేదికలో పైప్‌లైన్‌లో గ్యాస్ లీకేజీ, నిర్వహణలో లోపాలు, స్థానిక స్థాయిలో పర్యవేక్షణ లోపం వంటి అంశాలు ప్రస్తావించబడ్డాయి. బాధిత కుటుంబాలకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాయి. మృతుల కుటుంబాలకు లక్షల్లో ఆర్థిక సహాయం, గాయపడిన వారికి వైద్య ఖర్చులు భరించడం వంటి చర్యలు తీసుకున్నారు.

**2014 అక్టోబర్ -- బాణాసంచా తయారీ కేంద్రం పేలుడు**

కాకినాడ సమీపంలోని అనధికార బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడులో 13 నుండి 17 మంది వరకు మృతి చెందినట్లు వివిధ నివేదికలు పేర్కొన్నాయి. మృతుల్లో మహిళా కార్మికులు అధికంగా ఉన్నారు. పోలీసు దర్యాప్తులో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, అనుమతులు లేకుండా నిల్వలు ఉంచడం వంటి అంశాలు బయటపడ్డాయి. యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయి.

**2021 మార్చి 12 -- సర్పవరం పరిశ్రమ రియాక్టర్ పేలుడు**

సర్పవరం సమీపంలోని రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. పరిశ్రమలో రసాయన మిశ్రమం అధిక పీడనానికి లోనవడం వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక నివేదికలు సూచించాయి. ఫ్యాక్టరీల తనిఖీ విభాగం నోటీసులు జారీ చేసి, భద్రతా మార్గదర్శకాలు కట్టుదిట్టం చేయాలని ఆదేశించింది.

**వకలపూడి చక్కెర కర్మాగారం పేలుడు**

వకలపూడి ప్రాంతంలోని చక్కెర శుద్ధి కర్మాగారంలో బాయిలర్ విభాగంలో పేలుడు సంభవించింది. ఇద్దరు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. షార్ట్ సర్క్యూట్ కారణమా లేదా యంత్ర లోపమా అనే అంశంపై సాంకేతిక బృందం విచారణ చేపట్టింది. పరిశ్రమ నిర్వహణపై కేసు నమోదు చేసి, భద్రతా ప్రమాణాల అమలుపై పర్యవేక్షణ పెంచారు. అయినా కాకినాడకు ఇవి పరిపాటే.



# కాంగ్రెస్ దేశ ప్రతిష్ఠను దిగజార్చుతోంది

**ముస్లిం లీగ్లా ద్వేషపూరిత రాజకీయాలు చేస్తోంది-విదేశీ ప్రతినిధుల ముందు భారత్ను తక్కువ చేసారు-చొక్కాలు విప్పి, చేసిన నిరసనకు పురిగొల్పిన నేతలు-రాజస్థాన్ పర్యటనలో ప్రధాని మోడీ- హెచ్పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించిన ప్రధాని**

అజ్మీర్‌: విభజనకు కారణమైన ముస్లింలీగ్ మనస్తత్వాన్ని నేడు కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. శనివారం రాజస్థాన్లోని అజ్మీర్లో హెచ్పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతూ, ఆయన కాంగ్రెస్ను లక్ష్యంగా చేసుకున్నారు.

'గతంలో ముస్లింలీగ్ అనుసరించిన ద్వేషపూరిత రాజకీయాలు దేశ విభజనకు దారితీశాయి. నేడు కాంగ్రెస్ కూడా అదే దారిలో నడుస్తూ దేశ ప్రతిష్ఠను దిగజార్చుతోంది. ముఖ్యంగా ఏఐ సమ్మిట్ వంటి అంతర్జాతీయ వేదికల వద్ద కాంగ్రెస్ అనుబంధ సంస్థలు (ఐవైసీ) చొక్కాలు విప్పి చేసిన నిరసన, విదేశీ ప్రతినిధుల ముందు భారత్ను తక్కువ చేసి చూపాయి' అని మోదీ అన్నారు.

**లీకేజీలకు చెక్**

రాజస్థాన్లో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పుడు పేపర్ లీకేలు యువత భవిష్యత్తును అంధకారం చేశాయని, ప్రస్తుత బీజేపీ సర్కార్ వాటికి అడ్డుకట్ట వేసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుమారు 21వేల మంది యువతకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఆయన, "గతంలో పేపర్ లీకేజీ వార్తలు వినేవాళ్లం. ఇప్పుడు నియామక పత్రాల పంపిణీ చూస్తున్నాం" అన్నారు.

**ఆడబిడ్డల కోసం**

ఇక మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, దేశవ్యాప్తంగా గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం హెచ్పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అజ్మీర్లో ప్రధాని మోదీ ప్రారంభించారు. 14 ఏళ్ల వయస్సున్న బాలికలకు ఈ టీకాలను ఉచితంగా అందించే కార్యక్రమం 1.15 కోట్ల మందికి లబ్ధి చేకూరనుందని ఆయన చెప్పారు. రాజస్థాన్లో రూ.16,680 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేసిన ఆయన, నేడు ఆ రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధితో దూసుకుపోతోందని అన్నారు.

ఈ వ్యాక్సిన్ 2006లో అందుబాటులోకి రాగా.. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు 50 కోట్ల డోసులు పంపిణీ చేశారు. దీంతో పలు దేశాల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లు గణనీయంగా తగ్గినట్లు అంచనా. 160 దేశాల్లో ఇప్పటికే ఈ టీకా పంపిణీ కార్యక్రమం అమల్లో ఉండగా.. వీటిలో 90 దేశాలు సింగిల్ డోసులు అందిస్తున్నాయి. ప్రపంచంలో క్యాన్సర్ బాధితుల సంఖ్యాపరంగా చైనా, అమెరికా తర్వాత భారత్ మూడో స్థానంలో ఉంది. 2040 నాటికి దేశంలో క్యాన్సర్ రోగుల సంఖ్య ఏటా 20 లక్షలకు చేరే అవకాశం ఉందని అంచనా. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఏటా 2 కోట్ల మంది క్యాన్సర్ బారిన పడుతుండగా.. వీరిలో 15 లక్షల మంది భారతీయులే ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి.

**ఏటా 1.15 కోట్ల మంది బాలికలకు టీకా**

ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా సుమారు 1.15 కోట్ల మంది 14 ఏళ్ల వయ-స్సు గల బాలికలకు టీకాలు వేయాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ డ్రైవ్ ప్రారంభం కానుంది. కేంద్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వస్థ నారి' విజన్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. ప్రైవేట్ మార్కెట్‌లో వేల రూపాయల ఖరీదు చేసే ఈ టీకాను, ప్రభుత్వం పూర్తి ఉచితంగా అందిస్తోంది. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఈ టీకా లభిస్తుంది. నిర్దేశిత కేంద్రాల్లో రోజూ టీకాలు వేయించుకోవచ్చు. మొదటి మూడు నెలల పాటు ఈ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తారు. ఈ 90 రోజుల కాలంలో అర్హులైన బాలికలకు రోజూ టీకా వేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆ తర్వాత, ఇది దేశవ్యాప్త సాధారణ రోగనిరోధక షెడ్యూల్‌లో చేర్చుతారు.

**తల్లిదండ్రుల అనుమతితోనే టీకాలు**

హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌లో భాగంగా 'గార్డసిల్ 4' అనే క్వాడ్రివాలెంట్ వ్యాక్సిన్‌ను వేయనున్నారు. ఇది క్యాన్సర్‌కు కారణమయ్యే హెచ్‌పీవీ రకాలు 16, 18తో పాటు, ఇతర వైరల్‌ల నుంచి రక్షణ కల్పిస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, భారత జాతీయ సాంకేతిక సలహా బృందం సిఫార్సుల మేరకు, 14 ఏళ్ల బాలికలకు ఒక్క డోస్ టీకా కూడా సరిపోతుంది. వ్యాక్సినేషన్ ప్రక్రియలో ఎటువంటి లోపాలు లేకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. ఈ టీకా కార్యక్రమాన్ని శిక్షణ పొందిన మెడికల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించేలా ఏర్పాట్లు చేసింది. టీకా వేసిన తర్వాత తలెత్తే సైడ్ ఎఫెక్ట్స్ ఎదుర్కోవడానికి వ్యాక్సినేషన్ కేంద్రాలను అత్యవసర సదుపాయాలున్న ఆసుపత్రులతో అనుసంధానించారు. అయితే తల్లిదండ్రులు లేదా సంరక్షకుల నుంచి 'ఇన్ఫార్మ్డ్ కన్సెంట్' తీసుకున్న తర్వాతే టీకా ఇస్తారు.

**ఎందుకు ఈ టీకా అత్యవసరం?**

దేశంలోని మహిళల్లో సంభవిస్తున్న క్యాన్సర్ మరణాల్లో గర్భాశయ క్యాన్సర్ రెండో అతిపెద్ద కారణం. 2022 గ్లోబోకాన్ డేటా ప్రకారం, భారత్‌లో ఏటా 1.2 లక్షల కొత్త కేసులు నమోదవుతుండగా, సుమారు 80,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. గర్భాశయ క్యాన్సర్‌ను టీకా, ముందస్తు స్క్రీనింగ్ ద్వారా 100శాతం నివారించవచ్చని మెజారిటీ ప్రజలకు తెలియకపోవడమే ఈ మరణాలకు ప్రధాన కారణం. ఈ అంతరాన్ని పూడ్చేందుకే ప్రభుత్వం ఈ జాతీయ స్థాయి ప్రచారాన్ని చేపట్టింది. ఈ మరణాలను అడ్డుకోవడానికి వ్యాక్సినేషన్, ముందస్తు పరీక్షలే ఏకైక మార్గమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 50 కోట్ల డోస్‌ల హెచ్‌పీవీ వ్యాక్సిన్ విజయవంతంగా పంపిణీ చేశారు. హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), ఫోగ్సీ (ఫోగ్సి) పూర్తి మద్దతు తెలిపాయి. ఇప్పటికే 30,000 మంది వైద్యులకు ఈ టీకా కౌన్సెలింగ్‌పై శిక్షణ ఇచ్చారు.

టీకా సరఫరాలో ఎటువంటి కొరత రాకుండా ఉండేందుకు గ్లోబల్ వ్యాక్సిన్ అలయన్స్ సహకారంతో ప్రభుత్వం ముందే తగినన్ని డోసులను సేకరించింది. ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు వారి జనాభా ప్రాతిపదికన టీకా డోసులను సరఫరా చేశారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలకు ఈ కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించారు.

# మా మాట వినకుంటే నాశనమే

## ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

**ఇరాన్పై భారీ దాడులకు దిగిన ఇజ్రాయెల్- మిత్రదేశానికి తోడుగా రంగంలోకి దిగిన అమెరికా**

వాషింగ్టన్ : పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్ అణు స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్, అమెరికా దళాలు సైనిక చర్యలు ప్రారంభించాయి. ఆ ఆపరేషన్ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ధ్రువీకరించారు. ఇరాన్‌పై అమెరికా--ఇజ్రాయెల్ సంయుక్త సైనిక దాడులపై తొలిసారిగా అధికారికంగా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలు తమ జాతీయ భద్రతను కాపాడుకోవడమే ఆపరేషన్ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. . ఇరాన్ అణు కార్యక్రమాన్ని మళ్లీ పునర్నిర్మించేందుకు ప్రయత్నిస్తోందని, దీర్ఘ శ్రేణి క్షిపణుల తయారీలో వేగం పెంచిందని ఆయన ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో తాము మౌనంగా ఉండలేమని తెలిపారు.

ట్రంప్ మాట్లాడుతూ, ఇటీవల కొంత సమయం క్రితమే అమెరికా సైన్యం ఇరాన్ భూభాగంలో పోరాట చర్యలు ప్రారంభించిందని ధ్రువీకరించారు. ఇరాన్ పాలకుల నుంచి ఎదురవుతున్న ముప్పులను పూర్తిగా నిర్మూలించడం ద్వారా అమెరికా ప్రజలను, విదేశాల్లోని తమ దళాలను రక్షించడమే లక్ష్యమన్నారు. ఇరాన్ ప్రభుత్వం ప్రపంచ ఉగ్రవాదానికి ప్రధాన మద్దతుదారుగా మారిందని, అనేక తీవ్రవాద గ్రూపులకు సహాయం చేస్తోందని విమర్శించారు.

అలాగే, గత 40 ఏళ్లుగా ఇరాన్ పాలకులు అమెరికాకు మరణం అంటూ విద్వేష నినాదాలు చేస్తున్నారని ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికా సైనిక స్థావరాలు, మిత్రదేశాలపై దాడులకు ప్రోత్సాహం ఇస్తున్నారని ఆరోపించారు. తమ సొంత దేశ ప్రజలు నిరసనలు వ్యక్తం చేస్తే వారినే వీధుల్లో కాల్చి చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పాలన దగ్గర అణ్వాయుధాలు ఉంటే ప్రపంచానికి పెద్ద ప్రమాదమని హెచ్చరించారు.

ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ తో కలిసి అమెరికా సంయుక్తంగా భారీ సైనిక చర్యలు చేపట్టిందన్నారు. ఇరాన్ క్షిపణి తయారీ కేంద్రాలు, ఆయుధ పరిశ్రమలు, వ్యూహాత్మక సైనిక స్థావరాలపై లక్ష్యబద్ధ దాడులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా క్షిపణి వ్యవస్థలు, రక్షణ మౌలిక వసతులను నేలమట్టం చేయడమే లక్ష్యమని తెలిపారు. అవసరమైతే ఇరాన్ నావికాదళ సామర్థ్యాన్ని కూడా పూర్తిగా దెబ్బతీస్తామని స్పష్టం చేశారు.

అణు ఒప్పందాల విషయంలో ఇరాన్ అస్పష్టంగా వ్యవహరిస్తోందని ట్రంప్ అన్నారు. అంతర్జాతీయ సమాజం ఎన్నిసార్లు హెచ్చరించినా, తమ మాట వినకుండా అణు కార్యక్రమాన్ని విస్తరిస్తోందని విమర్శించారు. ఇక దీన్ని సహించలేమని, అణ్వాయుధాల అభివృద్ధిని పూర్తిగా అడ్డుకుంటామని చెప్పారు. ఇరాన్ దగ్గర ఎప్పటికీ అణు బాంబు ఉండకూడదనేది తమ ప్రభుత్వ స్పష్టమైన విధానమని మరోసారి పునరుద్ఘాటించారు.

ఇప్పటికైనా ఇరాన్ నాయకులు శాంతి మార్గాన్ని ఎంచుకోవాలని ట్రంప్ సూచించారు. లేనిపక్షంలో మరింత తీవ్ర సైనిక చర్యలకు అమెరికా వెనుకాడదని హెచ్చరించారు. దేశ భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. తమ మిత్రదేశాల రక్షణకూ సమాన ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఈ పరిణామాలతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. మరోవైపు, ఇజ్రాయెల్తో కలిసి అమెరికా చేపట్టిన దాడులను "ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ"గా



పేర్కొంది పెంటగాన్.

ఇరాన్‌పై పట్టపగలే అమెరికా, ఇజ్రాయెల్ బాంబులతో పెద్దఎత్తున విరుచుకుపడ్డాయి. టెహ్రాన్‌లోని ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ కార్యాలయం సమీపంలో తొలి దాడి జరిపాయి. అనంతరం వేర్వేరు ప్రాంతాల్లో బాంబుల వర్షం కురిపించాయి. ఇరాన్ మిలిటరీ, ప్రభుతవ, ఇంటెలిజెన్స్ కార్యాలయాలే టార్గెట్‌గా దాడులు చేసినట్లు సమాచారం. బాంబు దాడులతో ఆయాప్రాంతాల్లో పెద్దఎత్తున పొగలు అలుముకున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ దాడులను ఇరాన్ అధికారిక ఛానల్, అంతర్జాతీయ మీడియా ధ్రువీకరించాయి. దేశవ్యాప్తంగా దాడులు జరిగినట్లు ఇరాన్ మీడియా ప్రకటించింది. అయితే దాడులు జరిగిన సమయంలో ఖమేనీ తన కార్యాలయంలో లేరని సంబంధిత వర్గాలు తెలిపాయి. అప్పటికే ఆయన్ను సురక్షిత ప్రదేశానికి తరలించినట్లు పేర్కొన్నాయి.

# బంగాల్‌లో ముగిసిన ఎస్ఐఆర్

**జాబితా నుంచి 58లక్షలకు పైగా ఓటర్ల తొలగింపు-బంగాల్‌లో తుది ఓటర్ల జాబితాను విడుదల చేసిన భారత ఎన్నికల సంఘం- తుది ఓటర్ల సంఖ్య 7.04 కోట్లుగా పేర్కొన్న ఈసీ**

కోల్‌కతా : బంగాల్‌లో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ముగిసింది. దీంతో ఈసీ శనివారం తుది ఓటర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 58,20,899 మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించింది. ఎస్ఐఆర్ ప్రక్రియకు ముందు బంగాల్‌లో మొత్తం 7.66 కోట్ల మంది ఓటర్లు ఉండగా, ప్రస్తుతం 7.04 కోట్ల ఓటర్లు ఉన్నట్లు ఈసీ పేర్కొంది. మొత్తం 58 లక్షలకుపైగా ఫారాలు అందలేదని ఈసీ తెలిపింది. 24 లక్షలకు పైగా ఓటర్లు చనిపోయారని వెల్లడించింది. ఇతర కారణాల వల్ల మరికొంత మందిని జాబితా నుంచి తొలగించామని తెలిపింది. "మొత్తం 58,20,899 ఎన్యూమరేషన్ ఫారమ్‌లు అందలేదు. దాదాపు 24,16,852 మంది మరణించినవారిగా గుర్తించాం. 12,20,039 మంది గైర్హాజరు అయ్యారు. 19,88,076 మంది ఇతర ప్రాంతాలకు మారినట్లు నమోదు అయింది. 1,38,328 మంది ఇప్పటికే ఇతర చోట్ల ఓటర్లుగా నమోదు చేసుకున్నట్లు గుర్తించాం. అదనంగా 57,604 పేర్లు ఇతర కారణాలతో తొలగించాం" అని ఈసీ అధికారులు పేర్కొన్నారు.


2025 డిసెంబర్ 16న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైన తర్వాత, ఫారం-6, 6ఏ ద్వారా 1,82,036 మంది కొత్త ఓటర్లను చేర్చారు. ఫారం-8 ద్వారా 6,671 సవరణలు, చేర్పులు చేశారు. విచారణలో ఉన్న 60,06,675 మంది ఓటర్లను తుది జాబితాలో చేర్చినట్లు ఈసీ వెల్లడించింది. ముసాయిదా జాబితా సమయంలో ఉన్నట్లుగానే లింగ నిష్పత్తి 956 వద్ద కొనసాగుతోందని తెలిపింది.

**అర్హులను ఓటరు జాబితాలో చేర్చడమే ఎస్ఐఆర్ లక్ష్యం**

మరోవైపు, ఎస్ఐఆర్ ప్రధాన లక్ష్యం అర్హులైన ప్రతి ఓటరును చేర్చడం, అనర్హులను పారదర్శకంగా తొలగించడమేనని ఎన్నికల సంఘం పేర్కొంది. 100 శాతం భౌతిక ధృవీకరణ విధానాన్ని అనుసరించినట్లు వెల్లడించింది. బూత్ స్థాయి అధికారులు వ్యక్తిగతంగా ఫారమ్‌ల పంపిణీ, సేకరణ బాధ్యతలు నిర్వహించినట్లు తెలిపింది. ఈ సమగ్ర ప్రక్రియ ద్వారా మరణించిన వారు, శాశ్వతంగా ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన వారు, డూప్లికేట్ నమోదులు వంటి అనర్హ పేర్లను గుర్తించి తొలగించామని అధికారులు పేర్కొన్నారు.

ఓటర్లు తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని, అవసరమైతే చేర్పు (ఫారం-6/6ఏ), సవరణ (ఫారం-8), తొలగింపు (ఫారం-7) కోసం ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల సంఘం సూచించింది. ఇదిలా ఉండగా, బంగాల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ రాజకీయ వివాదాలకు దారి తీసింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వం ఈ ప్రక్రియను తీవ్రంగా విమర్శించింది. బీజేపీ, ఈసీ కలిసి కుట్ర పన్నాయని ఆరోపించింది. బంగాల్ ముఖ్యమంత్రి ఈసీ ప్రక్రియపై పలు సందర్భాల్లో ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఆమె ఎస్ఐఆర్ ప్రక్రియను విమర్శిస్తూ, 'వృద్ధులు, అనారోగ్యంగా, బలహీనంగా ఉన్నవారిని విచారణలకు రావాలని బలవంతం చేస్తూ ఈసీ వేధిస్తోంది. అర్హులైన ఓటర్లను చనిపోయినట్లుగా చూపిస్తోంది. ఎస్ఐఆర్ కోసం బీజేపీ ఐటీ విభాగం రూపొందించిన యాప్‌ను వాడుతోంది. ఇది అప్రజాస్వామికం, రాజ్యాంగ విరుద్ధం'అని విమర్శించారు.

చివరికి ఆమె సుప్రీం కోర్టును సైతం ఆశ్రయించారు. మరోవైపు, ఎస్ఐఆర్ ప్రక్రియతో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ భయపడుతున్నారని బీజేపీ నాయకుడు దిలీప్ ఘోష్ కీలక వ్యాఖ్యలు చేశారు.



## జరిగింది తప్పే
# సంస్కృత భాష పోస్టర్‌పై వివాదంపై స్పందించిన హార్వర్డ్

**సంస్కృత భాష ప్రోత్సాహానికి మాత్రమే పోస్టర్ రూపకల్పన- సంప్రదాయాల సంరక్షణకు తాము కట్టుబడి ఉన్నామంటూ క్షమాపణ ప్రకటన**

వాసింగ్టన్ : సంస్కృత భాషా కార్యక్రమంపై ఇటీవల హార్వర్డ్ విశ్వవిద్యాలయం లోని దక్షిణాసియా అధ్యయన విభాగం చేసిన పోస్టుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో విశ్వవిద్యాలయం క్షమాపణలు చెప్పింది. హార్వర్డ్‌లోని దక్షిణాసియా అధ్యయన విభాగం ప్రాథమిక, ఇంటర్మీడియట్, ఉన్నతస్థాయిలలో కొన్నేళ్లుగా సంస్కృత కోర్సులను అందిస్తోంది. ఇందులోభాగంగా ఎలిమెంటరీ సంస్కృత కోర్సు ను ప్రోత్సహించడానికి ఓ పోస్టర్‌ను రూపొందించి దాన్ని ఇటీవల సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఆ పోస్టర్‌లో కృష్ణుడి చిత్రాన్ని చూపించిన తీరుపై పలు హిందూ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా యూనివర్సిటీ అధికారులు పోస్టర్‌ను రూపొందించారని నెటిజన్లు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో ఈ విషయం సోషల్ మీడియాలో వివాదాస్పదంగా మారింది. దీనిపై స్పందించిన హార్వర్డ్‌లోని దక్షిణాసియా అధ్యయన విభాగం క్షమాపణలు చెప్పింది. సంస్కృత భాషా కార్యక్రమానికి సంబంధించిన అనుచిత పోస్టర్‌ను రూపొందించినందుకు తాము చింతిస్తున్నామని తెలిపింది. సంస్కృతాన్ని బోధించడంలో తమ విభాగానికి సుదీర్ఘ చరిత్ర ఉందని.. భాష, సంస్కృతి, సంప్రదాయాల సంరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొంది. భవిష్యత్‌లో ఇలాంటి తప్పిదం జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది.

# నాకు రాజ్యసభ సీటు ఇవ్వండి

**కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కోరిన మాజీ ఎంపీ వీహెచ్**



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తనకు రాజ్యసభ సీటు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిసి కోరానని మాజీ ఎంపీ వి. హనుమంతరావు (వీహెచ్) వెల్లడించారు. గత పదేళ్ల నుంచి తనకు ఏ పదవి లేదని గుర్తు చేశారు. ఆయన పార్టీ కోసం.. ప్రజల కోసం తాను పని చేస్తున్నానని పేర్కొన్నారు. శనివారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నేతలతో వీహెచ్ సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం వీహెచ్ విలేకర్లతో మాట్లాడుతూ.. రాజ్యసభ సీటు ఇవ్వాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ మహేశ్ కుమార్ గౌడ్ మీద తనకు నమ్మకం ఉందని తెలిపారు. తనకు న్యాయం జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో వయసుతో సంబంధం లేదని.. చాలా మంది పదవుల్లో ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీ అధిష్ఠానం తనకు న్యాయం చేస్తుందని తనకు నమ్మకం ఉందన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డిని పీసీసీ ప్రెసిడెంట్ చేశానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని స్పష్టం చేశారు. ఎవరు పని చేస్తే వారికి పదవి అని సీఎం రేవంత్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా వీహెచ్ ప్రస్తావించారు. ఈ పదేళ్లలో తనపై 16 కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు. దేవ్ జీ, మల్లా రాజిరెడ్డి సహా పలువురు మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసిపోయారంటూ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు న్యాయం చేయాలనే ఆలోచనతో ముందుకు వచ్చి.. లొంగిపోయారన్నారు. ఏ విధంగా వారికి న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారని తెలిపారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హయంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తాను పని చేశానన్నారు. ఎక్కడ అన్యాయం జరిగిన అక్కడికి తాను వెళ్ళానని చెప్పారు. ఆంధ్రాలో సైతం తనకు అభిమానులు ఉన్నారని చెప్పారు. ఎక్కడైనా న్యాయం కోసం పని చేశానని.. అంతేకానీ నగదు కోసం ఎప్పుడూ పని చేయలేదని వీహెచ్ స్పష్టం చేశారు.

# 7 ఫ్లైఓవర్లు, 7 అండర్ పాస్ వేలు

● కేబీఆర్ పార్క్ జంక్షన్ ఇక సిగ్నల్ ఫ్రీ జంక్షన్
● రెండు ప్రాజెక్టులుగా నిర్మాణం చేపట్టేందుకు సర్కారు నిర్ణయం

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: కేబీఆర్ పార్క్ చుట్టూ ఏడు ఫ్లైఓవర్లు ఏడు అండర్ పాస్ వే ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు అధికారులు. కేబీఆర్ పార్క్ వ ఓవర్ పనులు ప్రారంభమయ్యాయి. హెచ్ సిటీ లో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ 7 ఫ్లై ఓవర్లు, 7 అండర్ పాస్‌ల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. రెండు ప్రాజెక్టులుగా నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయం.. ప్రాజెక్టు -1 లో భాగంగా బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ -2 నుండి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ మార్గంలో ఫ్లై ఓవర్, అండర్ పాస్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ నిర్మాణంతో సిగ్నల్ ఫ్రీ జంక్షన్ గా కేబీఆర్ పార్క్ జంక్షన్ మారనున్నది. సాగర్ సొసైటీ వద్ద నిర్మించే అండర్ పాస్ తో ఆ జంక్షన్ లో కూడ సింగ్నల్ ఫ్రీ కి అవకాశం ఉంది. ప్రాజెక్టు-2 లో క్యాన్సర్ హాస్పిటల్ నుండి అగ్రసేన్ మహారాజ్ జంక్షన్, రోడ్డు నెంబర్ 45, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వరకు నిర్మాణం చేపట్టనున్నారు. రానున్న రెండేళ్లలో అన్ని ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ ల నిర్మాణం పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇవాళ్టి నుండి నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ ఆంక్షలు అమలు పలు చోట్ల మళ్లింపులు చేపట్టారు ట్రాఫిక్ పోలీసులు. ఇప్పటికే వాహనదారులకు పలు సూచనలు చేశారు. సాగర్ సొసైటీ వద్ద ట్రాఫిక్ మళ్లింపు.. నిర్మాణ సమయంలో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది లేకుండా ప్లాన్ చేశారు ట్రాఫిక్ పోలీసులు. ప్రారంభం పనుల వద్ద రూట్ పరిశీలించిన ట్రాఫిక్ పోలీసులు ఓ రోడ్ ఇంజనీరింగ్ అధికారులు. కేబీఆర్ పార్క్ నుండి సాగర్ సొసైటీ రూట్ లో అవసరాన్ని బట్టి రెండు వైపు సింగిల్ రోడ్ లో వాహనాల రాకపోకలు సాగించేందుకు నిర్ణయించారు. రెండున్నర నెలల వ్యవధిలో పిల్లర్స్ పనులు పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నట్లు తెలిపారు. రూ. 1000 కోట్లతో కేబీఆర్ పార్క్ చుట్టూ ఏడు ఫ్లై ఓవర్లు, ఏడు అండర్ పాస్ ల నిర్మాణం చేపట్టనున్నారు. రెండున్నర ఏళ్ల వ్యవధిలో నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారుల ప్లాన్. వాహనదారులు సహకరించాలని పోలీసులు కోరారు.

# మాది ఉద్యోగుల సంక్షేమ ప్రభుత్వం

● జీవో నెం.317 తో నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేశాం
● పంచాయతీ సెక్రటరీస్ సెంట్రల్ ఫోరం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: పంచాయతీ సెక్రటరీస్ సెంట్రల్ ఫోరం డైరీ, క్యాలెండర్ ను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క శనివారం నాడు ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా సెంట్రల్ ఫోరం సభ్యులను అభినందించిన మంత్రి, గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకమని ప్రశంసించారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా జీవో నెం.317 కారణంగా స్థానిక కోల్పోయి దూర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న 223 మంది పంచాయతీ కార్యదర్శులకు రెండు సంవత్సరాల పాటు అంతర్ జిల్లా డిప్యుటేషన్‌పై నియామకానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం జరిగింది.
మరియు స్పోర్ట్స్ కోటలో తొలగించిన పంచాయతీ కార్యదర్శులను తిరిగి విధుల్లోకి తీసుకోవడం జరిగిందని వెల్లడించారు.
రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఉద్యోగులకు అనుకూలమైన ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తోందని ప్రభుత్వానికి ప్రజలకు ఉద్యోగులు వారధిగా పని చేయాలని తెలిపారు.

# భూదాన భూములు లాక్కోవడం దారుణం

**దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి**



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ఖమ్మంలో.. భూదాన భూముల్లో నివాసం ఉంటున్న పేదల వందలాది ఇళ్ల ను కూల్చివేత కు పాల్పడటం అత్యంత దారుణం అని దళిత బహుజన పార్టీ (డీబీపీ) జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ , ఆందోళన వ్యక్తం చేశారు.. ఇదేనా ఇందిరమ్మ పాలన. ప్రజాపాలన అని.. నేడు పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఖమ్మం పట్టణంలోని వేల కోట్ల రూ..విలువైన భూదాన ప్రభుత్వం భూములను దోచుకోవడానికి ఖమ్మం జిల్లా మంత్రులు బట్టి విక్రమార్క తో పాటు పొంగులేటి సుధాకర్ రెడ్డి,నామా నాగేశ్వరరావు, ప్రభుత్వం చేస్తున్నారు ఇందులో భాగంగానే భూదాన భూముల్లో నివసిస్తున్న దళిత బహుజన ప్రజల పిల్లను కలెక్టర్ పోలీసులు కూల్చివేశారని ఆరోపించారు. ఈ భూ దందాలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, కమ్యూనిస్ట్ పార్టీ లు అందరూ కుమ్మక్కు బనారని విమర్శలు చేశారు. నివాసపు ప్రాంతాన్నియథాస్థితి ని ఉంచాలని ఇళ్ళు కూల్చివేసినందుకు తక్షణమే ఆపాలని. ఆ ప్రాంతంలో నివా సులందరికీ పట్టాలను తక్షణమే ప్రభుత్వం మంజూరు చేయాలని. గృహ నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వా ను డిమాండ్ చేశారు. ఇళ్ల కూల్చివేత కు ఆదేశాలు ఇచ్చిన కలెక్టర్ అధికారుల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మద్దులో ప్రవీణ్ కుమార్ చిప్పరి సుబ్బారావు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు దార్లక బీ ఎల్ రాజు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జీవన్ రావు రాష్ట్ర వర్గం ప్రెసిడెంట్ మద్దిలారాఘవ్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవి?

● విద్యా కమిషన్ రిపోర్ట్‌ను చెత్తబుట్టలో వేయండి ● టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గు చేటు
● విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇది ● మావోయిస్టుల విషయంలో రేవంత్ రెడ్డిది ద్వంద్వ వైఖరి
● రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విద్యా రంగ అభివృద్ధి కోసం అవసరమైన సిఫారసులు చేయకుండా ఉపాధ్యాయుల జీతాలు తగ్గించాలంటూ విద్యా కమిషన్ నివేదిక ఇవ్వడం సిగ్గు చేటని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. "విద్యా కమిషన్ రిపోర్ట్ ఇచ్చిన వ్యక్తులకే నైతికత లేదు. ఎవరినీ సంప్రదించకుండా ఏకపక్షంగా ఏసీ గదుల్లో కూర్చుని రూపొందించిన నివేదిక అది. రిపోర్టును చెత్తబుట్టలో వేయండి.
ఒకరకంగా చెత్తబుట్ట కూడా అవమానకరంగా భావించే నివేదిక ఇది. ఆ నివేదికను తీసుకెళ్లి మూసీలో విసిరేయండి."అని అన్నారు. ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీసి అవమానించేలా నివేదిక ఇచ్చిందన్నారు. ఉత్తీర్ణత మార్కులను 35 నుండి 45కు పెంచాలని చేసిన సిఫారసులను అమలు చేస్తే పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా విద్యార్థులంతా ఇకపై స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవ లక్ష్మీ నారాయణ, మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పు భాష తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో విద్యా వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టింది. విద్యాశాఖకు గత రెండేళ్ల నుండి మంత్రి లేరు. గత ప్రభుత్వంలోనూ విద్యాశాఖలో స్కావెంజర్లు లేరు. పేద విద్యార్థుల ఆశలు కలగానే మిగిలిపోతున్నాయ్. స్కూళ్లు ఉన్న చోట టీచర్లు లేరు. టీచర్లు ఉన్న చోట విద్యార్థులు లేరు. అందరూ ఉన్న చోట కనీస సదుపాయాలు లేవు. డ్రాపవుట్స్ సంఖ్య పెరుగుతోంది. విద్యార్థులకు ప్రోత్సాహకం లేదు. ప్రైవేటు పాఠశాలల్లో చదువుదామంటే ఫీజులు భరించలేని పరిస్థితి. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వలేని దుస్థితి. ఉద్యోగులకు డీఏలు ఇవ్వరు. బకాయిలు ఇవ్వరు. రిటైర్డ్ ఉపాధ్యాయులకు రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ ఇవ్వరు. విద్యా రంగం ఇన్ని సమస్యలతో కునారిల్లుతుంటే... విద్యా వ్యవస్థను ఏ విధంగా మెరుగుపర్చాలనే సోయి లేకుండా విద్యా కమిషన్ పూర్తి భిన్నంగా నివేదిక ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అసలు విద్యారంగంపై అవగాహనే లేదు. విద్యా కమిషన్ లో విద్యావేత్తలు లేరు. విద్యా రంగ నిపుణులు లేరు. కనీసం విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులతో, విద్యా వేత్తలతో కూడా మాట్లాడిన దాఖలాల్లేవు. ఇవేమీ చేయకుండా ప్రభుత్వానికి ఆర్థిక భారం అవుతుందనే సాకుతో టీచర్ల జీతాల్లో కోత పెట్టాలని చెప్పడం విడ్డూరం అని అన్నారు. ప్రపంచంలో ఆదర్శవంతమైన విద్యా విధానం అందిస్తున్న దేశం ఫిన్ ల్యాండ్. ఆ దేశంలో ఉపాధ్యాయులకు, ప్రొఫెసర్లకు మాత్రమే అత్యధిక జీతాలు అందిస్తున్నారు. అందుకే విద్యలో ప్రపంచంలోనే అన్ని దేశాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా ఉపాధ్యాయుల జీతాలను తగ్గించాలని చెప్పడమేంది? జీతాలు తగ్గిస్తే విద్యా రంగ వ్యవస్థ బాగుపడుతుందా? దేని ప్రకారం జీతాలు తగ్గించాలని సిఫారసు చేశారు?
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే వాళ్లంతా పేద పిల్లలే. అట్లాంటి పిల్లలు 35 మార్కుల్లోస్తే పాస్ అయ్యే అవకాశముంది. కానీ ఆకునూరి మురళీ కమిషన్ మాత్రం 35 నుండి 45 మార్కులకు పెంచడం దుర్మార్గం. దీనివల్ల పేద పిల్లలంతా ఇక ఉన్నత విద్యకు వెళ్లలేరు. స్కూల్ స్థాయికే పరిమితమై ఆగిపోతారు. విద్యా రంగానికి ఏళ్ల తరబడి సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు సీనియారిటీ ఆధారంగా హెడ్మాస్టర్ గా ప్రమోషన్ ఇస్తున్నారు.
కమిషన్ మాత్రం అందుకు భిన్నంగా నేరుగా హెడ్మాస్టర్ పోస్టుకు పరీక్షలు నిర్వహించాలని చెప్పడం విడ్డూరం. ఆకునూరు మురళి అర్బన్ నక్సలైట్ భూజాలం. ఆయన ఆధ్వర్యంలో కమిషన్ వేయడాన్ని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలోని కమిషన్ ద్వారా నివేదిక తెప్పించుకుని ప్రభుత్వం ఏం సాధించింది? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వంద్వ విధానం అవలంభిస్తున్నారు. లొంగి పోయిన మావోయిస్టులను పిలిచి ప్రోత్సహిస్తున్నారు. మరోవైపు అర్బన్ నక్సలైట్ భావజాలమున్న వాళ్లను కమిటీలు, కమిషన్లలో వేస్తున్నారు. విద్యా రంగం అభ్యున్నతి కోసం సిఫారసులు చేయకుండా ఉపాధ్యాయుల జీతాలను తగ్గించాలని చెబుతున్న విద్యా కమిషన్ రిపోర్ట్‌ను చెత్తబుట్టలో వేయండి. లేకపోతే మూసీలో పడేయండి. రిపోర్ట్ ఇచ్చిన వ్యక్తులకే నైతికత లేదు. ఎవరినీ సంప్రదించకుండా ఏకపక్షంగా ఏసీ గదుల్లో కూర్చుని రూపొందించిన నివేదిక అది. ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీసి అవమానించడమే అవుతుంది. టీచర్లందరూ ఏకమవ్వాలి. ఉపాధ్యాయుల పక్షాన బీజేపీ అండగా ఉంటుంది. కాంగ్రెస్ ది కూల్చివేతల ప్రభుత్వం. ఇండ్లు కూలుస్తున్నారు. గుడులను కూలుస్తున్నారు. ఇట్లనే ఉంటే ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చి వేస్తారు.
నరేంద్రమోదీ ప్రభుత్వం 4 కోట్ల ఇండ్లను కట్టించి పేదలకు ఇండ్లు నిర్మించడంలో ముందుంటే.. కాంగ్రెస్ కూల్చివేతల్లో ముందుంది అని. కూల్చివేతల్లో దేశంలోనే రేవంత్ ప్రభుత్వం ముందుంది. గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ వాళ్లకు దరఖాస్తు చేసుకుంటే..... కూల్చివేతల్లో గిన్నిస్ రికార్డ్ రేవంత్ రెడ్డికే దక్కుతుంది. కోహెడలో వక్ఫ్ బోర్డు భూముల జోలికి వెళ్లరు. మైనింగ్ భూముల జోలికి వెళ్లరు. కానీ ఆధ్యాత్మికమైన శారదా పీఠంలోని గుడులను కూలుస్తున్నారు. పేదల ఇండ్లను కూలుస్తుంటే ప్రతి ఒక్కరూ అయ్యో పాపం అంటున్నారు... సీఎం రేవంత్ రెడ్డి మాత్రం సైకో మాదిరిగా ఆనందం పొందుతున్నారు. అసలు పేదల ఇండ్లు కూల్చడానికి మీకు మనసెలా వచ్చింది? ఒకనాడు రేవంత్ రెడ్డి పేదల ఇండ్లను ఎట్లా కూలుస్తారని ప్రశ్నించారు కదా? ఇప్పటికైనా సీఎం తన రాక్షసానంద విధానాన్ని మార్చుకోవాలన్నారు.



# బీసీలకు సమ న్యాయం ఏది?

● మంత్రి వర్గంలో యాదవులకు - కుర్మలకు స్థానం లేదా? ● సామాజిక ఛాంపియన్ అని చెప్పుకునే సర్కార్ ఎందుకీ చిన్న చూపు
● ఇప్పటికైనా మంత్రి వర్గ విస్తరణలో స్థానం కల్పించాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రస్తుత మంత్రివర్గంలో తెలంగాణ ప్రభుత్వంలోని మంత్రివర్గంలో యాదవులు, కురుమ గొల్లలకు ఒక్కరి కూడా మంత్రివర్గ స్థానం కల్పించలేదని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య విమర్శించారు. ఈరోజు దక్షిణ భారత యాదవ హక్కుల పోరాట కమిటీ ప్లీనరీ సమావేశం తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో పెద్ద ఎత్తున జరిగింది. ఐదు రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రస్తుత మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రస్తుత శాసనసభ్యులు నవీన్ యాదవ్, ఎమ్మెల్సీ సిపీజ సత్యం, హైదరాబాద్ మేయర్ గద్వాల్ మాజీ పార్లమెంట్ సభ్యుడు లింగయ్య యాదవ్, మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, మాజీ మేయర్ శ్రీదేవి, మాజీ మేయర్ సుందర్ యాదవ్, మాజీ గొర్రెల కాపరి కార్పొరేషన్ చైర్మన్ బాలరాజు యాదవ్, లైబ్రరీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ వందలాది మంది సర్పంచ్లు అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ నుంచి పెద్ద ఎత్తున్న నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ప్రతి మంత్రి వర్గంలో యాదవులు ఇద్దరు మంత్రులు యుండి వారు ప్రక్క రాష్ట్రాలు కర్ణాటక, మధ్యప్రదేశ్ లో మంత్రులు యదవులుంటారు ఇక్కడ కనీసం ఒక్కరిని కూడా ఇవ్వలేదన్నారు. చట్ట సభలలో బి.సి.లకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడే ఈ వర్గాలకు న్యాయం జరుగుతుందని, అంతవరకు బీసీ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. కేంద్రంలో బీసీల ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీసీ వర్గానికి చెందినవాడని న్యాయం జరుగుతుందని దేశంలోని 70 కోట్ల మంది బీసీలు ఆశిస్తున్నారు. సభకు జాతీయ బి.సి హక్కుల పోరాట కమిటి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ అధ్యక్షత వహించారు.
కేంద్రంలోని బి జె పి ప్రభుత్వం తొలిసారిగా జనగణనలో కులగణన చేయడమంది. ఇది దేశచరిత్రలో రికార్డు, 76 సంవత్సరాల చరిత్రలో ఈ పార్టీ కూడా కులగణన చేయలేదు. కులగణన తర్వాత బి.సి.లకు అన్ని రంగాలలో ముఖ్యంగా ఆర్థిక, రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగ రంగాలలో జనాభా ప్రకారం వాటా లభిస్తుంది. అన్ని కోణాలలో కులగణన తర్వాత సమానంలో విప్లవాత్మక మైన మార్పు వస్తుందన్నారు. 75 కోట్లకు పైగా ఉన్న బీసీ వర్గాల చిరకాల కులగణన డిమాండ్ను కేంద్రం గౌరవించినట్లుగా ఆయన పేర్కొన్నారు. 1931లో బ్రిటిష్ ప్రభుత్వం తీసిన లెక్కలు తరువాత నరేంద్ర మోడీ ప్రభుత్వం సాహసోపేతా నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు. ఇది చరిత్ర యన్నారు. కుల గణన తర్వాత బీసీలకు చట్టసభలలో 50% రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా రిం విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు పెంపు వంటి నిర్ణయాలు కూడా తీసుకుంటారని కృష్ణయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీల ఆశలకు ఆశయాలకు అలాగే డిమాండ్లకు అనుగుణంగా ప్రధానమంత్రి నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బి.సి.లు అన్ని రంగాలలో అభివృద్ధి మోడీ ద్వారానే జరుగుతుందన్నారు.
బీసీలకు రిజర్వేషన్లను జనాభా గ్రూపులుగా వర్గీకరణ చేయడానికి జస్టిస్ రోహిణి ఆధ్వర్యంలో కమిటీ నియమించారు ఆ రిపోర్ట్ ప్రకారం గ్రూపులు చేస్తున్నారు అలాగే ప్రత్యేక సంక్షేమ పథకాల రూపకల్పన, అవసరమైన బడ్జెట్ కేటాయింపు, కార్యాచరణ ప్రణాళిక అమలులో ముందడుగు వంటివాటికి మార్గం సుస్పష్టం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థలలో బి.సి రిజర్వేషన్ల స్థానాలను పెంచి కేటాయించడానికి ఉపయోగపడుతుందన్నారు.
బీజేపీ పార్టీ బి.సి వర్గానికి చెందిన నరేంద్ర మోడీనే ప్రధాన మంత్రిగా చేసారు. అంతే కాదు 27 మంది మంత్రులను, నలుగురు గవర్నర్లను చేసారు. అలాగే ఒక గిరిజన మహిళను రాష్ట్రపతి చేసారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గా ఒక దలితున్ని చేశారు. మొత్తం దేశంలో యున్న ఉన్నత పదవుల్లో బీజ/ఎస్సీ/ఎస్టీ లాకే ఇచ్చారు. గతం ఆ పార్టీ అయిన ఇలా ఇచ్చారా? అని ప్రశ్నించారు.
ఇది సామాజిక న్యాయ చరిత్రలో ముందడుగుయని వ్యాఖ్యానించారు. దీనితో బి.సి.ల లెక్కలు పక్కగా ఖచ్చితమైన సంఖ్య తెలుస్తుంది. అప్పుడే అన్ని రంగాలలో వాటా లభిస్తుంది. పార్లమెంట్ లో బి సి బిల్లు పెట్టి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలి. కేంద్రం లో బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి 2 లక్షల కోట్లతో ప్రత్యేక అభివృద్ధి పథకం ప్రకటించాలి. బి.సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతం పెంచాలి. బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఈ మేరకు రాజ్యాంగాన్ని సవరించాలి. బి.సి ల విద్యా- ఉద్యోగ రిజర్వేషన్లు పై ఉన్న క్రిమిలేయర్ ను తొలగించాలి. బి.సి లకు పారిశ్రామిక పాలసీ లో 50 శాతం కోటా ఇవ్వాలి. హై కోర్టు సుప్రీంకోర్టు జడ్జిల నియామకంలో గాజ/గాఎస/దీజ-రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. ప్రైవేటు రంగం లో గాజ/గాఎస/దీజ లకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. కేంద్రంలో ఖాళీగా యున్న 16 లక్షల ఉద్యోగాల భర్తీ చేయాలి అని డిమాండ్ చేశారు

# విశాఖ శారదాపీఠం భూములపై కన్ను

● రాజశ్యామల దేవాలయాన్ని కూల్చేందుకు సర్కార్ కుట్ర ● మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డి కళ్లు దేవుడి మాన్యాల మీద పడ్డాయని, ఇందుకు విశాఖ శారద పీఠం, రాజశ్యామల అమ్మవారి ఆలయాలే నిదర్శనమని బీఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లతో పాటు ఇప్పుడు దేవాలయాలు, మఠాలను సైతం కూల్చేందుకు కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. కోకాపేట్ నియో పోలీస్‌లోని విశాఖ శారద పీఠం, రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని రెవెన్యూ, పోలీసు అధికారులు అకస్మాత్తుగా చుట్టుముట్టి ఖాళీ చేయాలంటూ భయాందోళనకు గురిచేస్తున్న నేపథ్యంలో హరీష్ రావు శనివారం ఉదయం హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఆలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు రేవంత్ రెడ్డి పాలన తయారైందని హరీష్ రావు ఆరోపించారు. అడ్డగోలు వ్యవహారాలకు, అక్రమాలకు పాల్పడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా దేవాలయాలు, మఠాలను కూడా కూల్చే స్థాయికి దిగజారిందని, 2019లో కేసీఆర్ ప్రభుత్వంలో కోకాపేట సర్వే నెంబర్ 240 లో విశాఖ శారదా పీఠానికి చట్టబద్ధంగా క్యాబినెట్ ఆమోదంతో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించామన్నారు. పీఠం నిర్వాహకులు ప్రభుత్వానికి రూ.కోటి 5 లక్షలు చెల్లించి రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నట్లు వివరించారు. ఇక్కడ అద్భుతమైన శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి దేవాలయం, గోశాల, నిత్య అన్నదాన సత్రం, వేద పాఠశాల నిర్మించారని చెప్పారు. హైకోర్టు న్యాయమూర్తులు, అధికారుల సమక్షంలో స్వామీజీ చేతుల మీదుగా ప్రతిష్ఠ కార్యక్రమం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఇక్కడ నిత్య పూజలు జరుగుతున్నాయని, హైదరాబాద్‌లో శారద పీఠం కింద 16 దేవాలయాలు, లక్షలాది మంది భక్తులు ఉన్నారని పేర్కొన్నారు. కేసీఆర్ అవకాశ్ట చెరిపేస్తా అంటూ.. కేసీఆర్ కట్టిన గుళ్లు, గోపురాలు, మఠాలను కూల్చడమేనా రేవంత్ రెడ్డి ఉద్దేశమని హరీష్ రావు ప్రశ్నించారు.

# తెలంగాణలో జనసేన బలోపేతం

● పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తాం ● ఉద్యమి సభ్యత్వాల ద్వారా ప్రజలని జనసేన పార్టీ లోకి ఆహ్వానిస్తాం ● పార్టీని బలోపేతం చేద్దాం : జనసేన రాష్ట్ర నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ జనసేన పార్టీ కార్యాలయంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ మరియు హైదరాబాద్ కార్పొరేషన్ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, అడక్ కమిటీ సభ్యులు నందగిరి సతీష్, యాదవ రాజేశ్, బొర్రా వెంకట అప్పారావు హైదరాబాద్ కార్పొరేషన్ లోని జనసేన పార్టీ నడక కులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాజకీయ పార్టీ పెట్టిన తర్వాత అధికారం కోసం కాదు ప్రజలకు సేవ చేయడానికే ఏనీ పనిచేశారని ఆయన పవరీరుని గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారని అన్నారు. ఆంధ్రప్రదేశ్కు ఆదర్శంగా తీసుకుని తెలంగాణ రాష్ట్రంలో సైతం పార్టీని బలోపేతం చేసి ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. సాదక్ కులు పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకువెళ్లి క్రియాశీలక ఉద్యమి సభ్యత్వాలు ప్రతి ఒక్కరితో చేయించాలని సూచించారు. ముఖ్యంగా పేద కుటుం బాలతో ఈ యొక్క సభ్యత్వము కచ్చితంగా చేయించాలని, పార్టీ నుంచి వచ్చే ఇన్సూరెన్స్ భవిష్యత్తులో వారికి వివిధంగా ఉపయోగపడుతుందని తెలియచేసి వారిని పార్టీలోకి ఆహ్వానించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కార్పొరేషన్‌లోని నియోజకవర్గ నాయకులు, జనసేన పార్టీ సాదక్‌లు జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రతి గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహం ఉండాలని, యువత ఆయన ఆదర్శాలను ఆచరించాలని సూచించారు.
దేశమాత సేవలో ఆయన చూపిన స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు కోయలగూడెం గ్రామం చౌటుప్పల్ లో భక్తి భావనలతో దేశభక్తి ఉత్సాహంతో నిండిన వాతావరణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ వారి విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివాజీ మహారాజ్ కు ఘన నివాళులు అర్పించి, ఆయనను "హిందూ హృదయ సమ్రాట్"గా అభివర్ణించారు.శివాజీ మహారాజ్ మన సంస్కృతి, ధర్మాన్ని రక్షించేందుకు ధైర్యంగా పోరాడిన మహాయోధుడని, ఆక్రమణ శక్తుల ను వంటి శత్రువులను ధైర్యంగా ఎదుర్కొని నీతి, ఆత్మగౌరవాలను కాపాడారని తెలిపారు.
ఎన్ రామచందర్ రావు శివాజీ మహారాజ్ మహారాష్ట్రకే పరిమితమవ్వకుండా, ఆయన మొత్తం భారతదేశానికి చెందిన మహానాయకుడని స్పష్టం చేశారు.
"ఆయన నిజమైన హిందూ రాజు. ప్రాంతీయ హద్దులను దాటి ఆయన ఆదర్శాలు జాతీయ చైతన్యానికి ప్రేరణగా నిలుస్తాయి. ధర్మ పరిరక్షణ, న్యాయపాలన స్థాపన పట్ల ఆయన కట్టుబాటు ఆయనను శాశ్వత జాతీయ చిహ్నంగా నిలిపింది" అని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన విపుల జన సమూహం చూపించిన ఉత్సాహం, భక్తి భావం శివాజీ మహారాజ్ పట్ల ప్రజల్లో ఉన్న అపార గౌరవాన్ని ప్రతిబింబించిందని ఆయన అభిప్రాయపడ్డారు.
కార్యక్రమం ముగింపులో శివాజీ మహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, సాంస్కృతిక గౌరవం, జాతీయ ఐక్యత మరియు సుశాసనం బలోపేతానికి కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరాయే లక్ష్యం

**టీజీ ఎస్‌పీడీసీఎల్ సీఎండి జితేష్ వి పాటిల్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న జితేష్ వి పాటిల్ 'కరెంట్' ప్రజాబాట్ లో భాగంగా శనివారం బంజారాహిల్స్ సర్కిల్ పరిధిలోని మాసబ్‌ట్యాంక్ సెక్షన్‌లో విద్యుత్ నెట్ వర్క్ ను పరిశీలించారు. స్థానికులతో కలిసి విద్యుత్ సంబంధిత సమస్యలపై ఆరా తీశారు. అనంతరం మాసబ్‌ట్యాంక్ లో కొత్త పోల్ మౌంటెడ్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ (డీటీఆర్)ను ఆయన ప్రారంభించిన అనంతరంఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశము నేపథ్యంలో విద్యుత్ వినియోగం భారీ స్థాయిలో పెరిగేఅవకాశం ఉండటంతో తగిన విధంగా నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరాని లక్ష్యంగా పని చేస్తున్న తమ సంస్థ అధికారులు, సిబ్బంది తగు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాను అందించేందుకు ముందస్తు ప్రణాళికలతో చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. . 35 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లు ఛార్జ్ చేశామని, 366 అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని , 7600 ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య పెంపు చేపట్టామని , ఓవర్‌లోడ్ ఉన్న 33 కేవీ 8 ఫీడర్ల ను విభజనతో పాటు , 1200 కిలో మీటర్ల మేర 33 కేవీ ప్రత్యామ్నాయ (ఆల్టర్నేట్) లైన్ల ఏర్పాటు చేశామని వివరించారు. వోల్టేజ్ తగ్గించడానికి 392 కెపాసిటర్ బ్యాంకులు పెట్టామని చెప్పారు. ఈ పర్యటనలో సంస్థ డైరెక్టర్ డా. నరసింహులు, వి.శివాజీ, బంజారా హిల్స్ సూపరింటెండింగ్ ఇంజినీర్ నరసింహులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ఎస్పీడీసీఎల్ నూతన సీఎండిని కలిసిన ఉద్యోగులు**

టీజీ ఎస్‌పీడీసీఎల్ నూతన సీఎండి జితేష్ వి పాటిల్ ని పలువురు విద్యుత్ ఉద్యోగులు కలిసి హృదయపూర్వక స్వాగతం పలికి ఆయనకు విధి నిర్వహణ వరంగా పూర్తిగా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీసులో కలిసిన నేపథ్యంలో ఆయన హర్షం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా సీఎండి ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. వినియోగదారులకు నిరంతరం విద్యుత్, మెరుగైన సేవలు అందించడానికి ఇంజనీర్ల అసోసియేషన్ తరఫున నూతన సీఎండీ కి పూర్తి సహకారం అందిస్తామని ప్రెసిడెంట్ రత్నాకర్ రావు, కార్యదర్శి సదానందం, జె ఎల్ జనప్రియ, శ్రీనివాస్ రెడ్డి, బాగయ్య, సత్యనారాయణ రాజు, జి హరికృష్ణ తదితరులు హాజరు ఇచ్చారు.






# ఢిల్లీ లిక్కర్ కేసులో తప్పెవరిది?

**అంతా నిర్దోషులైతే .... దోషులెవరు?**
**పొలిటికల్ ప్రేరేపిత కేసుగా కనిపిస్తోందన్న ధర్మాసనం**
**ఆధారాలు లేకుండానే కేసు సాగదీసారంటూ సిబిఐపై ఆగ్రహం**
**అయినా తగ్గేదే లేదంటూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సిబిఐ**

(విద్య వెంకట్ - తెలంగాణ బ్యూరో - 9391 618181) విద్య వెంకట్ - సంస్థలు మరో ఆరోప ణ చేసినప్పటికీ.. ఆ ధ్వంసం వెనుక ఉన్న ఉద్దేశం సమర్థవంతంగా వాడుకున్నాయి.

**మొత్తానికి మత్తు వదలింది. ఇన్నాళ్లు అంటుకున్న బురద తొలగి కడిగిన ముత్యంలా వాళ్లంతా బయటపడ్డారు. అసలు సాక్ష్యాలు లేని కేసుపై ఎందుకిన్నిరోజులు దర్యాప్తు కొనసాగింది. నిజంగానే పొలిటికల్ వెండెట్టాలో వాళ్లను టార్గెట్ చేశారా..? ఆదారాలను నాశనం చేయడంతో బోనులో నిలెబెట్టలేకపోయారా..? ఢిల్లీ లిక్కర్ కేసులో మాజీ ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్, మాజీమంత్రి మనీష్ సిసోడియాతో పాటు కల్వకుంట్ల కవితకు ఢిల్లీ కోర్టు క్లీన్ చిట్ ఇచ్చింది అయితే ఈ కేసు వ్యవహారం దాదాపు రెండేళ్లు సాగదీసినా, నేతలు జైలు పాలైనా, అంతా నిర్ధోషులంటూ కోర్టు తీర్పు ఇవ్వటంతో సర్వత్రా ఆశ్చర్యం కలుగుతోంది. ఈ కేసుకు సంబంధించిన వివరాలలోకి వెళితే....**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పు దేశ రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. ఏళ్ల తరబడి విచారణ, కీలక నేతల అరెస్టులు, నెలల తరబడి జైలు శిక్షల తర్వాత క్లీన్ చిట్ రావడం అనేది జాతీయ దర్యాప్తు సంస్థల విశ్వసనీయతపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. అంతేకాదు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ తమ రాజకీయ వ్యూహాలకు, ఎత్తుగడలకు దర్యాప్తు సంస్థలను పావులాగా వాడుకుంటున్నాయనే ఆరోపణలకు బలం చేకూరుతోంది. ఈకేసులో నిందితులకు జగరాల్సిన నష్టం జరిగినప్పటికీ, విక్టిమ్ కార్డుతో ప్రజల్లోకి వెళ్లే అవకాశాలు ఉన్నాయి. అలాగే దర్యాప్తు సంస్థల మీద, అనుచిత వ్యాఖ్యలు చేసిన నేతల మీద పరువు నష్టం దావాలు వేస్తారని అంచనా వేస్తున్నారు.

### సీబీఐ, ఈడీల వైఫల్యం

ఈ కేసులో మొదటి నుంచి ప్రధానంగా వినిపించిన ఆరోపణ రూ. 100 కోట్ల ముడుపులు. అయితే, ఇంత భారీ మొత్తంలో నగదు ఒక చోట నుండి మరొక చోట ుకు ఎలా పంపించారు అనే మనీ ట్రైల్ ను నిరూపించడంలో దర్యాప్తు సంస్థలు పూర్తి గా విఫలమయ్యాయి. సీబీఐ, ఈడీలు సమర్పించిన చార్జిషీట్లు ఎక్కువగా అప్రూవర్లుగా మారిన నిందితుల వాంగ్మూలాలపైనే ఆధారపడ్డాయి. న్యాయశాస్త్రం ప్రకారం.. ఒక నిందితుడు తన శిక్ష తగ్గించుకోవడానికి ఇచ్చే సాక్ష్యం అత్యంత బలహీనమైనది. దానిని బలపరిచే భౌతిక ఆధారాలు, అంటే రికవరీ అయిన నగదు, బ్యాంక్ లావాదేవీల పత్రాలు, ఇతరుల ధృవీకరణ ఉంటేనే ఆ సాక్ష్యానికి బలం ఉంటుంది. ఈకేసులో అలాంటి బలమైన ఆధారాలు ఏవీ లేకపోవడంతో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు సహజంగానే బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద నిందితులను నిర్ధోషులుగా పరిగణిస్తుంది. నిందితులు సుమారు 170 ఫోన్లను ధ్వంసం చేశారని దర్యాప్తు నేరపూరితమైన దని గాని ఆ ఫోన్ల లోని సమాచారం నేరానికి సంబంధించిందని నిరూపించే శాస్త్రీయ ఆధారాలను దర్యా ప్తు సంస్థలు కోర్టు ముందు ఉంచలేకపోయాయి. ఇదే ఈ కేసు పూర్తిగా నీరుగారిపోయేలా చేసిన కీలక అంశం. ఈ కేసు విచారణ సాగిన తీరును గమనిస్తే, దీని వెనుక ఒక పకడ్బందీ రాజకీయ వ్యూహం ఉందనే వాదన బలంగా వినిపిస్తోంది. ఢిల్లీ, తెలంగాణ రాజకీయాల్లో ఈ కేసు పెను మార్పులకు కారణమైంది. ఈ కేసు ఫలితంగా రెండు రాష్ట్రాల్లో రెండు పార్టీలు అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చింది అనేది సత్యం.

### నిర్దోషులు వీళ్లు

మొత్తం 23 మందిని నిర్దోషులుగా తేల్చింది కోర్టు. కేజ్రీవాల్ సిసోడియా, కవితతో పాటు కుల్దీప్ సింగ్, నరేందర్ సింగ్, విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లి, అరుణ్ పిళ్లై, మోతా గౌతమ్, సమీర్ మహేంద్రు, అమన్‌దీప్ సింగ్ ఢాల్, అర్జున్ పాండే, బుచ్చిబాబు గౌరంట్ల, రాజేష్ జోషి, దామోదర్ ప్రసాద్ శర్మ, ప్రిన్స్ కుమార్, అరవింద్ కుమార్ సింగ్, చన్‌ప్రీత్ సింగ్, అరవింద్ కేజ్రీవాల్, దుర్గేష్ పాఠక్, అమిత్ అరోరా, వినోద్ చౌహాన్, ఆశిష్ చంద్ మాథూర్, శరత్ రెడ్డి పేర్లు ఉన్నాయి.

### రాజకీయంగా భారీ నష్టం

బ్రాండ్ ఇమేజ్ డ్యామేజ్: ఏళ్ల తరబడి విచారణ సాగడం వల్ల, చివరకు కోర్టు నిర్దోషులని తేల్చినా, అప్పటికే జరగాల్సిన రాజకీయ నష్టం జరిగిపోయింది. జైలుకు వెళ్లారు అంటే ఏదో తప్పు చేసే ఉంటారు అనే భావనను ఓటర్లలో నాటడమే అసలు వ్యూహంగా కనిపిస్తోంది. ప్రస్తుతం క్లీన్ చిట్ లభించినప్పటికీ.. ఒక రాజకీయ నేత నెలల తరబడి జైల్లో ఉండటం వల్ల, ప్రజల మనస్సుల్లో ఆ నేతపై ఒక విధమైన సందేహం నాటుకుపోతుంది. కోర్టు నిర్దోషిగా తేల్చినా, రాజకీయ ప్రత్యర్థులు సాంకేతిక కారణాల వల్ల తప్పించుకున్నారు అనే వాదనను కొనసాగిస్తారు. అయితే, ఈ తీర్పు ఆప్, బీఆర్ఎస్ పార్టీలకు ఒక కొత్త ఊపిరిని ఇచ్చే అవకాశం ఉంది. మేము నిప్పులాంటి వాళ్లమని కోర్టు నిరూపించింది, మమ్మల్ని కావాలనే ఇబ్బంది పెట్టారు అని వారు ప్రజల్లోకి వెళ్లి సానుభూతి పొందే ప్రయత్నం చేస్తారు.

### దర్యాప్తు సంస్థల విశ్వసనీయతపై మచ్చ

ఈ తీర్పు జాతీయ దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీల స్వయంప్రతిపత్తిపై పెద్ద చర్చకు దారితీసింది. ఆధారాలు లేకుండా ముఖ్యమంత్రుల స్థాయి వ్యక్తులను అరెస్టు చేయడం, నెలల తరబడి జైల్లో ఉంచడం అనేది రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని విమర్శలు వస్తున్నాయి. కేవలం రాజకీయ ప్రత్యర్థులను అణచివేయడానికే అధికార పార్టీ నేతలు ఈ సంస్థలను వాడుకుంటున్నారనే విపక్షాల ఆరోపణలకు ఈ క్లీన్ చిట్ మరింత బలాన్ని చేకూర్చింది. భవిష్యత్తులో ఇలాంటి హై ప్రొఫైల్ కేసుల విషయంలో దర్యాప్తు సంస్థలు మరింత బాధ్యతాయుతంగా, రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా పనిచేయాల్సిన అవసరాన్ని రౌస్ అవెన్యూ కోర్ట్ తీర్పు గుర్తు చేస్తోంది. ఈ వ్యవహారంపై ప్రత్యర్థులు అధికార పార్టీని ప్రజల్లో ఎండగట్టే అవకాశాలున్నాయి.

### పరువు నష్టం దావా దిశగా అడుగులు?

ఈకేసు దేశవ్యాప్తంగా సంచలనం రేపడమే కాకుండా ఆయా పార్టీల తలరాతను మార్చింది కాబట్టి.. జైలుకు వెళ్లొచ్చిన కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కవిత సహా ఇతర నేతలు దర్యాప్తు సంస్థల మీద పరువు నష్టం దావా వేసే అవకాశం ఉంది. అయితే, మన దేశ చట్టాల ప్రకారం దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీలపై ఇలాంటి దావాలు గెలవడం అంత సులభం కాదు. ఎందుకంటే తాము ప్రాథమిక సమాచారంగా అరెస్ట్ చేశామని కోర్టులో వాదించే అవకాశం ఉంది. ఇక డైరెక్ట్ గా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ మీద కాకుండా తమపై తమపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజకీయ ప్రత్యర్థులపై వీరంతా పరువు నష్టం దావా వేయవచ్చు. దీని ద్వారా తాము నిర్దోషులమని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళే అవకాశం ఉంది. ఒకవేళ సీబీఐ కావాలనే, ఎటువంటి ఆధారాలు లేవని తెలిసి కూడా రాజకీయ ఒత్తిళ్లతో తమను ఇబ్బంది పెట్టిందని వారు నిరూపించగలిగితే, మెలీషియస్ ప్రాసిక్యూషన్ కింద పరిహారం కోరవచ్చు. కానీ, కోర్టులో దర్యాప్తు సంస్థల దురుద్దేశాన్ని నిరూపించడం అత్యంత కఠినమైన ప్రక్రియ అని న్యాయ నిపుణులు చెబుతున్నారు.

**(విద్య వెంకట్ - తెలంగాణ బ్యూరో - 9391 618181)**



### ప్రత్యామ్నాయ శక్తులను దెబ్బతీయడం :

ఢిల్లీలో బీజేపీకి గట్టి పోటీ ఇస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ () ఇమేజ్‌ను దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యంగా ఈ కేసు నడిచిందని ముందునుంచి ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తున్న ఎవరికైనా అర్థం అవుతుంది. అవినీతి వ్యతిరేక పార్టీ అని చెప్పుకునే ఆప్ నేతలే అవినీతికి పాల్పడ్డారని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఈ కేసు సక్సెస్ అయింది. దీనివల్ల ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ భారీగా నష్టపోయింది. అవినీతి నిర్మూలన నినాదంతో అధికారంలోకి వచ్చి జాతీయ పార్టీగా ఎదుగుతున్న క్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఇమేజ్‌ను ఈ కేసు తీవ్రంగా దెబ్బతీసింది. పార్టీ అగ్రనేతలు జైలుకు వెళ్లడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు నైతిక స్థైర్యాన్ని కోల్పోవడమే కాకుండా, ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకం సడలింది. ఇది ఎన్నికల్లో ఆప్ ఓటమికి ప్రధాన కారణమైంది.

### తెలంగాణలో రాజకీయ మార్పు:

తెలంగాణలో బీఆర్ఎస్ గ్రాఫ్‌ను తగ్గించడానికి కవిత అరెస్టు ఒక సాధనంగా మారింది. సెంటిమెంట్ తగ్గిస్తూ అవినీతి అంశాన్ని హైలైట్ చేయడం ద్వారా కాంగ్రెస్, బీజేపీ లబ్ధి పొందాయనడంలో అతిశయోక్తి లేదు. బీఆర్ఎస్ నేతలు అవినీతిలో కూరుకుపోయారు అనే ప్రచారాన్ని ఇంటింటికీ తీసుకెళ్లడంలో ఈ కేసు ఒక శక్తివంతమైన ఆయుధంగా పనిచేసింది. ఫలితంగా ఓటర్లు మార్పు వైపు మొగ్గు చూపడానికి కారణం అయింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీగా ప్రజల్లో బలంగా ఉన్న సెంటిమెంటును పూర్తిగా తుడిచేయడానికి ప్రత్యర్థి పార్టీలు ఈ కేసును

## కేజ్రీవాల్, కవితలు ఏం చేస్తారు?



ఈకేసులో భారీగా డ్యామేజ్ కాబడిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విక్టిమ్ కార్డు ప్లే చేసే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. ప్రభుత్వం మమ్మల్ని కావాలనే టార్గెట్ చేసింది, సాక్ష్యాలు లేకపోయినా జైల్లో పెట్టింది అని ప్రజల్లో సానుభూతి పొందేందుకు ఆప్, బీఆర్ఎస్ ప్రయత్నిస్తాయి. రాబోయే ఎన్నికల్లో ఇది వారికి ప్రధాన అస్త్రం అవుతుంది. మరోవైపు ఆధారాలు లేకుండా ఇన్ని రోజులు కీలక నేతలను జైల్లో ఉంచడంపై పార్లమెంటులో పెద్ద ఎత్తున చర్చ జరగొచ్చు. దర్యాప్తు సంస్థల అధికారాలకు కత్తెర వేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తాయి. ఈ విజయంతో ఆప్, బీఆర్ఎస్ నేతలు, కవిత శ్రేణులు మరింత ఉత్సాహంతో పని చేస్తారు. ఇతర విపక్ష పార్టీలు కూడా వీరితో చేతులు కలిపి కేంద్రంపై ఒత్తిడి పెంచే ఛాన్స్ లేకపోలేదు.

### లిక్కర్ స్కాంలో కథ ఎప్పుడు మొదలైంది?

ఢిల్లీలో ఉన్న మద్యం దుకాణాలకు సంబంధించి ముందుగా ఒక ఎక్స్‌పర్ట్ కమిటి వేసిన ఢిల్లీ ప్రభుత్వం
ఢిల్లీ ఎక్సైజ్ కమిషనర్ ఆధ్వర్యంలో ముగ్గురితో కమిటి వేసిన ప్రభుత్వం
ఎక్స్‌పర్ట్ కమిటి సిఫార్సులపై మళ్లీ ముగ్గురు మంత్రులతో కమిటీ వేసిన ఢిల్లీ ప్రభుత్వం చాలా కాలంగా ప్రభుత్వ హయాంలో ఉన్న రిటైల్ మద్యం దుకాణాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పాలని నిర్ణయించిన ఢిల్లీ ప్రభత్వం ఫిబ్రవరి 2021లో మంత్రులతో కమిటీ వేసిన ఢిల్లీలోని ఆమ్ అద్మీ ప్రభుత్వం నెల రోజుల్లో రిపోర్టు ఇచ్చిన అప్పటి మంత్రుల కమిటీ మార్చి 2021లో మంత్రుల కమిటి సిఫార్సును ఓకే చేసిన ఢిల్లీ క్యాబినెట్ ఢిల్లీలో మద్యం అమ్మకాలు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని ప్రభుత్వం వేసిన కమిటీ సిఫార్సు చేసింది. ప్రైవేటు వ్యక్తులకు మద్యం షాపులు కేటాయించడం ద్వారా ప్రభుత్వ ఆదాయం రూ.9500 కోట్లు పెరుగుతుందని ప్రకటించిన ఢిల్లీ ప్రభుత్వం ఢిల్లీ క్యాబినెట్ ఓకే చేసిన కొత్త లిక్కర్ పాలసీని ఢిల్లీ ఎల్జీకి పంపిన ప్రభుత్వం దాదాపు నాలుగు నెలలు పెండింగ్ పెట్టిన తరువాత 2021 నవంబర్‌లో కొత్త పాలసీకి ఓకే చెప్పిన ఢిల్లీ లెఫ్టనెంట్ గవర్నర్ అయితే కొత్తగా ఏర్పాటు చేయబోయే మద్యం దుకాణాలకు ఢిల్లీ డెవలప్‌మెంట్ అధారిటీతో పాటు ఢిల్లీ మున్సిపల్ కార్పోరేషన్ అనుమతి తప్పనిసరి అని లెఫ్టనెంట్ గవర్నర్ మెలిక పెట్టారు.
కొత్త ఎక్సైజ్ పాలసీకి అనుగుణంగా ఢిల్లీలో తెరుచుకున్న 849 మద్యం దుకాణాలు. కొత్త లిక్కర్ పాలసీ ద్వారా ధరల విషయంలో ప్రైవేటు వ్యాపారులు స్వేచ్ఛగా వ్యవహరించే అవకాశం
తెల్లవారుజామున 3గంటల వరకు షాపులు తెరిచి ఉంచేందుకు వీలు కల్పించిన లిక్కర్ పాలసీ
ఇక కొత్త లిక్కర్ పాలసీ ద్వారా మద్యం హోమ్ డెలివరీ చేసేందుకు అవకాశం
కొత్త చీఫ్ సెక్రెటరీ రాకతో వెలుగులోకి స్కాం 2022 ఏప్రిల్‌లో నరేష్ కుమార్ ఢిల్లీ చీఫ్ సెక్రెటరీగా నియామకం
ఉద్యోగంలో చేరగానే లిక్కర్ పాలసీని క్షుణ్ణంగా స్టడీ చేసిన నరేష్ కుమార్
లిక్కర్ పాలసీ రూపకల్పనలోనే అవకతవకలు జరిగాయని... మద్యం దుకాణాల కేటాయింపులోనూ తప్పులు జరిగినట్లు గుర్తించిన చీఫ్ సెక్రెటరీ
కొత్త లిక్కర్ పాలసీ ద్వారా ప్రైవేటు వ్యక్తులకు లబ్ది చేకూరేలా విధానపరమైన మార్పులు చేసినట్లు ఢిల్లీ సీఎస్ నివేదిక రూపొందించారు.
ఢిల్లీ చీఫ్ సెక్రెటరీ ఇచ్చిన నివేదిక
ఆధారంగా లెఫ్టనెంట్ గవర్నర్ అదే ఏడాది జూలైలో సీబీఐ విచారణకు ఆదేశించారు
ఓ వైపు చీఫ్ సెక్రెటరీ నివేదిక రూపొందిస్తున్న సమయంలోనే లిక్కర్ పాలసీని రద్దుచేస్తున్నట్లు ప్రకటించిన ఢిల్లీ ప్రభుత్వం తాము ఆశించిన స్థాయిలో ప్రభుత్వ ఆదాయం పెరగడం లేదని అందుకే కొత్త పాలసీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ఢిల్లీ ప్రభుత్వంతొలి త్రైమాసికానికి బడ్జెట్ అంచనాల కన్నా దాదాపు 35శాతం తక్కువ ఆదాయం వచ్చినట్లు అసెంబ్లీలో ప్రకటించిన ఢిల్లీ ప్రభుత్వం

## సిబిఐపై విమర్శల వెల్లువ




ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, తెలంగాణకు చెందిన కీలక నేత కల్వకుంట్ల కవిత సహా మొత్తం 23 మంది నిందితులను రౌస్ ఎవెన్యూ ప్రత్యేక కోర్టు డిశ్చార్జ్ చేయడం దర్యాప్తు సంస్థల పనితీరుపై పెద్ద ప్రశ్న గుర్తుగా నిలిచింది. ఈ కేసును విచారించిన సిబిఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్, కేంద్ర దర్యాప్తు సంస్థ - దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లోని లోపాలను ఎండగట్టారు. వేల పేజీల ఛార్జ్‌షీట్ దాఖలు చేసినప్పటికీ, నిందితులు నేరానికి పాల్పడ్డారని నిరూపించడానికి అవసరమైన ప్రాథమిక సాక్ష్యాలు లేవని కోర్టు తేల్చింది. సరైన మెటీరియల్ లేకుండానే నిందితులను కేసులో ఇరికించారని, కేవలం ఊహల ఆధారంగా ఛార్జ్‌షీట్ రూపొందించారని కోర్టు అభిప్రాయపడింది. మనీష్ సిసోడియాపై మోపిన అభియోగాలు నిలబడలేవని, సాక్షుల స్టేట్‌మెంట్లకు, రికార్డులకు ఎక్కడా పొంతన లేదని స్పష్టం చేసింది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని సరైన ఆధారాలు లేకుండా కేసులో లాగడంపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది.




# చరిత్ర సృష్టించిన జమ్ముకశ్మీర్

**తొలిసారి రంజీ ట్రోఫీ కైవసం - - కర్ణాటకతో ఫైనల్ మ్యాచ్ డ్రా**

**మ్యాచ్‌కు హాజరైన సీఎం అబ్దుల్లా!**




జమ్ము కశ్మీర్ చరిత్ర సృష్టించింది. తొలిసారి రంజీ ట్రోఫీ ఛాంపియన్‌గా అవతరించింది. హుబ్బళ్లి వేదికగా కర్ణాటకతో జరిగిన ఫైనల్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. అయితే తొలి ఇన్నింగ్స్లో భారీ ఆధిక్యం దక్కడంతో జమ్ము కశ్మీర్ విజేతగా ఎంపికైంది. దీంతో కశ్మీర్ క్రికెట్ చరిత్రలో తొలిసారి రంజీ ట్రోఫీని ముద్దాడింది. కాగా, ఈ ప్రతిష్ఠాత్మక ఫైనల్‌ను చూసేందుకు కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కూడా స్టేడియానికి వచ్చారు. తమ రాష్ట్ర ఆటగాళ్లను దగ్గరుండి ప్రోత్సహించారు.

**మ్యాచ్ డ్రా**

ఓవర్‌నైట్ స్కోర్ 186-4 వద్ద కశ్మీర్ రెండో ఇన్నింగ్స్ను ఐదో రోజూ కొనసాగించింది. అయితే 342-4 (113 ఓవర్లు) స్కోరు వద్ద కశ్మీర్ రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసింది. ఆ సమయానికి ఇంకో ఒక్క సెషన్ ఆట మాత్రమే మిగిలింది. అయితే ఒక్క సెషన్‌లో ఫలితం వచ్చే ఛాన్స్ లేనందున మ్యాచ్‌ను డ్రా గా ముగించేందుకు ఇరు జట్ల కెప్టెన్లు అంగీకరించారు. అలా తొలి ఇన్నింగ్స్‌లో భారీ ఆధిక్యం సాధించిన జమ్ముకశ్మీర్ టైటిల్‌ను దక్కించుకుంది. దీంతో 67 ఏళ్ల కశ్మీర్ నిరీక్షణకు ఫుల్‌స్టాప్ పడింది.

**మ్యాచ్ సాగిందిలా**

టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన జమ్ముకశ్మీర్ తొలి ఇన్నింగ్స్‌లో 584 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. శుభమ్ పుందిర్ (121 పరుగులు), యవీర్ హసన్ (88 పరుగులు), సాహిల్ లోత్రా (72 పరుగులు), కన్హయ్య (70 పరుగులు), అబ్దుల్ సమద్ (61 పరుగులు) రాణించారు. ప్రసిద్ధ్ కృష్ణ 5 వికెట్లతో అదరగొట్టాడు. శ్రేయస్ గోపాల్, విద్యాధర్, విజయ్ కుమార్, శిఖర్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

అనంతరం బ్యాటింగ్ చేసిన కర్ణాటక మొదటి ఇన్నింగ్స్లో 293 పరుగులకే కుప్పకూలింది. మయంగ్ అగర్వాల్ (160 పరుగుల) ఒక్కడే రాణించాడు. కేఎల్ రాహుల్ (13 పరుగులు) సహా మిగిలిన బ్యాటర్లు విఫలం అయ్యారు. అకిబ్ నబీ బౌలింగ్‌కు కర్ణాటక బ్యాటింగ్ ఆర్డర్ కుప్పకూలింది. కశ్మీర్ బౌలర్లలో అకిబ్ 5 వికెట్ల ప్రదర్శన చేయగా సునీల్ కుమార్, యుధ్వీర్ చెరో 2, సాహిల్ లోత్రా 1 వికెట్ దక్కించుకున్నారు. దీంతో తొలి ఇన్నింగ్స్లోనే కశ్మీర్‌కు 291 భారీ ఆధిక్యం దక్కింది. ఇక జమ్ముకశ్మీర్ రెండో ఇన్నింగ్స్‌లో ఐదో రోజు డిక్లేర్డ్ చేసే సమయానికి 113 ఓవర్లకు 342 - 4 పరుగులు చేసింది.

**అదరగొట్టిన అకిబ్**

ఈ టోర్నీలో జమ్ము కశ్మీర్ ఇక్కడిదాకా రావడానికి, అలాగే ఎనిమిదిసార్లు ఛాంపియన్ అయిన కర్ణాటకను ఫైనల్‌లో ఓడించడంలో కీలక పాత్ర పోషించాడు ఆ జట్టు బౌలర్ అకిబ్ నబీ. 29ఏళ్ల ఈ పేసర్ టోర్నీలో ఆద్యంతం రాణించాడు. మొత్తం 10 మ్యాచ్‌ల్లో అసాధారణ రీతిలో ప్రదర్శన చేసి 60 వికెట్లు నేలకూల్చాడు. ఇందులో ఏడుసార్లు 5 వికెట్ల ప్రదర్శన చేశాడు. అలా కశ్మీర్ తొలిసారి రంజీ ఛాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించిన అకిబ్ నబీకు ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు దక్కింది.

**సంక్షిప్త స్కోర్లు**

జమ్ముకశ్మీర్ - 584-10 (శుభమ్ పుందిర్ 121 పరుగులు) ? 342/4 (కమ్రాన్ ఇక్బాల్ 160 పరుగులు, సాహిల్ లోత్రా 101 పరుగులు)

కర్ణాటక - 293 ఆలౌట్ (మయంక్ అగర్వాల్ 160 పరుగులు) (తొలి ఇన్నింగ్స్)

కర్ణాటక తుది జట్టు - కేఎల్ రాహుల్, మయాంక్ అగర్వాల్, దేవదత్ పడిక్కల్ (కెప్టెన్), కరుణ్ నాయర్, స్మరన్ రవిచంద్రన్, శ్రేయాస్ గోపాల్, కృతిక్ కృష్ణ (వికెట్ కీపర్), విద్యాధర్ పాటిల్, విజయ్ కుమార్ వైశాఖ్, శిఖర్ శెట్టి, ప్రసిద్ కృష్ణ

జమ్ము కశ్మీర్ తుది జట్టు - కమ్రాన్ ఇక్బాల్, యావర్ హసన్, శుభమ్ పుందిర్, పరాస్ డోగ్రా (కెప్టెన్), అబ్దుల్ సమద్, కన్హయ్య వాధావన్ (వికెట్ కీపర్), అబిద్ ముస్తాక్, ఔకిబ్ నబీ దార్, యుధ్వీర్ సింగ్ చరక్, సాహిల్ లోత్రా, సునీల్ కుమార్

**రింకు సింగ్ తర్వాత**

# మరో స్టార్ ప్లేయర్ ఔట్



ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 మధ్యలోనే భారత లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ రింకు సింగ్ తన తండ్రి మరణంతో జట్టును వీడి ఇంటికి వెళ్లిన సంగతి తెలిసిందే. ఆయన గైర్హాజరీ టీమిండియా ప్రణాళికలకు దెబ్బతీసినప్పటికీ, త్వరలోనే జట్టుతో మళ్లీ చేరుతాడనే వార్తలు వినిపిస్తున్నాయి.

రింకు సింగ్ తర్వాత ఇప్పుడు న్యూజిలాండ్ జట్టుకు చెందిన బౌలర్ మ్యాట్ హెన్రీ కూడా టోర్నీని తాత్కాలికంగా వీడుతున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన కీలక మ్యాచ్ అనంతరం మ్యాట్ హెన్రీ స్వదేశానికి వెళ్లనున్నాడు. కారణం ఆయన రెండోసారి తండ్రిగా మారాడు. కుటుంబంలో ఈ ప్రత్యేక సందర్భం కారణంగా హెన్రీ కొంతకాలం జట్టుకు దూరంగా ఉంటాడు. దాంతో టోర్నీలోని వచ్చే మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చు. కాగా, న్యూజిలాండ్ సెమీఫైనల్ అవకాశాలు పాకిస్తాన్ జట్టుపై ఆధారపడి ఉన్నాయి. పాక్ ఓడితే న్యూజిలాండ్ జట్టు సెమీస్ చేరుతుంది.

**కుటుంబానికి ప్రాధాన్యం కోచ్ స్పందన..**

న్యూజిలాండ్ హెడ్ కోచ్ రాబ్ వాల్టర్ ఈ విషయాన్ని ధృవీకరించారు. హెన్రీ కుటుంబానికి ఇది ఎంతో ప్రత్యేకమైన క్షణమని, జట్టు మొత్తం ఆనందంగా ఉందని తెలిపారు.

టోర్నీ ప్రాధాన్యతను గుర్తు చేస్తూనే, న్యూజిలాండ్ సెమీఫైనల్‌కు చేరితే వరల్డ్ కప్ చివరి దశలో హెన్రీ మళ్లీ జట్టుతో చేరుతాడనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వ్యక్తిగత సందర్భంలో జట్టు మేనేజ్‌మెంట్ పూర్తిస్థాయి మద్దతు అందిస్తున్నట్లు తెలిపారు.

**టీ20 వరల్డ్ కప్ 2026లో అద్భుత ప్రదర్శన..**

టీ20 వరల్డ్ కప్ 2026లో మ్యాట్ హెన్రీ న్యూజిలాండ్‌కు కీలక బౌలర్‌గా నిలిచాడు. ఐదు ఇన్నింగ్స్‌లలో 6 వికెట్లు తీసి, 7.38 ఎకానమీ రేట్‌తో అద్భుత నియంత్రణ చూపించాడు. పవర్‌ప్లే, మిడిల్ ఓవర్లలో అతని క్రమశిక్షణ బౌలింగ్ జట్టుకు బలాన్నిచ్చింది.

తిరిగి జట్టులో చేరే అవకాశం ఎప్పుడు..?

న్యూజిలాండ్ టీ20 వరల్డ్ కప్ 2026 సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తే, మార్చి 4 లేదా 5న జరిగే నాకౌట్ మ్యాచ్‌లకు మ్యాట్ హెన్రీ మళ్లీ జట్టుతో చేరే అవకాశం ఉంది.

ప్రస్తుతం న్యూజిలాండ్ దృష్టి ఇంగ్లాండ్‌తో కీలక మ్యాచ్‌పైనే ఉంది. జట్టు టోర్నీలో ముందుకు సాగితే, బౌలింగ్ దాడిని మరింత బలోపేతం చేయడానికి హెన్రీ తిరిగి చేరతాడనే ఆశ ఉంది.

# టీ20 వరల్డ్ కప్ పై వార్ ఎఫెక్ట్..

**గజ గజ వణికిపోతోన్న ప్లేయర్లు - రంగంలోకి ఐసీసీ**





అమెరికా వర్సెస్ ఇరాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. అమెరికా అలాగే ఇజ్రాయెల్ ఉమ్మడిగా కలిసి ఇరాన్ ను టార్గెట్ చేశాయి. భారీగా వైమానిక దాడులు చేస్తూ ఇరాన్ కు చుక్కలు చూపించే ప్రయత్నం చేస్తున్నాయి అమెరికా అలాగే ఇజ్రాయిల్. దానికి తగ్గట్టుగానే ఇరాన్ కూడా రివర్స్ అటాక్ చేస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్ పై ప్రతీకారంతో యూఏఈపై కూడా ఇరాన్ విరుచుకుపడుతున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఆ దేశంలోని అమెరికా ఏర్ బేస్ లు లక్ష్యంగా ఇరాన్ దాడులకు దిగుతోంది. ఈ నేపథ్యంలో దుబాయ్ పైన కూడా దాడులు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

దీంతో ప్రపంచంలోనే ఎత్తైన భవనం బుర్జ్ ఖలీఫాలో నుంచి అధికారులను కూడా ఖాళీ చేయించారు. ఇరాన్ దాడి చేస్తుందన్న సమాచారంతో సైరన్లు మోగించి మరీ, అందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అటు దుబాయ్ ఇంటర్నేషనల్ విమానాశ్రయం మూతపడింది. అయితే ఈ యుద్ధం టి20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్ పైన పడింది. ఈ ఉద్రిక్తతల కారణంగా పశ్చిమాసియాలో విమానాశ్రయాలు మూతపడుతున్నాయి. ఇప్పటికే దుబాయ్ అలాగే టెలి అవివ్ లాంటి ప్రధాన విమానాశ్రయాలు కూడా మూతపడ్డాయి. దీంతో అంతర్జాతీయ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు జరుగుతున్నాయి.

టి20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్ చివరి దశకు వచ్చింది. ప్రస్తుతం సూపర్ 8 మ్యాచ్ లు కొనసాగుతున్నాయి. అలాగే కొన్ని జట్లు ఇప్పటికే ఎలిమినేట్ అయి ఇండియాలోనే ఉన్నాయి. మరికొన్ని శ్రీలంకలో బస చేస్తున్నాయి. ఎలిమినేట్ అయిన జట్లు తమ దేశాలకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో యుద్ధం ప్రారంభమైంది. ముఖ్యంగా దుబాయ్ విమానాశ్రయం మూతపడడంతో విదేశీ క్రికెటర్లు ఎటు వెళ్ళని పరిస్థితి నెలకొంది. అటు సూపర్ 8 ముగిసిన తర్వాత మరికొన్ని జట్లు తమ దేశాలకు వెళ్లాల్సి ఉంటుంది. అయితే విదేశీ క్రికెటర్లు అందరినీ సురక్షితంగా తమ దేశాలకు చేర్చుతామని తాజాగా ఐసీసీ బాస్ జై షా సంచలన ప్రకటన చేశారు. ఈ మేరకు తాజాగా ఐసీసీ అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి.. ఈ నిర్ణయం తీసుకున్నారు. విదేశీ ప్లేయర్లను తమ దేశాలకు చేర్చే బాధ్యత ఐసీసీ తీసుకుందని.. ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని పేర్కొన్నారు జై షా.

**వార్ టెన్షన్.. ఐసీసీ కీలక ప్రకటన**

అమెరికా ఇరాన్ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఐసీసీ కీలక చర్యలు తీసుకుంటోంది. ఆటగాళ్లు, సిబ్బంది, అభిమానులను సురక్షితంగా వారి దేశాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. వారి భద్రతకే ఐసీసీ ప్రాధాన్యత ఇస్తున్నట్లు జైషా వెల్లడించారు.

# క్రికెట్ పండగకు ముహూర్తం ఖరారు




ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఐపీఎల్ 2026 సందడి మొదలైంది. అయితే, షెడ్యూల్ విషయంలో బీసీసీఐ ఒక కీలక మార్పు చేసినట్లు సమాచారం. తొలుత మార్చి 26న ప్రారంభం కావాల్సిన ఈ ధనాధన్ టోర్నీ, ఇప్పుడు రెండు రోజులు ఆలస్యంగా అంటే మార్చి 28 (శనివారం) నుండి ప్రారంభం కానుందని సమాచారం. మే 31న గ్రాండ్ ఫైనల్ జరగనుందని టాక్. ఈ నేపథ్యంలో అసలు ఐపీఎల్ ఎందుకు ఆలస్యమవుతోంది? ఎన్నికల ఎఫెక్ట్ ఏయే జట్లపై పడనుంది?

**బీసీసీఐ ప్లాన్ ఏంటి?**

త్వరలో జరగనున్న పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో, భద్రతా కారణాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేవలం తేదీలే కాదు, వేదికల విషయంలో కూడా ఈసారి అనూహ్య మార్పులు ఉండబోతున్నాయని ప్రచారం జరుగుతున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు () తొలి మ్యాచ్ ఆడాల్సి ఉన్నా, చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్ నిర్వహణపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది.

ఎన్నికల కమిషన్ షెడ్యూల్‌ను బట్టి బీసీసీఐ ఐపీఎల్ పాక్షిక షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉందని అంటున్నారు. గతంలో ఐపీఎల్ 2026 గ్రాండ్ ఓపెనింగ్ మార్చి 26 అనుకున్నప్పటికీ, ఇప్పుడు రెండు రోజులు ఆలస్యంగా మార్చి 28న ప్రారంభం కానుందని పలు నివేదికలు చెబుతున్నాయి. ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ మే 31న జరగనుందని తెలుస్తుంది.

**ఆలస్యం ఎందుకు..**

తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జరగనున్న ఎన్నికల తేదీల ప్రకటన కోసం బీసీసీఐ వేచి చూస్తోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఆయా తేదీల్లో మ్యాచ్‌లు నిర్వహించడం కష్టం కాబట్టి, ఎన్నికల షెడ్యూల్ వచ్చాకే పూర్తి ఐపీఎల్ షెడ్యూల్ ఖరారవుతుందని సమాచారం. అలాగే మార్చి 8న ముగిసే టీ20 ప్రపంచకప్ 2026 తర్వాత స్టేడియాలను ఐపీఎల్ కోసం సిద్ధం చేయడానికి కనీసం రెండు వారాల సమయం పడుతుంది. ఈ ఐపీఎల్ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తొలి మ్యాచ్ ఆడాల్సి ఉంది. అయితే బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో భద్రతా కారణాల దృష్ట్యా ఇంకా అనుమతులు రాలేదు. ఒకవేళ అక్కడ సాధ్యం కాకపోతే, నవీ ముంబై, రాయ్‌పూర్ లేదా పూణేలలో ఏదో ఒక స్టేడియంలో తొలి మ్యాచ్ జరిగే అవకాశం ఉందని అంటున్నారు. మొత్తానికి ఈ ఏడాది ఐపీఎల్ అనుకున్న టైంలో రావచ్చని చెబుతున్నారు.

# వెస్టిండీస్‌తో భారత్ కీలక ఫైట్

టీ20 ప్రపంచకప్ 2026 సూపర్-8 దశలో టీమిండియా అత్యంత కీలకమైన పోరుకు సిద్ధమైంది. ఆదివారం (మార్చి 1న) కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌తో భారత్ తలపడనుంది. సెమీఫైనల్ అవకాశాలను సజీవంగా ఉంచుకోవాలంటే రోహిత్ సేన ఈ మ్యాచ్‌లో ఖచ్చితంగా గెలవాల్సిన పరిస్థితి నెలకొంది.


**గణాంకాలు ఏం చెబుతున్నాయి?**

ఈ ఫార్మాట్‌లో ఇప్పటివరకు ఇరు జట్లు 30 సార్లు తలపడగా, టీమిండియా 19 విజయా లతో ఆధిక్యంలో ఉంది. వెస్టిండీస్ 10 మ్యాచ్‌ల్లో నెగ్గగా, ఒక మ్యాచ్ ఫలితం తేలలేదు. అయితే, ప్రపంచకప్ వేదికలపై మాత్రం వెస్టిండీస్ రికార్డు మెరుగ్గా ఉంది. కీలక సమయాల్లో కరేబియన్ జట్టు భారత్‌ను దెబ్బతీసిన సందర్భాలు ఉన్నాయి.తమ గత మ్యాచ్‌లో జింబాబ్వేపై అద్భుత విజయం సాధించిన భారత్, అదే జోష్‌ను వెస్టిండీస్‌పై కూడా కొనసాగించాలని భావిస్తోంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమతూకంగా కనిపిస్తున్నప్పటికీ, విండీస్ పవర్‌ఫుల్ హిట్టర్లను అడ్డుకోవడం భారత బౌలర్లకు సవాలుగా మారనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే సెమీస్ దిశగా భారత్ అడుగులు పడతాయి. ఓడితే మాత్రం ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.కోల్‌కతా అభిమానులు తమ దేశానికి మద్దతుగా ఈడెన్ గార్డెన్స్‌ను హోరెత్తించడానికి సిద్ధమవుతున్నారు.

వర్షం పడితే భారత్‌కు నష్టమేనా?

ఈ మ్యాచ్ టీమిండియాకు అగ్నిపరీక్ష లాంటిది. సెమీఫైనల్ చేరాలంటే భారత్ ఖచ్చితంగా గెలవాల్సి ఉంటుంది. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రద్దయ్యి పాయింట్లు పంచుకోవాల్సి వస్తే, నెట్ రన్ రేట్ తక్కువగా ఉన్న కారణంగా భారత్ టోర్నమెంట్ నుండి నిష్క్రమించే ప్రమాదం ఉంది. వెస్టిండీస్ మెరుగైన రన్ రేట్‌తో సెమీస్‌కు వెళ్లే అవకాశం ఉంటుంది.



**భారత్ సెమీస్ చేరాలంటే రన్‌రేట్ సమీకరణాలు**

ప్రస్తుతం వెస్టిండీస్ (+0.650) కంటే భారత్ (-0.120) రన్ రేట్‌లో వెనుకబడి ఉంది. కాబట్టి రేపటి మ్యాచ్‌లో కేవలం గెలిస్తే సరిపోదు, రన్ రేట్‌ను కూడా మెరుగుపరుచుకోవాలి.

| స్థానం | జట్టు | మ్యాచ్‌లు | గెలుపు | ఓటమి | పాయింట్లు | నెట్ రన్‌రేట్ |
|---|---|---|---|---|---|---|
| 1 | న్యూజిలాండ్ | 2 | 2 | 0 | 4 | +1.250 |
| 2 | వెస్టిండీస్ | 2 | 1 | 1 | 2 | +0.650 |
| 3 | భారత్ | 2 | 1 | 1 | 2 | -0.120 |
| 4 | జింబాబ్వే | 2 | 0 | 2 | 0 | -1.800 ( |

వాతావరణ శాఖ ఊరట

అయితే, క్రికెట్ అభిమానులకు వాతావరణ శాఖ తీపి కబురు అందించింది. ఆదివారం కోల్‌కతాలో వర్షం కురిసే అవకాశం లేదని అధికారులు స్పష్టం చేశారు. ఆకాశం నిర్మలంగా ఉంటుందని, ఎలాంటి మబ్బులు పట్టే సూచనలు లేవని వాతావరణ కేంద్రం తెలిపింది. దీంతో పూర్తి స్థాయి మ్యాచ్ జరగడం ఖాయమని తేలిపోయింది.

ప్రస్తుతం రెండు జట్లూ గెలుపుపైనే ధీమాగా ఉన్నాయి. జింబాబ్వేపై విజయంతో ఫామ్‌లోకి వచ్చిన భారత్, విండీస్ పవర్‌ను అడ్డుకుని సెమీఫైనల్ బెర్త్ ఖరారు చేసుకోవాలని పట్టుదలతో ఉంది.

# టీ20 వరల్డ్ కప్ కోసం ఐసీసీ 'ప్లాన్ బి'



మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఐసీసీ కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికా, ఇజ్రాయెల్ శనివారం ఇరాన్‌పై భారీ దాడులు ప్రారంభించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ ప్రజలను తమ భవితవ్యాన్ని స్వాధీనం చేసుకోవాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి. ఈ పరిణామాల నేపథ్యంలో టీ20 వరల్డ్ కప్ 2026లో పాల్గొంటున్న ఆటగాళ్లు, అధికారులు తిరిగి స్వదేశాలకు వెళ్లే ప్రయాణాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. దీంతో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రత్యామ్నాయ విమాన ప్రణాళికలను సిద్ధం చేసింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది.

**ఐసీసీ అధికారిక ప్రకటన..** ఐసీసీ శనివారం విడుదల చేసిన ప్రకటన మేరకు.. "మధ్యప్రాచ్యంలో మారుతున్న పరిస్థితులను మేం సమగ్రంగా పరిశీలిస్తున్నాం. ప్రస్తుతం భారత్, శ్రీలంకలో జరుగుతున్న ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్ 2026కు సంబంధించిన ఆటగాళ్లు, సిబ్బంది, అధికారులు, ఇతర భాగస్వాముల ప్రయాణ, లాజిస్టిక్స్, భద్రత కోసం పూర్తి స్థాయి కాంటిజెన్సీ ప్లాన్‌ను అమలు చేశాం" అని పేర్కొంది. అంటే అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణాలు ఏర్పాటు చేసే విధంగా 'ప్లాన్ బి' సిద్ధంగా ఉంచింది.

**ప్రయాణాలపై ప్రభావం..?** మధ్యప్రాచ్య గగనతలం మీదుగా అనేక అంతర్జాతీయ విమానాలు ప్రయాణిస్తుంటాయి. ఇరాన్ పరిసరాల్లో ఉద్రిక్తతలు పెరిగితే విమాన మార్గాల్లో మార్పులు రావచ్చు. దీని వల్ల ఆటగాళ్లు, జట్టు అధికారులు, బ్రాడ్‌కాస్ట్ సిబ్బంది ప్రయాణాలపై ప్రభావం ఉండే అవకాశం ఉంది.

అయితే టోర్నమెంట్ నిర్వహణపై ఇప్పటివరకు ఎలాంటి మార్పులు లేవని తెలుస్తోంది. మ్యాచ్‌లు షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతున్నాయి.

**భద్రతకు ప్రాధాన్యం..** ఐసీసీ మేరకు పాల్గొనే అన్ని వర్గాల భద్రతే తమ మొదటి ప్రాధాన్యం అంటూ ప్రకటించింది. పరిస్థితులు ఎలా మారినా, ముందస్తు ప్రణాళికలతో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపింది.

# సినిమా

# రియల్ కబడ్డీ ప్లేయర్స్‌తో మహిళా కబడ్డీ


తెలంగాణ ఫిలింఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ తన ఆర్కే ఫిలింస్ బ్యానర్ పై నిర్మిస్తూ, దర్శకత్వం వహిస్తున్న చిత్రం మహిళా కబడ్డీ. ఈ చిత్రంలో ఇండియన్ వుమెన్స్ కబడ్డీ టీమ్ వైస్ కెప్టెన్ పూజ నర్వాల్, ఇండియన్ కబడ్డీ టీమ్ కోచ్ శ్రీనివాస్ రెడ్డి, హీరో సుమన్, అక్సాఖాన్, తులసి తో పాటు ఏడుగురు రియల్ కబడ్డీ ప్లేయర్స్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు . ఈ రోజు హైదరాబాద్ లో జరిగిన ప్రెస్ మీట్ లో ఈ చిత్ర వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మూవీ టీమ్ ఇండియన్ వుమెన్స్ కబడ్డీ టీమ్ ప్లేయర్ పూజ నర్వాల్, ఇండియన్ కబడ్డీ టీమ్ కోచ్ శ్రీనివాస్ రెడ్డి, హీరో సుమన్, అక్సాఖాన్, తులసి, దర్శక నిర్మాత డా, ఆర్కే గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ కబడ్డీ టీమ్ కోచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ - పూజ నర్వాల్ వుమెన్ కబడ్డీ వరల్డ్ కప్ లో గోల్డ్ మెడలిస్ట్. నేను మన టీమ్ కు కోచ్ గా ఉన్నాను. ప్రో కబడ్డీ లీగ్ కు కోచ్ గా పనిచేశాను. త్వరలో వుమెన్ ప్రో కబడ్డీ లీగ్ కూడా రాబోతోంది. మహిళా కబడ్డీ సినిమా కోసం ఆర్కే గౌడ్ నన్ను అప్రోచ్ అయ్యారు. మేమిద్దరం ఈ చిత్రం లో నటిస్తున్నాము. నాకు తెలిసిన విషయాలు ఆయనతో షేర్ చేసుకున్నాను. అలాగే



ఇది మహిళల కబడ్డీ మూవీ కాబట్టి పూజ నర్వాల్ ను సంప్రదించి ఆమెతో ఈ కార్యక్రమంలో మాట్లాడిస్తే బాగుంటుందని అనుకున్నాం. క్రికెట్ తర్వాత కబడ్డీకే ఎక్కువ ఆదరణ ఉంది. క్రికెట్ లో మహిళల జట్టు ఎలా రాణిస్తున్నారో కబడ్డీలోనూ అలాగే ప్రతిభ చాటుతున్నారు అన్నారు.

# ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'మృత్యుంజయ్' ట్రైలర్

ది కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీ విష్ణు ప్రస్తుతం హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహించిన 'మృత్యుంజయ్' అనే ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోన్నారు. ఈ చిత్రాన్ని లైట్ బాక్స్ మీడియా, పిక్చర్ పర్ఫెక్ట్ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్లపై సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి నిర్మించారు. 'సామజవరగమన'తో బ్లాక్ బస్టర్ హిట్ పెయిర్‌గా నిలిచిన శ్రీ విష్ణు, రెబా మోనికా జాన్ ఈ సినిమాతో మరోసారి ఆడియెన్స్‌ని పలకరించనున్నారు. 'మృత్యుంజయ్' టీజర్‌కు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. రీసెంట్‌గా రిలీజ్ చేసిన పాటకి కూడా యూట్యూబ్‌లో ఆదరణ దక్కింది. ఇక తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ రిలీజ్ చేశారు. ట్రైలర్‌ను రిలీజ్ చేసిన అనంతరం ఎన్టీఆర్ సోషల్ మీడియాలో పోస్ట్ వేస్తూ.. "సన్నీ (సందీప్ గుణ్ణం) నా జీవితంలో ఓ భాగం. మా 18 సంవత్సరాల స్నేహంలో సన్నీలో నేను ఎన్నో గమనించాను. సన్నీకి తన తండ్రి గుణ్ణం గంగరాజు గారిలాగే ప్రత్యేకమైన కథలను గుర్తించే స్వభావం ఉంది. 'మృత్యుంజయ్' లాంటి ఓ యూనిక్ స్క్రిప్ట్‌తో అతను తన తొలి ప్రాజెక్ట్‌గా నిర్మాణంలోకి అడుగు పెడుతుండటం ఆనందంగా ఉంది' అని అన్నారు. మృత్యుంజయ్ ట్రైలర్ చూసి ఎన్టీఆర్ ప్రశంసల్ని కురిపించారు. ఉత్కంఠభరితంగా ఉందని, సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌లా ఉందని కొనియాడారు. తండ్రిని మిస్ అవుతున్న ఒక పిల్లవాడితో ఈ కథ ప్రారంభం అవుతున్నట్టుగా కనిపిస్తోంది. మళ్లీ ట్రైలర్ చివర్లో ఆ పిల్లాడికి, హీరో కథకి కనెక్ట్ చేసిన తీరు కూడా ఆకట్టుకుంటోంది. హీరోకి మాత్రమే కనిపించే ఆ హంతకుడు.. పోలీసులకు ఎందుకు కనిపించడం లేదు? అసలు ఆ వ్యక్తి ఎవరు? నేరం ఎలా జరిగింది? ఈ సమస్యను హీరో ఎలా పరిష్కరిస్తాడు? అనే ఆసక్తికరమైన ప్రశ్నలు తలెత్తేలా ట్రైలర్‌ను అద్భుతంగా కట్ చేశారు. సోషల్ మీడియా వేదికగా ఎన్టీఆర్ రిలీజ్ చేసిన ఈ ట్రైలర్ అందరిలోనూ మరింత ఉత్సుకతను పెంచేసింది.



# రణబాలి బ్యూటిఫుల్ మ్యారేజ్ సాంగ్



విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న ఇటీవలే వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. అంగరంగ వైభవంగా జరిగిన వారి పెళ్లి వేడుక గురించి ప్రతి ఒక్కరూ మాట్లాడుకుంటున్నారు. ఈ సందర్భంగా ఈ కొత్త జంటకు శుభాకాంక్షలు చెబుతూ రణబాలి మూవీ టీమ్ ఈ చిత్రంలోని బ్యూటిఫుల్ వెడ్డింగ్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ భారీ పాన్ ఇండియా మూవీలో విజయ్ రణబాలిగా, రశ్మిక జయమ్మ పాత్రల్లో కనిపించనున్నారు. రణబాలిలో వీరి పెళ్లి వేడుక సందర్భంగా ఓ అందమైన పాట చిత్రీకరించారు. ఈ పాటలో అప్పట్లో పెళ్లి సందడి ఎంత సంప్రదాయంగా ఉండేదో చూపించారు. పసుపు దంచడం, గోరింటాకు రుబ్బడం, ఎద్దు బండి సవారీ లో నూతన వధూ వరులను తీసుకురావడం, అత్తవారింట్లో నవ వధువు శుభప్రదంగా అడుగు పెట్టడం..ఇవన్నీ ఎంతో అందంగా ఈ పాటలో రూపొందించారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే - ఎందయ్య సామీ, ఇంత కాస్తాందీ వెన్నెల, ఊపేస్తా వుంది సిత్తరాల ఉయ్యాలా, వీచే గాలికి అత్తరద్దిందెవ్వరు, మారే ఝూముకి మందుపెట్టిందెవ్వరు, మాయదారి మనస్సాగక జాగరామన్నారా... అంటూ సాగుతుందీ పాట. మ్యూజిక్ డైరెక్టర్స్ అజయ్ - అతుల్ బ్యూటిఫుల్ గా ఈ పాటను కంపోజ్ చేశారు. రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో టీ సిరీస్ సమర్పణలో ప్రెస్టీజియస్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై రణబాలి సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. రణబాలి సెప్టెంబర్ 11న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ కు రాబోతోంది. ఇటీవల రిలీజ్ చేసిన ఈ చిత్ర టైటిల్ గ్లింప్స్ హ్యూజ్ రెస్పాన్స్ అందుకుంది. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య బ్రిటీష్ పాలనా కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా రణబాలి సినిమా రూపొందుతోంది.

# 'సన్ ఆఫ్'కి వస్తోన్న రెస్పాన్సే నా సక్సెస్

సాయి సింహాద్రి సైన్మా బ్యానర్ మీద సాయి సింహాద్రి హీరోగా, నిర్మాతగా చేసిన చిత్రం 'సన్ ఆఫ్'. ఈ మూవీని బత్తుల సతీష్ తెరకెక్కించారు. ఈ సినిమాని ఫిబ్రవరి 27న గ్రాండ్ రిలీజ్ చేశారు. తండ్రీ కొడుకుల మధ్య ఉన్న ఎమోషనల్ బాండింగ్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ సినిమాకు చాలా మంచి స్పందన వస్తుంది. ఈ క్రమంలో ఈ సినిమా సక్సెస్ మీట్‌ను చిత్ర యూనిట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ కౌన్సిల్ కార్యదర్శి తుమ్మల ప్రసన్నకుమార్, హీరో నిర్మాత సాయి సింహాద్రి, హీరోయిన్ మీరా రాజ్, నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ శోభారాణి, డిస్ట్రిబ్యూటర్స్ తదితరులు పాల్గొన్నారు.



నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ శోభారాణి మాట్లాడుతూ "సన్ ఆఫ్" సినిమాను ముందుగా సాయి నా దగ్గరకు వచ్చినప్పుడు 5 థియేటర్స్‌లో విడుదల చేస్తే చాలనే ఆలోచనతో వచ్చాడు. కానీ తర్వాత నా వంతుగా అందరి డిస్ట్రిబ్యూటర్స్‌తో మాట్లాడి దాన్ని దాదాపు 300 థియేటర్స్‌లో విడుదల చేసేలా సపోర్ట్ చేశాను అన్నారు. హీరో, చిత్ర నిర్మాత సాయి సింహాద్రి మాట్లాడుతూ 'యుఎస్ సాఫ్ట్ వేర్ ఆర్కిటెక్‌గా ఉన్న నేను సినిమా రంగంపై ఉన్న ఆసక్తితో ఇక్కడకు వచ్చాను. ఏడాదిన్నర పాటు ఇక్కడే ఉంటూ చాలా ఒడిదొడుకులు ఎదుర్కొంటూ సినిమాను విజయవంతంగా పూర్తి చేశాను. ఫిబ్రవరి 27న మూవీని రిలీజ్ చేయటం నా సక్సెస్‌గా నేను భావిస్తున్నాను. హీరోయిన్ మీరా రాజ్ సపోర్ట్‌కి థాంక్స్. శోభారాణిగారు అందించిన సపోర్ట్‌కు థాంక్స్' అన్నారు.

# మ్యాడ్ ఫర్ ఈచ్ అధర్ షో కాన్సెప్ట్ చాలా నచ్చింది

అఫీషియల్ ప్రీమియర్ కి ముందే జియోహాట్‌స్టార్ రూపొందిస్తున్న కొత్త రియాలిటీ షో మ్యాడ్ ఫర్ ఈచ్ అధర్ ఇప్పటికే భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. షో చిత్రీకరణ జరుగుతున్న గ్రాండ్ లొకేషన్ "లవ్ మాన్షన్" లోపలి ఎక్స్‌క్లూజివ్ చిత్రాలు బయటికి వచ్చాయి. ఈ విశాలమైన మాన్షన్‌లో ప్రస్తుతం 10 మంది సెలబ్రిటీ జంటలు 70 రోజుల ప్రయాణానికి సిద్ధమయ్యారు. ప్రేమ, నమ్మకం, సహనం, భాగస్వామ్యాన్ని 24/7 కెమెరాల పర్యవేక్షణలో పరీక్షించే విధంగా ఈ లవ్ మాన్షన్‌ను డిజైన్ చేశారు. మాన్షన్‌లో ఇప్పటికే కొన్ని జంటలు మరింత బలపడుతుండగా, మరికొన్ని జంటల మధ్య అనుకోని భావోద్వేగ ఘర్షణలు జరుతున్నాయి. బయటి ప్రపంచంతో ఎలాంటి సంబంధం లేకుండా, నిరంతరం కెమెరాలు రికార్డ్ చేస్తున్న ఈ లవ్ మాన్షన్ ఇప్పటికే రియాలిటీ టెలివిజన్‌లో అత్యంత చర్చనీయాంశంగా మారింది. జియోహాట్‌స్టార్ నుండి అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది. ప్రేక్షకులు ఈ కొత్త రియాలిటీ ప్రయాణానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. హిట్ మిషన్ అనిల్ రావిపూడి, హీరోయిన్స్ రాధ, లయ ఈ షోకి జ్యూరీగా వుండటం మరింత ప్రత్యేకతని తీసుకొచ్చింది. ప్రముఖ యాంకర్ శ్రీముఖి హోస్ట్ చేస్తున్నారు. తాజగా మీడియా ప్రతినిధులకు ఈ షోకి సంబధించిన స్పెషల్ ప్రోమోని ప్రదర్శించారు. అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. ఈ షో ఐడియా, కాన్సెప్ట్ నాకు చాలా నచ్చింది. ఈ మాన్షన్‌లో పోటీ ప్రేమలో కాదు ఉన్న పది మంది కపుల్స్‌లో ఎవరు స్పోర్టివ్‌గా ముందుకు వెళ్తారనేదే ముఖ్యం. షో అద్భుతంగా జరుగుతోంది. మనం లైఫ్ స్టోరీస్‌కు ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతాం. అలాంటి అద్భుతమైన పది కపుల్స్ స్టోరీస్ ఇందులో ఉన్నాయి. ఇలాంటి షోకు జడ్జ్‌గా చేయడం చాలా మంచి ఎక్స్‌పీరియన్స్. వాళ్ల లైఫ్ ఎక్స్‌పీరియెన్స్ వినడం, మనకు తెలిసిన సలహాలు చెప్పడం ఒక కొత్త అనుభూతి. తెలుగులో ఇలాంటి షో ఫస్ట్ టైమ్. శ్రీముఖి హోస్ట్‌గా ఉంటారు. అలాగే నాతో పాటు జడ్జ్‌గా డ్రీమ్ గర్ల్ రాధ గారు ఉండటం ఆనందంగా ఉంది.





## వెంకటప్పయ్య నాయుడుగా
# మోహన్ బాబు

హార్డ్ హిట్టింగ్ సినిమాలు అందించడంలో పాపులరైన దర్శకుడు అజయ్ భూపతి ప్రస్తుతం శ్రీనివాస మంగాపురం చేస్తున్నారు. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేష్ బాబు సోదరుడి కుమారుడు జయ కృష్ణ ఘట్టమనేని ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. వైరల్ అయిన ఉయ్ అమ్మ ట్రాక్‌తో దేశవ్యాప్తంగా అలరించిన తర్వాత రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తున్నారు. అగ్ర నిర్మాత అశ్విని దత్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. నిర్మాత పి కిరణ్ నిర్మిస్తున్న శ్రీనివాస మంగాపురం ఇప్పటికే ఫస్ట్ లుక్ పోస్టర్‌లతో స్ట్రాంగ్ బజ్‌ను సృష్టించింది. మేకర్స్ ఈ చిత్రంలో మరో ప్రముఖ పాత్రను పరిచయం చేశారు. వెంకటప్పయ్య నాయుడుగా మోహన్ బాబు ఫెరోషస్ ఫస్ట్ లుక్ అదిరిపోయింది. పోస్టర్‌లో ఆయన ఇంటెన్స్ గా నడుస్తూ, రా అథారిటీని ప్రజెంట్ చేశారు. సాల్ట్ అండ్ పెప్పర్ జుట్టు, మీసం ఆయన ఫియర్స్ వ్యక్తిత్వాన్ని మరింత హైలైట్ చేస్తుంటే, తెల్లటి కుర్తాధోతి ఆయనను శక్తివంతమైన గ్రామ పెద్దగా చూపిస్తోంది. మెడలో బంగారు గొలుసులు, చేతికి వాచ్, బ్రేస్లెట్ వింటేజ్ మాస్ టచ్‌ను అందిస్తున్నాయి. ఆయన వెనుక తుపాకులతో నిలిచిన మనుషుల సమూహం చూస్తుంటే గౌరవంతో పాటు భయాన్ని కూడా కలిగించే వ్యక్తి అర్థమౌతుంది. మొత్తంగా ఈ పోస్టర్ తన నేలను గొప్ప సంకల్పంతో పాలించే వ్యక్తి స్వభావాన్ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. మోహన్ బాబు ఇప్పటికే టీమ్‌లో చేరగా, సినిమా షూటింగ్ ప్రస్తుతం కొనసాగుతోంది.

## వింటారా సరదాగా నుండి
# అనగా అనగా అమెరికా



అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న - వింటారా సరదాగా చిత్రం నుండి తొలి గీతం అనగా అనగా అమెరికా విడుదలైంది. విన్న తక్షణమే శ్రోతల హృదయాలను గెలుచుకుంటూ, అన్ని వేదికల్లోనూ విశేష స్పందనను సొంతం చేసుకుంటోంది. ఇప్పటికే టీజర్ అద్భుతమైన స్పందనతో అంచనాలను పెంచేయగా, ఇప్పుడు ఈ మధుర గీతం చిత్రంపై ఆసక్తిని రెట్టింపు చేసింది. అనగా అనగా అమెరికా గీతం తక్షణ చార్ట్‌బస్టర్ అనడంలో సందేహం లేదు. మధురమైన సంగీతం, హృదయాన్ని తాకే సాహిత్యం, మనోహరమైన గానం, ఆకట్టుకునే విజువల్స్ - ఇవన్నీ కలిసి ఎప్పటికీ మరిచిపోలేని ఒక అద్భుతమైన సంగీత అనుభూతిని అందిస్తున్నాయి. ఈ పాటకు సనారె రాసిన సాహిత్యం వినసొంపుగా, అందరూ అనుభూతి చెందేలా ఉండి, శ్రోతల మనసులను తాకుతోంది. అనగా అనగా అమెరికా.. కథ మొదలిక.. మది గదులని తెరువగా.. అంటూ అంటూ సాగిన సాహిత్యం కట్టిపడేసింది. ప్రతిభావంతులైన గాయకుడు సంజిత్ హెగ్డే తన మధుర గానంతో ఈ పాటకు ప్రాణం పోశారు. సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ ఎప్పటికీ నిలిచిపోయే శ్రావ్యమైన పాటలను రూపొందించడంలో తన నైపుణ్యాన్ని మరోసారి నిరూపించుకున్నారు. తెరపై అశోక్ గల్లా, శ్రీ గౌరీ ప్రియ మధ్య కుదిరిన సహజమైన కెమిస్ట్రీ ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెరపై వారి జంట చూడటానికి చాలా బాగుంది. పక్కింటి అబ్బాయి తరహా పాత్రలో అశోక్ గల్లా చక్కగా ఒదిగిపోయారు. ఆ పాత్రకు తగ్గట్టుగా నిజాయితీ, ఆప్యాయతలను చక్కగా ప్రదర్శించారు. శ్రీ గౌరీ ప్రియ తన సహజమైన అందం, అభినయంతో తెరను ప్రకాశింపజేశారు. ఇద్దరూ కలిసి ప్రేక్షకుల మనసులను తాకే ఓ మధురమైన ప్రేమానుభూతిని అందిస్తున్నారు.

## వరల్డ్ డిజిటల్ స్ట్రీమింగ్
# గాంధీ టాక్స్



థియేటర్లలో అద్భుతమైన స్పందన వచ్చిన తర్వాత 'గాంధీ టాక్స్' ఇప్పుడు మార్చి 6 నుండి జీ5లో ప్రపంచ డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధంగా ఉంది. ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళంలో అందుబాటులోకి రానుంది. మూవీమిల్, క్యోరియస్‌తో కలిసి జీ స్టూడియోస్ నిర్మించిన ఈ చిత్రం థియేటర్లలో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. కిషోర్ పాండురంగ్ బెలేకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'గాంధీ టాక్స్'లో విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి, అదితి రావు హైదరి, సిద్ధార్థ్ జాదవ్ వంటి అద్భుతమైన తారాగణం నటించింది. ఏఆర్ రెహమాన్ అందించిన మ్యూజిక్ ఈ చిత్రానికి మరింత ఆకర్షణగా నిలిచిన సంగతి తెలిసిందే. 'గాంధీ టాక్స్' అనేది వ్యక్తిగత నష్టం, ఆర్థిక ఒడిదుడుకులు, నైతిక సందిగ్ధతలను ఎదుర్కొన్న కొందరి వ్యక్తుల ప్రయాణం. వారి మార్గాలు, ప్రయాణాలు ఎలా కలిశాయి.. ఆ తరువాత కలిగిన పర్యవసానాలు ఏంటి? అనే ఆసక్తికరమైన అంశాలతో కథ సాగుతుంది. ఎలాంటి డైలాగ్స్ లేకపోయినా నటీనటుల పర్ఫామెన్స్, విజువల్స్, మ్యూజిక్‌తోనే కథను నడిపించిన తీరు అద్భుతంగా ఉంటుంది. ప్రేక్షకులకు లోతుగా లీనమయ్యే, కనెక్ట్ చేసేలా ఓ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను 'గాంధీ టాక్స్' ఇస్తుంది.

## హన్సి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై
# నూతన చిత్రం ప్రారంభం



లవ్ డ్రామాలకు ఎప్పుడూ ఆదరణ ఉంటూనే ఉంటుంది. అందులోనూ ఎంటర్ టైన్మెంట్ లవ్ డ్రామా జానర్స్‌కు ప్రత్యేక ఆదరణ దక్కుతుంది. ప్రస్తుత ట్రెండ్ కు తగ్గట్టు హన్సి ప్రొడక్షన్స్ బ్యానర్ పై శనివారం గ్రాండ్ గా నూతన చిత్రం ప్రారంభమైంది. హన్సి ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మితమవుతున్న మొదటి చిత్రం ఈరోజు ఉదయం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి చిత్ర యూనిట్ తో పాటు సన్నిహితులు హాజరై విజయాశీస్సులు అందించారు. శ్రీ హన్సిక పెద్దిరెడ్డి నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి కో ప్రొడ్యూసర్ గా తవిటిరాజు తలచింతల వ్యవహరిస్తున్నారు. టాలెంటెడ్ డైరెక్టర్ రఘువర్ధన్ కోట్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్ర ప్రారంభోత్సవం సందర్భంగా ముహూర్తపు షాట్ కు శ్రీధర్ పెద్దిరెడ్డి క్లాప్ కొట్టారు. స్రవంతి పెద్దిరెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేయగా, శ్రీ హన్సిక పెద్దిరెడ్డి దర్శకుడికి స్క్రిప్ట్ ను అందజేశారు. ఈ చిత్రంలో యువ జంట జగన్ యోగి రాజు, నవ్య చిట్యాల హీరో హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ యంగ్ టాలెంట్ తో పాటు సీనియర్ నటులు దేవీ ప్రసాద్ ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. లక్ష్మణ్ మీసాల, పవన్ రమేష్, సునందిని, అంజు వాల్గుమన్ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## బ్యాండ్ మేళం' సెకండ్ సింగిల్
# పల్లెలోని సందల్లన్ని మీవే



'కోర్ట్' చిత్రంలో హర్ష్ రోషన్, శ్రీదేవీ తెలుగు ప్రేక్షకుల్ని ఆకట్టుకు న్నారు. మళ్లీ ఇప్పుడు వీరిద్దరూ కలిసి 'బ్యాండ్ మేళం' అంటూ ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. బ్లాక్ బస్టర్ రచయిత కోన వెంకట్ నిర్మాణ సారథ్యంలో ఈ చిత్రం రూపు దిద్దుకుంది. మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్ మీద కావ్య, శ్రావ్య ఈ మూవీని నిర్మించారు. సతీష్ జవ్వాజీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాని మార్చి 13న రిలీజ్ చేయబోతోన్నారు. ఇప్పటి వరకు వదిలిన కంటెంట్ ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. 'బ్యాండ్ మేళం' టీజర్, 'తిప్పూ కుంటానవ్' అనే పాట ఎంతగా వైరల్ అయ్యాయో అందరికీ తెలిసిందే. ఇక ఇప్పుడు ఈ మూవీ నుంచి రెండో పాటను విడుదల చేశారు. 'పల్లెలోని సందల్లన్ని మీవే' అంటూ సాగే మెలోడీ పాటను మాస్ మహారాజా రవితేజ సోషల్ మీడియా వేదికగా రిలీజ్ చేశారు. పాటను రిలీజ్ చేసిన అనంతరం రవితేజ 'బ్యాండ్ మేళం' టీంకి బెస్ట్ విషెస్‌ను తెలియజేశారు. 'పల్లెలోని సందల్లన్ని మీవే' అంటూ సాగే ఈ బ్యూటిఫుల్ మెలోడీ పాటకు విజయ్ బుల్గానిన్ ఎంతో క్యాచీ ట్యూన్‌ను అందించారు.

## హుషారు పిట్టలు నుంచి
# మంగళస్నానం లిరికల్



అన్షు, వాసవి గణేషన్ జంటగా రూపొందుతోన్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రం హుషారు పిట్టలు. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకుడు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిలింస్ సంస్థలు విడుదల చేస్తున్నాయి. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రం టీజర్‌కు అనూహ్యమైన స్పందన వచ్చింది. కాగా ఈ చిత్రం నుంచి తాజాగా మంగళస్నానం అనే హార్ట్ టచ్చింగ్ ఎమోషనల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఓ తండ్రి తన కూతురును ఎంత అల్లారు ముద్దుగా పెంచుకుంటాడో, ఆమెపై ప్రాణాలు పెట్టుకుని ఎలా ఉంటాడో ఈ పాటలో తెలుస్తుంది. తండ్రి కూతుళ్ల అనుబంధంతో ఈ పాట ఉంటుంది. ఎస్ఎస్ చిరంజన్ ఈ పాటకు సాహిత్యం అందించగా యోగి సురేష్, విహా ఈ గీతాన్ని ఆలపించారు. చరణ్ అర్జున్ సంగీతాన్ని అందించారు. త్వరలోనే చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044